# క్రైస్తవుని అభివృద్ధి పాఠములు
# CHRISTIAN GROWTH SERIES

## యేసు ఉపమానములు
**The Parables of Jesus**

## పరలోక రాజ్యమును గూర్చిన వర్ణనలు
***Portraits of the Kingdom of Heaven***

డేమన్ విన్సెంట్
Damon Vincent

ఎస్.విజయప్రకాష్
S.Vijaya Prakash

## అంకితము

## *Dedication*

ఉగ్రవాదము మరియు అణచివేత నేపథ్యంలో అచంచలమైన విశ్వాసమును
కలిగియున్న మయన్మార్ దేశపు చిన్ రాష్ట్రంలో వున్న
క్రైస్తవులకు అంకితము

To the Christians of Chin State in Myanmar
for their unwavering faith
in the face of terror and oppression.

# విషయ సూచిక

అంకితము.................................................................................................... ii

క్రైస్తవుని అభివృద్ధి బైబిలు సమాచారము .................................................................. iv

క్రైస్తవుని అభివృద్ధి పాఠములు .......................................................................... iv

ముందుమాట మరియు కృతజ్ఞతలు ........................................................................ v

ముఖచిత్రము ................................................................................................vi

1 యేసు ఉపమానములు ........................................................................................1

2 పరలోక రాజ్యము .............................................................................................. 5

3 విత్తువాడు మరియు నేలలను గూర్చిన ఉపమానము ......................................... 11

4 యేసుచెప్పిన రాజ్యమును గూర్చిన ఉపమానములు.......................................... 19

5 వెఱ్ఱివాడైన ధనవంతుని గూర్చిన ఉపమానము ................................................ 26

6 పరిసయ్యుడు మరియు సుంకరిని గూర్చిన ఉపమానము ................................... 31

7 మంచి సమరయుని గూర్చిన ఉపమానము ....................................................... 36

8 బుద్ధిమంతుడు మరియు బుద్ధిహీనులైన ఇల్లు కట్టువారిని
గూర్చిన ఉపమానములు .................................................................................... 43

9 ఎంపిక చేసుకొనుటలోని ప్రాముఖ్యత ............................................................... 48

10 ధనవంతుడు మరియు లాజరును గూర్చిన ఉపమానము ..................................... 53

11 తలాంతులను గూర్చిన ఉపమానము ...................................................................57

12 స్వాస్థ్యములను పోగొట్టుకొనుటను గూర్చిన ఉపమానము..................................62

బిబ్లియోగ్రఫీ ..................................................................................................... 71

# Christian Growth Bible Materials

**Website Description**

*Christian-growth.com* offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel tracts to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to "grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23). The basic website is presented in English with links to Christian literature in other languages.

# The Christian Growth Series

The following materials are currently available in the Christian Growth series of Bible studies.

**Church Leadership***: Leading God's People*

**Sermon on the Mount:** *The Christian Code of Ethics*

**The Providence of God:** *How God Takes Care of His People*

**Personal Evangelism:** *Becoming Fishers of Men*

**Bible Study:** *Creative Approaches to Bible Study*

**Fruit of the Spirit:** *Maturing in Christ*

**The Book of Job:** *The Believer's Response to Suffering*

**The Book of Acts:** *Witnessing for Christ*

**Righteousness:** *The Path to God*

**Romans:** *The Gospel of God*

**The Parables of Jesus:** *Portraits of the Kingdom of Heaven*

# Preface

This series of twelve lessons presents the *Parables of Jesus* as Portraits of the Kingdom of Heaven. A conspicuous feature of the parables is the portrait of Christ's character and work which they provide us (Lockyer, 130). We see His *care* in the Parable of the Lost Sheep; His *sovereignty* in the Parable of the Workers in the Vineyard; His *compassion* in the Parable of the Good Samaritan; and His *love* for one soul in the Parable of the Lost Coin. The parables reveal the relationships of Jesus and His Father with the subjects of His parables. Jesus is the Sower of seed, the Good Shepherd, the Master who distributes Talents, and the Rock upon which an enduring life is built. God is revealed as the patient, loving, forgiving Father in the Parable of the Lost Son, as the Judge in the Parable of the Fishing Net, and in several parables as the sovereign Ruler of the Kingdom of God. The parables describe saints and sinners, friends and foes, and a host of other characters and images that give us informative glimpses into the Kingdom of Heaven.

# Acknowledgements

No claim of originality is made for the content of these lessons. The editor has gathered this material from a variety of sources and is indebted to many writers from our own and previous generations. Brent Kercheville and Victor M. Eskew merit recognition for their many insightful sermons on the parables of Jesus. Quotations from several other writers are included in the text and cited in the bibliography. S. Vijaya Prakash was responsible for the translation of the text into Telugu and arranged for its publication in the Telugu, Odiya, Mizo, and English languages. Thanks is extended to U. Simhadri for his Odiya translation of this work, and gratitude is expressed to Lal Rem Sang for many appointments and arrangements in Myanmar. Appreciation is given as well to the many people who arranged for the presentation of these lessons in India, Myanmar, and other places. Special thanks to my home congregation, Sunset Church of Christ in Springfield, Missouri, for encouraging this work through their financial support and prayers. As usual, I am indebted to the patience, scholarship, and editing skills of Don Johnson, an elder at Sunset.

Damon Vincent
Ozark, Missouri
15 December 2024



**The Sower**

Luke 8:5-8

# యేసు ఉపమానములు

**ఉపోద్ఘాతము**

బోధన యొక్క రూపములలో అత్యంత సామాన్యమైన మరియు పురాతనమైన వాటిలో ఉపమానములు ఒకటైయున్నవి. పాతనిబంధన అనేక ఉపమానములు కలిగియున్నది. ఒక చిన్న గొఱ్ఱెను కలిగియున్న పేదవానిని గూర్చి దావీదుతో చెప్పిన నాతాను యొక్క ఉపమానము ప్రసిద్ధి చెందినదై యున్నది (2 సమూ 12:1-10). నాతాను యొక్క ఉద్దేశ్యమును తక్షణమే అర్థము చేసుకొని దావీదు యొక్క స్పందన తెలుపుచున్నది. "యెహోవాకు వ్యతిరేకముగా నేను పాపము చేసితిని."

యేసు యొక్క నమోదిత బోధలలో మూడింట ఒక వంతు ఉపమాన రూపముగా నున్నవి. ఆయన బోధలు జీవితంలోని ప్రతి వయస్సులో వున్న ప్రజలను గూర్చి ఉద్దేశించెను, ఎందుచేతననగా ప్రతిరోజు మానవుల మధ్య జరుగుచుండు వాటిని గూర్చి ఆయన మాట్లాడెను, అవి నేటికాలపు శ్రోతలకు కూడా సంబంధించినవై యున్నవి. ఆయన ఉపమానములకు అంశములు ప్రకృతి, కుటుంబ సంబంధములు, పనిచేయు చోటు నుండి మరియు వ్యవసాయము, కట్టడము మరియు ధనము వంటి ఇతర కార్యకలాపములను నిర్వహించుట నుండి వచ్చెను. ఉపమానములు అన్ని రకములైన ప్రజలను గూర్చి తెలియ జేయును – విశ్వాసులు మరియు అవిశ్వాసులు, ధనవంతులు మరియు పేదవారు, వృద్ధులు మరియు యవ్వనస్థులు – మరియు పాలస్తీనా దేశంలో మొదటి శతాబ్దంలో వున్న ప్రజలకు సుదూరంలో వున్న ప్రజల జీవితములను తమ సామర్థ్యముతో హత్తుకొను శాశ్వతమైన వైయున్నవి. ఉపమానములు సారూప్యత, పోలిక లేదా వైవిధ్యము ద్వారా సత్య సందేశమును బోధించును మరియు తేలికగా గుర్తించుకొనదగిన నీతి సందేశములను బోధించును.

**ఉపమానము యొక్క నిర్వచనము**

మెరియం – వెబ్‌స్టర్ నిఘంటువు ఉపమానమును నిర్వచించెను, "ఒక నైతిక ప్రవర్తనను లేదా ఒక మతపరమైన నియమమును వివరించు సాధారణమైన ఒక చిన్న కల్పిత కథ." అదేవిధముగా, ఒకే ఒక్క వచనమును కూడా కలిగియుండును (మత్తయి 13:33). ఉపమానములు, ప్రజలు తమ జీవితములను, ప్రవర్తనను, మరియు ఆత్మీయస్థితిని పరీక్షించుకొనునట్లు ఆహ్వానించును. అయితే అన్నిటికంటే బహు సరళమైన నిర్వచనము, ఆత్మ సంబంధమైన అర్థమును కలిగియున్న ఒక భూసంబంధమైన కథయై యున్నది.

ఉపమానము అనుపదము రెండు గ్రీకు పదముల నుండి వచ్చెను, పోల్చి చూపించు ఉద్దేశ్యముతో "పక్క పక్కన పెట్టుట" లేదా "కలిపివుంచుట" అట్టి పోలికలు శ్రోతలు అర్థము చేసుకొను ఉద్దేశ్యముతో ఉపమానము యొక్క పాఠమునందలి సారుప్యతలు మరియు వైరుధ్యములను వెల్లడిపరచును.

ఉపమానములు సర్వ సాధారణముగా "పోలియున్నది" అను పదము ఉపయోగించుటచే గుర్తించబడును, యేసు చెప్పినట్లుగా, "పరలోకరాజ్యము... ఆవగింజను పోలియున్నది" లేదా పరలోక రాజ్యము... పుల్లని పిండిని పోలియున్నది" (మత్తయి 13:31-33). ఎందుచేతననగా యేసుయొక్క శ్రోతలు ఈ అంశములను బాగుగా ఎరిగినవారై యున్నారు. వీరు ఆయన బోధ పట్ల నిజముగా ఆసక్తిని కనుపరతురు గనుక ఆయన సందేశము యొక్క ఆత్మీయ అర్థమును బాగుగా అర్థము చేసుకొనగలరు. సులువుగా చెప్పవలెనని, యేసు తన శ్రోతలు బాగుగా ఎరిగిన ఉదాహరణలను ఉపయోగించుటచే వారు ఎరుగని ఆత్మ సంబంధమైన సంగతులను వివరించి చెప్పెను.

**ఉపమానములు కల్పిత కథలు, ఇతిహాసములు, పురాణ గాధలు లేదా సామెతలు కావు**

1. **రూపక అలంకారములు -** అబ్రహాము యొక్క ఇద్దరు కుమారులతో పోల్చి చెప్పినట్లుగా, వాస్తవ చరిత్రయొక్క సంఘటనలు లేదా దృష్టాంతముల నుండి తీసుకొని అలంకారికముగా పోల్చి లేదా వివరించి చెప్పుటై యున్నది. అయితే, ఉపమానములు సహజముగా జరుగుచుండును, ఎన్నడు సంభవించని వాటిని గూర్చి మాట్లాడును.

2. **కల్పిత కథలు మరియు ఇతిహాస కథలు -** ఇవి ఊహాకల్పితముపై వాస్తవ పరిస్థితులకు విరుద్ధ ముగా నున్న కథలైయున్నవి. చెడ్డ రాజును నియమించుకొనిన కల్పితకథ పాత నిబంధన ఉదాహరణయైయున్నది (న్యాయాధి 9:8-15)

3. **సామెతలు -** సంపూర్ణమైయున్న మరియు విలువైయున్న ఆలోచనలను కలిగియున్న క్లుప్త వాక్యములు లేదా స్వీయానుభవము లేదా పరిశీలించుట ద్వారా గ్రహించిన జీవిత సత్యములను కలిగియున్న క్లుప్త మరియు జ్ఞానయుక్తమైన సూక్తులైయున్నవి అని నిర్వచించవచ్చును.
"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము" (సామె 1:7).
"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముం చుము" (సామెతలు 3:5).

**ఉపమానముల యొక్క స్వభావము**

ఉపమానములలోని పాత్రలు సాధారణమైన సంఘటనలలో ప్రజలందరు చేయవలెనని మనము కేవలము ఉద్దేశించునవి మాత్రమై యున్నవి. గొర్రెల కాపరి తప్పిపోయిన గొర్రెను తిరిగి మందలోనికి తీసుకొని వచ్చుట, ద్రాక్షతోట యజమాని పనివారిని కూలికి నియమించుట, తప్పిపోయిన కుమారుడు ఇంటికి తిరిగి వచ్చుట, లేదా ముత్యములను కొన వెదుకుచున్న వర్తకుడు. ఉపమానములలో పేర్కొనబడిన వ్యక్తులు మానవాతీతులు కారు, అదేవిధముగా అద్భుత కార్యములు కూడా చేయువారు కాదు. అందుచేతనే యేసు ఉపమానములను వినుచున్న ప్రజలు ఆయన యొక్క ఉపమానములలోని వ్యక్తులతో తమ్మును తాము పోల్చి చూచుకొందురు.

ఉపమానములలో వివరించబడిన ప్రకృతి సంబంధమైన సంఘటనలు ప్రకృతిలో సంభవిం చునని మనము ఉద్దేశించునవై యున్నవి. ఒక రైతు విత్తనములు విత్తిన తర్వాత వివిధరకములైన నేలలోపడి పలురకములైన ఫలములను ఫలించుట, ఒక పెద్ద వృక్షమునకు ఆవగింజలు కాయుట, లేదా అనేక రకములైన చేపలను తీసుకుని వచ్చిన వల. ఉపమానములతో ముడి పడియున్న సామాన్య ప్రజల స్థితిగతులు మరియు సంఘటనలు ఉపమాన సందేశము యొక్క ఉద్దేశ్యమును గ్రహించునట్లు శ్రోతల హృదయములను తెరచును.

**ఉపమానముల యొక్క ఉద్దేశ్యము**

ఉపమానములు, నైతికపరమైన లేదా మతపరమైన నియమములను స్పష్టముగా మరియు ఒప్పించే ఉద్దేశముతో తెలియచేయబడినవై యున్నవి.

- మార్గదర్శకత్వము చేయుటకు : శ్రేష్టమైన జీవితమును జీవించుట కొరకై సూచనలను ఉపమానములను అందించును.
- సంక్లిష్టమైన ఆలోచనలను సులభముగా అర్థము అవునట్లు చేయుటకు : అంతగా పరిచయములేని సామాజిక మరియు ఆత్మసంబంధమైన నియమములను వివరించు టకు బాగుగా ఎరిగిన వాటిని ఉపమానములు వినియోగించును.
- సాంప్రదాయపరమైన జ్ఞానమును యెదురించుటకు : చెప్పబడుచున్న పదములకు లోతైన అర్థమును గ్రహించునట్లు ప్రజలను ఉపమానములు ప్రోత్సహించును.
- ప్రజలలో వున్న వివిధ సమూహాల వ్యక్తులను పనిచేయునట్లు చేయుటకు : స్పందనలేని శ్రోతలలో సామర్థ్యమును వెలికితీయుటకు ఉపమానములు ఒక ప్రభావవంతమైన మార్గమైయున్నవి.
- నిర్ణయములు తీసుకొన్నట్లు ప్రజలను ఆహ్వానించుటకు : నైతికపరమైన జీవితమునకు నిర్ణయములు తీసుకొనునట్లు ఉపమానములు ప్రోత్సహించును.

అనేకమంది, యేసుయొక్క శిష్యులతో కూడా, ఇతర బోధనా పద్ధతులను ఉపయోగించుటకు బదులుగా యేసు ఎందుకు ఉపమానరీతిగా బోధించెను. యేసు ఈ ప్రశ్నకు నేరుగా మత్తయి 13:10-15 నందు జవాబు చెప్పెను, రాజ్యమును గూర్చిన మర్మములను కొందరికి మరుగు

చేయుటకు మరియు వాటిని ఇతరులకు బయల్పరచుటకు ఆయన ఉపమానరీతిగా బోధించెనని వివరించెను. ఎప్పుడైతే శ్రోతలు విందురో, ఆసక్తి కనుపరతురో, మరియు తమ జీవితములలో ఉపమాన సందేశమును అన్వయించుటకు ఆసక్తి కనుపరతురో అప్పుడు ఆచరించదగు అర్థమును ఉపమానములు కలుగజేయునని ఆయన యెరుగును. యేసు యొక్క ఈ ప్రకటన ఉపమానముల యొక్క మూడు ప్రాథమికమైన ఉద్దేశ్యములను సూచించును.

**1. ఉపమానములు రహస్యముగా వుంచుటకు ఉద్దేశించెను.**

యేసును వెంబడించిన అనేక మంది ప్రజలు, తమకొరకైన ఆహారము లేదా స్వస్థత వంటి ప్రయోజనములు పొందుటకు వెంబడించిరని మనము గుర్తించుకొనవలెను. ప్రభువు శిష్యులు "పరలోక రాజ్య మర్మములను ఎరుగు"నట్లు దీవించబడిరి, ఎందుచేతననగా వారు యేసుపట్ల మరియు ఆయన బోధల పట్ల సరియైన వైఖరిని కలిగియున్నారు. అయితే, ఎవరి హృదయ ములైతే స్వకీయ దురాశ లేదా దుష్టత్వము లేదా ఎదురించుటచే కఠిన పరచబడెనో అట్టివారు ఉపమానమును అర్థము చేసుకొనలేదు. చార్లెస్ స్పర్జన్ ఈ విధముగా చెప్పెను : "మైనమును కరిగించే అదే సూర్యుడు మట్టిని గట్టిపరుచును. అదేవిధముగా మారుమనస్సు పొందునట్లు కొందరి హృదయములను మెత్తగా చేయును. అదే సువార్త తమ పాపములోనే జీవించునట్లు కొందరిని కఠినపరచును."

ముఖ్యముగా, క్రొత్తసంగతులను తెలుసుకోవాలనే ఆసక్తిగల వారి నుండి సత్యమును వెదకువారిని యేసు వేరుచేయ నుద్దేశించుచున్నాడు. సత్యమును యదార్థముగా వెదకుచున్న శిష్యులు యేసు సందేశము యొక్క అర్థమును వివరించుమని ఆయనను అడిగియుండిరి. ఆయన ప్రజలకు బోధించుట ముగించిన తరువాత, ఉపమానము యొక్క లోతైన అర్థమును రహస్యముగా తన శిష్యులకు ఆయన వెల్లడిపరచెను (మార్కు 4:33-34).

**2. ఉపమానములు బయల్పరచుటకు ఉద్దేశించెను.**

ఆశక్తిలేనివారికి "పరలోకరాజ్యము యొక్క మర్మము"లను యేసు ఉద్దేశ పూర్వకముగా దాచిపెట్టినప్పటికిని, ఎవరి హృదయములైతే తెరువబడియున్నవో మరియు స్వీకరించుచున్నవో ఎంపిక చేయబడిన ఆ ప్రజల గుంపునకు ఆయన ఉపమానములు పరలోక సత్యములను వెల్లడిచేయును. యేసు ఈలాగు చెప్పినప్పుడు ఆయన యొక్క హృదయములో ఈ ప్రజలను కలిగి యుండెను, "వినుటకు చెవులు గలవాడు వినును గాక" (లూకా14:35). యేసు యెరిగిన వాటిని (ఉపమానములలో వున్న భూసంబంధమైన సత్యములు) తీసుకొనుచు మరియు వాటిని ఉపయోగించి యెరుగని వాటిని (పరలోకసంబంధమైన గొప్ప సంగతులను) వివరించెను. అప్పుడు మాత్రమే ఆయన యొక్క ఉపమానములు నుండి ఆత్మసంబంధమైన అన్వయింపు చేసుకోగలరు లేదా "ఆత్మసంబంధమైన జ్ఞానమును సంపాదించగలరు. తరచుగా, రక్షకుడు ఈలాగు చెప్పెను, "పరలోక రాజ్యము..పోలియున్నది". అప్పుడు ఆయన యెరిగిన వాటికి మరియు యెరుగని వాటికి మధ్య పోలికను గీయుటకు ఉపక్రమించెను, "పరలోక రాజ్య మర్మములు".

**3. ఉపమానములు విజ్ఞప్తి చేయుటకు ఉద్దేశించెను.**

యేసు యొక్క కొన్ని ఉపమానములను శ్రోతలు తమకు అన్వయించవలెనని గుర్తించుటకు ముందు వారి యొక్క నైతిక ప్రవర్తనకు అన్వయించబడెను. ఇట్టివిధముగా దావీదు యొక్క పాపమును నాతాను ఒప్పించెను (2 సమూయేలు 12:1-10). ఇటువంటి పద్ధతిని తరచుగా, యేసు తన శత్రువులను ఎదుర్కొనినప్పుడు ప్రత్యేకముగా ఆయన ఉపయోగించెను. అటువంటి విజ్ఞప్తికి ఒక ఉదాహరణ, ద్రాక్ష తోటను కాపుకాయు దుర్మార్గులను గూర్చిన ఉపమానము (మత్తయి 21:33-46). ద్రాక్ష తోటకు యజమానుడైన వానికి భాగము చెల్లించుటకు తిరస్కరించిన దుర్మార్గులైన ద్రాక్ష తోటను కాపుకాయువారిని గూర్చి యేసు మాట్లాడెను. దుష్టులైన కాపుకాయు గుత్తదారులు అనేక మంది దాసులను పంపిన తరువాత, యజమానుడు తన కుమారుని పంపెను, అతనిని ద్రాక్షతోట కాపుకాయు గుత్తదారులు అసూయ మరియు ద్వేషమును బట్టి చంపివేసిరి. ఈ ఉపమానమును విన్నటువంటి ప్రధాన యాజకులు మరియు పరిసయ్యులు, నీతిలేని మరియు దుర్మార్గులైన ద్రాక్షతోట గుత్తదారులలో తప్పును చూచియున్నారు. అయితే ఉపమానము ముగించబడినప్పుడు, బైబిలు ఈలాగు చెప్పెను, "ప్రధాన యాజకులను పరిసయ్యులును ఆయన చెప్పిన ఉపమానములను విని, తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించిరి" (మత్తయి 21:45).

నాతాను మాటలు దావీదుపై ప్రభావము చూపినట్లుగానే యేసు మాటలు ప్రధాన యాజకులపై మరియు పరిసయ్యులపై ప్రభావము చూపెను. తప్పుచేసిన వారికి వ్యతిరేకముగా రావలసిన న్యాయమైన తీర్పు యొక్క ఆవశ్యకత మరియు అన్యాయముతో కూడిన పరిస్థితిని అంగీ కరించునట్లు ప్రధాన యాజకులను మరియు పరిసయ్యులను తాము అర్థము చేసుకొనిన ఉపమానము బలవంతము చేసెను. అప్పుడు ఉపమానములోని వ్యక్తులము తామేనని పరిసయ్యులు గ్రహించగలిగిరి.

**ముగింపు** :- ఉదాహరణలతో చిత్రీకరించిన ప్రసంగము యొక్క ఆకర్షణ మరియు శక్తిని ఎరిగి, యేసు తన చుట్టూ ఉన్న ప్రజలతో మాట్లాడునప్పుడు, వారు ఆయన యొక్క శిష్యులు లేదా సుదూర ప్రాంతమునకు చెందిన శ్రోతలు అయినప్పటికి వారిని ఎదుర్కొనుటకు యేసు తరచుగా ఉపమాన పద్ధతిలో స్పందించెను. ఆయన యొక్క ఉపమానములు స్నేహితులను మరియు శత్రువులను ఒకే విధముగా ఆజ్ఞాపించెను మరియు తెలియచేసెను. వారు సాధరణమైన పరిస్థితులలో రోజువారీ సంభాషణలలో భాగమై యున్నారు, ప్రతిరోజు ఆయన మాట్లాడే ప్రజలకు తరచుగా సంభాషించు అంశమై యున్నారు.

1. యేసు తన శ్రోతలకు తగ్గట్టుగా తన బోధను మార్చుకొనెను మరియు సహజముగా తలెత్తు పరిస్థితులను ఆధారము చేసుకొని నీతి పాఠములను బోధించెను. ఉదాహరణకు, యేసు పరిసయ్యుని యొక్క ఇంటిలో అతిథిగా ఉన్నప్పుడు ఇద్దరు రుణస్థులను గూర్చిన ఉపమానమును బోధించెను (లూకా 7:36-50). పరిసయ్యులు స్త్రీ యొక్క పాపమును చూచిరి, అయితే యేసు ఆమె యొక్క మారుమనస్సును వారు చూడవలెనని కోరుకొనెను.
2. యేసు ఉపమానములను ప్రశ్నలకు జవాబు చెప్పుటకు ఉపయోగించెను. మంచి సమరయుని యొక్క ఉపమానమును యేసు చెప్పినప్పుడు (లూకా 10:25-37) స్వనీతి పరుడైన ధర్మశాస్త్రోపదేశకుడు ఎవరు అతనికి పొరుగువారైయున్నారో గ్రహించెను. ఒకని ఆత్మ యొక్క విలువను తెలియచేయుటకు తప్పిపోయిన గొర్రెను గూర్చిన (లూకా 15:3-7) తన స్వంత ప్రశ్నకు యేసు జవాబుగా చెప్పెను.
3. యేసు శ్రోతల యొక్క దుర్నీతిని ఉపమానములు తరచుగా వెలుగులోనికి తీసుకుని వచ్చెను. ధనాపేక్షతో కూడిన పరిస్థితులు కలిగి ఉన్న కుటుంబముతో మాట్లాడుటకు యేసు వెర్రివాడైన ధనవంతుని ఉపమానమును వినియోగించెను (లూకా 12:16-21).
4. యేసు యొక్క ఉపమానములకు కొన్నిసార్లు సామాజిక, మతపరమైన మరియు కుటుంబ పరమైన అవసరతలు ఆధారమైయున్నవి. విధుల పట్ల బాధ్యత కలిగియుండునట్లు, దాసులు ఎల్లప్పుడు మెలకువగా ఉండవలెను (లూకా 12:35-40), మరియు కుమారుడు విధేయత కలిగి ఉండవలెను (మత్తయి 21:28-32). శిష్యత్వము యొక్క విధి వెలతో కూడుకొన్నదని మరియు అందుకు సంపూర్ణమైన మరియు జీవితకాలపు నమ్మకము అవసరమైయున్నదని కూడా యేసు బోధించెను (లూకా 14:28-33)
5. కొన్ని సందర్భములలో మరింత ఎక్కువ ప్రాముఖ్యత గల అంశమై ఉండవచ్చును, ఒక నూతనమైన ప్రజల మధ్య పరలోక రాజ్యము రాబోవుటను గూర్చి ప్రకటించుటకు యేసు ఉపమానములను వినియోగించెను. ప్రస్తుత కాలములో “లోకము పుట్టినది మొదలుకొని మరుగుచేయబడిన సంగతులు” (మత్తయి 13:35) కలిగి ఉన్న “పరలోక రాజ్యము యొక్క మర్మములు” (మత్తయి 13:11) క్రీస్తు సువార్తను ప్రకటించుటచే సంఘము ద్వారా తెలియచేయబడుచున్నవి (ఎఫెసీ 3:8-11). యేసు భూమి మీద ఉన్నప్పుడు నిబంధనలలో, విధులలో మరియు ఆత్మీయ సంబంధములలో మార్పుతో కూడిన ఒక క్రొత్త ఆలోచనకు సంబంధించినదై యున్నది. పరలోక రాజ్యము పాత నిబంధన నుండి క్రొత్త నిబంధనకు మార్పుచేయుటకు ప్రజలను సిద్ధము చేయుట కొరకు ఉపమానములు ఎంతో ఎక్కువగా సహాయపడెను. పరలోక రాజ్యము యొక్క స్థితి, దాని యొక్క రాజు, మరియు రాజు యొక్క పౌరులు మన మిగతా పాఠములకు ప్రాముఖ్యమైన అంశములై ఉన్నవి.

*Adapted from Dr. Tom Badia*

# పరలోక రాజ్యము

**ఉపోద్ఘాతము**

దేవుడు తన ప్రజలను పరిపాలించుటకు సంబంధించిన రాజ్యము యొక్క ఆలోచన పాత నిబంధనలో పరిచయము చేయబడెను, మరియు ఆత్మ సంబంధమైన ఉద్దేశ్యముతో క్రొత్త నిబంధన యుగములో ఉపమానరీతిగా బోధించుట కొనసాగించబడెను. ప్రాథమికముగా, ''రాజ్యము'' అను పదము ఒక ప్రాంతపు పరిధిపై లేదా ప్రజలపై రాజు యొక్క సార్వభౌమాధికారమును లేదా రాజ్యాధికారమును గూర్చి తెలియజేయును. లేఖనమునందు, ''రాజ్యము'' అను పదము ప్రాంతము కాకుండ పరిపాలన లేదా అధికారము గూర్చి సాధారణముగా తెలియజేయుపదమైయున్నది. దేవుని రాజ్యమును లేదా పరలోకరాజ్యమును గూర్చి బైబిలు తెలియజేయునప్పుడు ప్రత్యేకించి ఎటువంటి ప్రదేశము మనస్సులోనికి రాదు. దేవుని యొక్క యాజకులు మరియు పరిశుద్ధదేశమునకు సబంధించిన వచనములు (నిర్గమ 19:5-6, 1 పేతురు 2:5-9) ఆయన ప్రజల మధ్య కనిపించునట్లుగా చేసిన ఆయన సార్వభౌమత్వమును తెలియజేయును. పాతనిబంధనలో ఇశ్రాయేలీయులు మరియు కొత్త నిబంధనలో సంఘము (Cooper, 18).

<u>**పాతనిబంధనలో దేవుని రాజ్యము**</u>

పాతనిబంధనలోని దేవుని ప్రజలు, పరలోక దేవుని, ఆయన ప్రజలను, మరియు మన రాజ్యమును వివరించుటకు మరియు ఊహించుటకు చుట్టూ వున్న దేశములతో గల తమ అనుభవమునుండి చిత్రీకరించిన దానిని ఉపయోగించిరి. దేవుడు సింహాసనముపై కూర్చు నట్లుగా పరిగణించబడ్డాయి (కీర్తనలు 103:19, యెహెజ్కేలు 1:26-28) అక్కడ ఆయనను సేవించు పరలోక సైన్య సమూహము చుట్టుకొనెను (1 రాజులు 22:19) మరియు అక్కడ నుండి అయన సర్వభూమిని పరిశీలించుచున్నాడు (కీర్తనలు 33:13). ఇశ్రాయేలీయులు ఆయనకు చెల్లించు స్తుతుల అర్పణలో, ఆయన సమస్త భూమికి రాజుగా పరిగణించబడెను (1వ దినవృ 29:11, కీర్తన 103:19) మరియు మానవ రాజ్యములన్నిటికి (2 రాజులు 19:15, కీర్తనలు 47:2,7) రాజుగా పరిగణించబడెను. నిత్యము రాజైయున్నాడు (కీర్తనలు 145:13, దానియేలు 4:3,4) ఆయన అనేక లేఖన భాగములలో పరలోకము మరియు భూమి యొక్క సృష్టికర్తగా పిలువబడెను (I.H. Marshal, 801).

పాతనిబంధన లేఖనభాగములు, ప్రత్యేకమైన ఒక రాజ్యముగా సంబంధము కలిగియున్న ఒక దేశముగా ఇశ్రాయేలీయులు పేర్కొనబడిరి. ఉదాహరణకు నిర్గమ 19:5-6 నందు ఈలాగు చదువగలము, "కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్త దేశజనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదే గదా మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము"; "రాజ్యము" అనువాదము ఒక భౌగోళిక పరిధిని కాకుండా పరిపాలన గూర్చి తెలియజేయు చున్నదని ఈ లేఖన భాగము సూచించుచున్నది. తమ భూభాగముకంటే తమ హృదయములను పరిపాలించ నుద్దేశించెనని ఇశ్రాయేలు ప్రజలు సంపూర్ణముగా ఎన్నడును అర్థముచేసుకొనలేదు.

ఇశ్రాయేలీయులు రెండు రాజ్యములుగా విభాగింపబడి మరియు ఒక దేశముగా తుదకు అంతరించిపోయినప్పటికిని, యూదుల ప్రజలు వచ్చి దేవుని రాజ్యమును ఈ భూమిపై స్థాపించుననియు మరియు దావీదు మరియు సొలోమోను పరిపాలనా కాలమువారు అనుభవించిన హోదాను తిరిగి ఇచ్చునని నిరీక్షించుటను కొనసాగించుచుండిరి.

**<u>కొత్త నిబంధనలో దేవుని రాజ్యము</u>**

రాజ్యము భవిష్యత్తులో స్థాపించబడుటను గూర్చి అనేక పాతనిబంధన ప్రవచనములు తెలుపుచున్నవి. భవిష్యత్తు రాజ్యమును గూర్చి యెషయా తరచుగా తెలియజేసెను (యెషయా 2:2-4; 9:6-7; 11:1-9; యెహెజ్కేలు 34:24; యిర్మీయా 30:9 మరియు జెకర్యా 9:9-10). అదేవిధముగా నేటి రాజ్యము వచ్చుటను గూర్చి కూడా మాట్లాడెను. రోమా రాజుల కాలంలో రాజ్యము స్థాపింపబడుననియు మరియు నిలుచుననియు దావీదు ముందుగా ఖచ్చితముగా తెలియజేసెను (దానియేలు 2:31-45).

అయితే, బాప్తిస్మమిచ్చు యోహాను రోమా రాజుల కాలంలో ఈలాగు చెప్పెను, “పరలోకరాజ్యము సమీపించుచున్నది, మారుమనస్సు పొందుడి” (మత్తయి 3:2). అధేవిధముగా యేసు రోమా కాలంలో వచ్చి ఈలాగు బోధించెను, “పరలోకరాజ్యము సమీపించుచున్నది” మరియు “కాలము సంపూర్ణమైనది” (మత్తయి 4:17,10:7).

“కాలము సంపూర్ణమైనది” అని యేసు ప్రకటించినప్పుడు, ఇశ్రాయేలు చరిత్రలో చెప్పిన మరియు చేసినదంతయు సంపూర్తి చేయు సమయము వచ్చెనని చెప్పెను.ఒక క్రొత్త రాజ్యము సమీపముగా నున్నది, మరియు రేపటి ప్రపంచమంతటిని పరిపాలించాలి.ఒక క్రొత్త మరియు ప్రత్యేకమైన రీతిలో వెల్లడి చేయబడును. పాతనిబంధన ప్రవక్తలు వెల్లడిపరచిన నిరీక్షణలు వాస్తవరూపము దాల్చబోవుచున్నవి. (Ferguson, 23).

రాజ్యమును గూర్చిన అనేక వచనములు సంఘమును గూర్చి తెలియజేయుచున్నవని స్పష్టమైయున్నది. అందుచేత, ఒకవిధముగా పాతనిబంధనలో రాజ్యమును గూర్చి ప్రవచనములు పెంతెకొస్తు పండుగ దినమున సంఘము స్థాపించినప్పుడు నెరవేరెను.పెంతెకొస్తు పండుగ దినము తరువాత (అపొ॥కా॥ 2 అధ్యా), రాజ్యము ఉనికిలో వుండుటను గూర్చి బైబిలు మాట్లాడుచున్నది. (ప్రకటన 1:9, కొలస్స 1:13, 1 థెస్స 1:12)

మెస్సీయ రాకను గూర్చిన వాగ్దానముతో ప్రవక్తలు ముగించిరి (మలాకీ 3:1). దేవునిరాజ్యము త్వరలో వచ్చినను మెస్సీయ వాగ్దానముతో సువార్తలు ముగియును (లూకా 24:45-49). అపొస్తుల కార్యగ్రంథము (1 అధ్యాయము మినహాయించి) స్థాపించబడిన టువంటి రాజ్యము యొక్క సంగతులను గూర్చి తెలియజేయును (McQuiggan, 67).

**పరలోక రాజ్యము లేదా దేవుని రాజ్యము?**

"పరలోక రాజ్యము" అను పదమును మత్తయి ముప్పది సార్లు ఉపయోగించెను. మార్కు నిదేవుని రాజ్యము అని పదహారు సార్లు ఉపయోగించెను. లూకానిదేవుని రాజ్యము అన్న పదమును ముప్పది రెండు సార్లు ఉపయోగించెను. సమాంతరముగా ఉన్న ఈ రెండు పదాలను ఈ లేఖన భాగములను గమనించుట ద్వారా (మత్తయి 19:23, మార్కు 10:23, లూకా 18:24) ఈ రెండు పదములు ఒక దానికి బదులుగా మరొకటి వాడబడినట్లుగా స్పష్టమగుచున్నది. అయితే మత్తయి నిపరలోక రాజ్యము తెలియజేసెను మరియు అప్పుడు నిదేవుని రాజ్యము అని 24 వ వచనములో పిలిచెను.

మత్తయి తన యూదా పాఠకులతో ఈ భావనను సంభాషించుటకు "పరలోక రాజ్యము" అని వ్యక్తీకరించుటకును ప్రాముఖ్యతనిచ్చెను (మత్తయి 4:17). మార్కు మరియు లూకా తమ గ్రీకు మరియు రోమా పాఠకులతో యేసు పనిని మరియు సందేశమును వివరించుటకు "దేవుని రాజ్యము" ఉపదేశించెను (మార్కు1:15, లూకా 4:43). ఈ పదములు పర్యాయ పదములుగా బోధలో ఉపయోగించబడెను.

**రాజ్యము యొక్క లక్షణము**

యేసు తన రాజ్యము యొక్క అంతర్గతమైన లేదా ఆత్మసంబంధమైన లక్షణము (స్వభావము)ను గూర్చి నొక్కి చెప్పెను. ఆయన ఈలాగు చెప్పెను "దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది." (లూకా 17:20-21). మానవ ప్రభావాలు భౌతిక సంబంధమైన పరిపాలన యొక్క ప్రాముఖ్యతను ఆయన తిరస్కరించుట లేదా, అంతకుమించి, పురుషులు మరియు స్త్రీలు యొక్క హృదయములను పరిపాలించు ఒక క్రొత్త ప్రభుత్వమును ఈ లోకములోనికి తీసుకువచ్చునని ఆయన బోధించుచున్నాడు (McQuiggan, 67).

పిల్లలవంటి స్వభావము (మత్తయి 18:3) మరియు క్షమించు స్వభావము (మత్తయి 18:23-27) లేకుండా ఎవ్వరును రాజ్యములోనికి ప్రవేశింపలేరనియు, తమ సాటి మనుషుల పట్ల శ్రద్ధ వహించకపోయినను కూడా ప్రజలు రాజ్యములోనికి ప్రవేశింపలేరనియు యేసు చెప్పుచున్నాడు (మత్తయి 25:31- 46). రాజ్య పౌరులుగా ఉండవలెనను కొను వారందరు కూడా తమ జీవితములను సంపూర్ణముగా దేవుని యొక్క నియంత్రణలో ఉండునట్లు ఇష్టపడవలెను. (మత్తయి 6:33) మరియు పరలోక రాజ్యమునకు ప్రతిబింభమైన భూమి మీద ఉన్న ఆయన రాజ్యములోనికి వారిని ఆహ్వానించవలెను.

**పరలోక రాజ్యము మరియు భూమిమీదనున్న రాజ్యములు**

యేసు తన సంఘమును ఈ భూమిపై స్థాపించుటను గూర్చి వాగ్దానము చేసెను మరియు సంఘమును పరలోక రాజ్యముగా వర్ణించెను (మత్తయి 16:18-19) రాజ్యము బలముతో వచ్చునని తన శిష్యులకు ఆయన చెప్పెను (మార్కు 9:1). క్రీస్తు మృతులలో నుండి పునరుత్థానము చెందిన తరువాత పెంతెకోస్తు పండుగ దినమున నిజముగా శక్తితో రాజ్యము వచ్చెను (అపొ॥కా॥ 1:8, 2:1-4).

మొదటి శతాబ్ధపు రాజ్యములతో అనేక రీతులలో యేసు ప్రవచించిన ఆత్మ సంబంధమైన రాజ్యము సమీపముగానున్నది. ఎందుచేతననగా, నాటి ప్రజలైన యూదులు ఎక్కడైతే శేషముగా మిగిలియున్నారో ఆ ప్రాంతము రోమా ప్రభుత్వము యొక్క నియంత్రణలో ఉండెను, అందుచేత వారు రాజ్యమును గూర్చిన బోధను తేలికగా అర్ధము చేసుకొనగలరు. భూసంబంధమైన లేదా ఆత్మ సంబంధమైన రాజ్యములన్నిటికి ఏ అంశములు అవసరమైయున్నవో వాటిని గూర్చి యెరిగినవారై యున్నారు : రాజు, ప్రజలు, చట్టములు, మరియు ప్రాంతము (భూభాగము).

**పరలోక రాజ్యము  రాజును కలిగియున్నది**

1. **రాజ్యము ఉనికిలో ఉండవలెనన్న రాజు ఉండవలెను**

   రాజు తన ప్రజలను పరిపాలించుటకు అధికారమునకు మరియు తన అధికారమును అమలు చేయుటకు శక్తి కలిగి యుంటారు. ఈ కారణముచే, రాజు ప్రజల యొక్క జీవితములు, ఆస్తిపాస్తులు  మరియు దినచర్యలపై  గణనీయమైన  అధికారమును ఉప యోగించును. రాజు చట్టమును ఏర్పాటు చేయుచు మరియు ఆ చట్టములకు వారి యొక్క ప్రజలను బాధ్యులునుగా చేయుదురు. రాజుల యొక్క అధికారము వారి పట్ల గౌరవము మరియు విధేయతను కోరును. ప్రతిగా, రాజులు తమ ప్రజలకు సంరక్షణ మరియు జీవనోపాధిని కలుగజేయడంతో పాటుగా భౌగోళిక గుర్తింపును కూడా కలుగజేస్తారు.

2. **పరలోక రాజ్యము, యేసు రాజు**

   యేసు, “రాజులకు రాజును ప్రభువునకు ప్రభువునై యున్నాడు” అని వర్ణించబడెను (1తిమోతి 6:15) రాజుగా, యేసు సర్వాధికారము కలిగి యున్నాడు (మత్తయి 28:18). ఆయన  మాత్రమే సంఘమునకు  శిరస్సైయున్నాడు (ఎఫెసీ 1:22-23,  కొలొస్స 1:18). కాలము అంతమందు, తండ్రికి రాజ్యము అప్పగించును(1కొరింధీ 15:24).

**పరలోక రాజ్యము  పౌరులను  కలిగియుండును**

1. రాజ్యము ఉనికిలో వుండుటకు రాజు యొక్క అధికారము క్రిందవున్న ప్రజలు లేదా పౌరులు వుండవలెను. రాజుతో వారు కలిగియున్న సంబంధము రాజుకు వారు ఇష్టులుగా వున్నారో లేదో అని నిర్ణయించును.
2. పరలోక రాజ్యమునందు, క్రైస్తవులు పౌరులైయున్నారు. పౌలు చెప్పెను, క్రైస్తవులు “పరిశు ద్ధులతో ఏక పట్టణస్థులను దేవుని యింటివారునైయున్నారు” (ఎఫెసీ 2:19). రాజ్య పౌరులు “అంధకార సంబంధమైన అధికారములో నుండి” విడుదల పొందిరి. మరియు “రాజ్య నివాసులుగా”చేయిబడిరి (కొలొస్స 1:13). పౌలు ఈలాగు చెప్పెను, బాప్తిస్మము విశ్వాసులను క్రీస్తు శరీరములో చేర్చును, అది భూమిపై పరలోక రాజ్యమునకు పర్యాయ పదమైయున్నది. (కొలొస్స 2:9-15). ఆత్మీయముగా జన్మించుట ద్వారా రాజ్యములోనికి ప్రవేశించెదమని యేసు నీకొదేమునకు వివరించెను (యోహాను 3:3,5).

3. రాజ్యపౌరులు ప్రభువైన యేసుకు చెందినవారైయున్నారు(కొలస్స 3:17). బాప్తిస్మము పొందిన రాజ్యపౌరులు లోక సంబంధమైన పౌరులుగా ఇప్పటికీ జీవించలేరు (రోమా 6:1-4, కొలొస్స 2:20-21). అట్లు చేయుటకు బదులుగా, వారి యొక్క జీవితములు యేసు రాజుకు విధేయతను తెలియజేయును మరియు రాజ్యపౌరుల యొక్క లక్షణములను మరియు విలువలను ప్రతిబింభించును (మత్తయి 5:3-12).

**పరలోక రాజ్యము చట్టములను కలిగియుండును**

1. ఒక రాజ్యము ఉనికిలో ఉంచుటకు అది చట్టముల వ్యవస్థను కలిగియుండవలెను. చట్టము ఇలాగు నిర్వచించబడెను, 'ఒక నియంత్రణగా అధికారముచే యేర్పచబడిన క్రియలు లేదా ప్రవర్తనా నియమ నిబంధనల సమూహము, మరియు అవి చట్టబద్దమైన బలమును కలిగి యుండును. ఆంక్షలు లేదా చట్టపరమైన చర్యలకు లోబడి పౌరులు తప్పనిసరిగా చట్టమును పాటింతురు మరియు అనుసరింతురు.
2. దేవుని రాజ్యమునందు, క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన చట్టమైయున్నది. యేసే "క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు" (హెబ్రీ 9:15). "మరి యెక్కువైన వాగ్దానముబట్టి నియమింపబడి మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు" (హెబ్రీ 8:6).
3. రాజ్యము యొక్క చట్టమునకు సంబంధించి పరలోకరాజ్య పౌరులు బాధ్యతను కలిగి యున్నారు. చట్టమును అతిక్రమించుట పాపమైయున్నది (1 యోహాను 3:4), అయితే నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును (రోమా 1:17), ఎవరైతే దేవుని చట్టమును గైకొందురో వారు ప్రత్యేకమైన ఆశీర్వాదములు అనుభవింతురు (యాకోబు 1:25). "వెలుగులో నడచుడి" అని యోహాను వర్ణించెను (1 యోహాను 1:7). అది క్రీస్తునందు సహవాసమునకు నడిపించును మరియు పాప క్షమాపణ కలుగజేయును.

**పరలోక రాజ్యము ఒక పరిధిని కలిగియుండును**

1. ఒక రాజ్యము ఉనికిలో వుండుటకు అది ఖచ్చితమైన పరిధిని, సరిహద్దులను, భూభాగమును కలిగి యుండవలెను. ఇతర రాజ్యములు, దేశములు లేదా రాష్ట్రముల నుండి వేరు చేయు సరిహద్దులను ప్రతి భూసంబంధమైన రాజ్యము కలిగియుండును. ఆ సరిహద్దులలో నివసించువారు పౌరులుగాను, వెలుపల వున్నవారు విదేశీయులుగాను గుర్తించేందుకు ఆ సరిహద్దులు ఉపయోగపడును.
2. అంతర్జాతీయ సరిహద్దులచే పరలోకరాజ్యము గుర్తించబడదు. సర్వలోకమునకు సువార్త ప్రకటించుడని తన శిష్యులకు యేసు చెప్పినప్పటికిని, భూమి మీద పరలోకరాజ్యము వాస్తవమునకు విశ్వాసుల యొక్క హృదయములలో వున్నది (లూకా 17:21).పరలోకరాజ్య

పౌరులు ప్రమాణము చేయునప్పుడు, వారితో రాజ్యమును తీసుకొని వెళ్ళుదురు. భూమిమీదనున్న పరలోకరాజ్యములో చేరుమని ఇతరులను వారు ఆహ్వానింతురు మరియు పరలోకములో వున్న రాజ్యములోనికి వెళ్ళుచుండగా వారితో కలసి ప్రయాణింతురు.

**<u>పరలోకములో ఉన్న రాజ్యము</u>**

భూమి మీదనున్న క్రైస్తవులు ద్వంద్వ పౌరసత్వమును కలిగియున్నారు. ప్రాపంచిక సంబంధమైన ప్రభుత్వ జెండాల క్రింద, మనము నివసించుచున్న సమాజములలో ఆదర్శవంతమైన పౌరులుగా మనము వుండవలెను. అయితే నేటి ప్రజలు ఈ భూమిపైగల పరలోకరాజ్యమునందు కూడా పౌరులైయున్నారు. ఈ భూమిపై దేవుడు రాజుగా పరిపాలన మరియు పాలకుడుగా తన చిత్తమును అమలు చేయు పరిధిలోనికి భూమి మీదనున్న పరలోకరాజ్యములోనికి తిరిగి జన్మించవలెను (యోహాను 3:5-6). పరలోకరాజ్యములో జీవితము ఒక ప్రయాణము, హృదయము మరియు మనస్సు రుపాంతము చెందుట, నిత్యత్వము కొరకై స్థిరపరచినవారు జీవించాలి మరియు విశ్వాసించు మార్గమైయున్నది. ఆయన చిత్తప్రకారము జీవించు యేసు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన విశ్వాసివై యున్నట్ల యిన, పౌరసత్వము ఇక ఎంతమాత్రమును "ఈ లోకసంబంధమైనది" కాదు. పునరుత్థానము కొరకు యెదురుచూచుచున్న పరలోక పౌరుడవై వున్నావు.

ఈ భూసంబంధమైన జీవితము యొక్క ముగింపులో, పరలోకమునందు ఎంతో శ్రేష్ఠమైన పౌరసత్వము ఎదురుచూచుచున్నది (ఫిలిప్పీ 3:20-21). ఈ భూమిపై తండ్రి యొక్క చిత్తమును గైకొనువారందరు పరలోకరాజ్యమును సంపాదింతురు (మత్తయి 7:21). ఇప్పుడు క్రీస్తు పరలోకమునందు పరిపాలించుచున్నాడు (అపొ॥కా॥ 2:30-36) మరియు అంతమునందు ఆయన తన పౌరులను పరలోక సంబంధమైన రాజ్యములోనికి తీసుకొని వచ్చును (మత్తయి 25:1-13, 1 కొరింథీ 15:24) అక్కడ నిత్యము దేవునితో మరియు క్రీస్తుతో పౌరసత్వమును ఆనందింతుము (2 కొరింథీ 5:6-12, హెబ్రీ 12:22-23, ప్రకటన 21:1-4 మరియు ప్రకటన 22:1-5).

*Adapted from Waterbury Church of Christ*

## విత్తువానిని గూర్చిన మరియు నేలను గూర్చిన ఉపమానము
## (మత్తయి 13:3-9)

### ఉపోద్ఘాతము

భూమి మీద యేసు పరిచర్య చేయు కాలములో, ఆయన యొక్క బోధను వినుటకు వచ్చు ప్రజలకు 40 కంటే ఎక్కువ ఉపమానములు చెప్పెను. వ్రాయబడిన ఆయన యొక్క తొలి ఉపమానమైయున్న విత్తువానిని గూర్చినది మార్కు 4:1–20లో వున్నది, మత్తయి (13:1–23) మరియు లూకా (8:4–15)లో కూడా భద్రపరచబడెను. ఆయన గలలీయ సముద్రములో ఒక దోనెపై కూర్చొని మరియు సముద్రపు ఒడ్డున ఆయన ఎదుట కూర్చొన్న ప్రజలకు బోధించుచుండగా యేసుచే ఈ ఉపమానమునకు పేరు పెట్టబడెను (మత్తయి 13:18).

"ఆయన వారిని చూచి చాలా సంగతులను ఉపమాన రీతిగా చెప్పెను. ఎట్లనగా–ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలు వెళ్ళెను. వారు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ ప్రక్కన పడెను. పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసేను. కొన్ని చాలా మన్నులేని రాతి నేలను పడెను. అక్కడ మన్ను లోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెనుగాని, సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడి నీరు లేనందున ఎండిపోయెను. కొన్ని ముళ్ల పొదలో పడెను. ముళ్ల పొదలు ఎదిగి వాటిని అణిచివేసెను. కొన్ని మంచి నేలలో పడి, ఒకటి నూరంతులు గాను, ఒకటి అరువదంతులు గాను, ఒకటి ముప్పదంతుల గాను ఫలించెను. చెవులు గల వారు వినునుగాక అని చెప్పెను" (మత్తయి 13:18).

బైబిలు నందలి అన్ని ఇతర ప్రసంగములువలనే, ఉపమానములు శ్రోతల యొక్క ఆత్మీయ అనుభవము మరియు పరిపక్వతనుబట్టి వారిచే స్వీకరించబడెను. అవి జీవితములో అన్ని స్థాయిలో అందరి ప్రజలకు ఉద్దేశించినవి. అవి ఎప్పుడును సరిపోవు మరియు ఎన్నడును బిగితుకాని బట్ట వంటివి, కాలమును బట్టి మరింత విలువగలవిగా మార్పుచెందు సంపదలాంటివి. ఈ పాఠము నందు, మనము ఈ ఉపమానము నందలి ముఖ్యమైన నాలుగు అంశములను గమనించగలము–విత్తువాడు, విత్తనము, నేల మరియు పంట– మరియు యేసు మనకు ఏమిచెప్పనుద్ధేశించెనో మనలను మనము ప్రశ్నించుకొందుము.

### I. విత్తువాడు

"ఆయన ... చాలా సంగతులను ఉపమానరీతిగా చెప్పెను. ఎట్లనగా – ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలు వెళ్ళెను" (13:3).

#### సారాంశము

యేసు విత్తువాని యొక్క గుర్తింపును గూర్చి గట్టిగా చెప్పలేదు. ఆయన అత్యంత ప్రాముఖ్యతను విత్తనము, నేలలు మరియు పంటకు ఇచ్చెను. రైతు విత్తనములు విత్తుట అతని యొక్క వృత్తిలో సహజమైన మరియు ఆవశ్యకమైన భాగమైయున్నది.

#### అర్థ వివరణ

విత్తువాడు ఎవరైయున్నారో గుర్తించుబాధ్యతను మనకు అప్పగించియున్నాడు. ఆదివారము ఉదయము పుల్‌పీట్ నొద్ద నుంచొన్న సువార్తికుని మనము ఊహించు కొనగలమా? వీధి చివరలో బైబిలు పట్టుకొనిన బోధకుని మనము చూడగలమా.

సముద్రపు ఒడ్డున ఒక గ్రామమునందు అనువాదకుని ద్వారా ప్రపంచానికి బోధించుచున్న ప్రపంచ సువార్తికుడై యుండవచ్చునని మనము గ్రహించవచ్చును. విత్తువాడు యేసు యొక్క సంగతులను పొరుగువానితో పంచుకొనుచున్న క్రైస్తవ భార్యాభర్తలై యుండవచ్చును.

**అన్వయింపు**

యేసు విత్తుటను గూర్చి మాట్లాడినప్పుడు, ఆయన ఖచ్చితముగా సువార్త వ్యాప్తిని మనస్సులో ఉంచుకొనియున్నాడు. విత్తువానిని గూర్చిన ఉపమానములో, యేసు ఇచ్చిన గొప్ప ఆజ్ఞకు అనేక సారూప్యతలను మనము చూడగలము (మత్తయి 28:18–20; మార్కు 16:15–16).

- విత్తుటపనియైయున్నది, విశ్రాంతి తీసుకొనుట కాదు. దీనికి కావలసినది పట్టుదల మరియు శ్రమ, సమయము, ధనము అవసరమైయున్నవి.
- విత్తనము విత్తుట ఏకాగ్రతతో చేయుపని. పొలము తరచుగా పెద్దదై యుండును మరియు పనివారు కొద్ది వారైయుందురు.
- విత్తనము విత్తుట ఓర్పుతో కూడిన పని. పంట వెనువెంటనే రాదు గాని పట్టుదల, సేద్యము మరియు సంరక్షణ యొక్క ఫలముగా వచ్చును.

మనము వివిధ రకములైన ప్రదేశములలో మరియు విస్తృతమైన శ్రోతలను కలిగియుండి విత్తనములను విత్తుదము – ఉద్యోగములో, బడిలో, వృత్తి యందు, కొన్నిసార్లు యేసు కొరకు జీవించుట ద్వారా మరియు మన వెలుగును ప్రసరింపచేయుట ద్వారా మనము విత్తనములు విత్తుతాము. ఎడ్గర్‌గెస్టు ఈలాగు చెప్పెను, “నేను ఒక ప్రసంగము వినడం కంటే ప్రతిరోజు చూడాలి అని అనుకొంటున్నాను.”

ఉపమానములో మనము విత్తువానిని గూర్చి ఒక ప్రత్యేకతను గమనించగలము. అతను ప్రతిచోట విత్తనములను విత్తుచున్నాడు – మార్గము నందు, రాతి నేలయందు, ముండ్ల పొదల యందు, మంచినేల యందు, ఇలాగు విత్తుట మంచి విత్తనములను వృధా చేయుటకాదా? విత్తువాడు మరింత జాగ్రత్తగా వుండవద్దా? మొదట చూచినప్పుడు, విత్తనములను అక్కడక్కడ బాధ్యత లేకుండా వెదజల్లుచున్నాడని మనము అనుకొందుము, మంచి పంట మీద గాని లేదా విత్తనములు విలువను గూర్చి గాని ఏ మాత్రము ఆసక్తి లేదని అనిపించును. ప్రతివానికొరకు చనిపోయిన, మరియు భూమి మీద నున్న ప్రతి ఒక్క మనిషి యొక్క రక్షణ విలువైనదని పరిగణించు యేసుక్రీస్తు విత్తువాడైన ఏమందుము? ప్రతి వ్యక్తి విలువైన విత్తనమును స్వీకరించకూడదనియు లేదా అభినందించకూడదనియు యేసు జాగ్రత్త తీసుకొనినట్లయిన ఏమి జరుగును? సువార్తను తిరస్కరించువారు రక్షణకు తగినవారు కారని మనము పరిగణించ వచ్చునా?

తిమోతి కెల్లర్, తప్పిపోయిన దేవుడు అను తన పుస్తకమునందు, దేవుడు మన పట్ల తనకున్న ప్రేమలో పట్టింపులు లేకుండా ధారాళము గలవాడై మర్యాదని తెలియజేసెను. ఆయన ఉచితముగా ప్రతిఒక్కరికి ప్రేమను మరియు నిత్యజీవమును ఉచితముగా అనుగ్రహించు చున్నాడు, కృతజ్ఞతలేనివారికి మరియు దేవుని విలువైన బహుమతులైన సమయము, కుటుంబము, స్నేహితులు మరియు ఆరోగ్యమును వృధా చేయుచున్న వారికి కూడా ఇచ్చుచున్నాడు. ఎందుచేతననగా, దేవుడు ప్రేమయైయున్నాడు, ఆయన ఇచ్చుటను ప్రేమించును మరియు యేసుక్రీస్తు ద్వారా రక్షణ అనుగ్రహించుట ఆయన ఇచ్చు గొప్ప ఆశీర్వాదమైయున్నది.

## II. విత్తనము

“సర్వలోకమునకు వెళ్ళి (విత్తువాడు పొలములోనికి వెళ్ళును) సర్వసృషికి సువార్త ప్రకటించుడి (విత్తనము విత్తుట) నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును...” (పంటను కోయుట)

**సారాంశము**

గొప్ప ఆజ్ఞలోని యేసు మాటలు (మార్కు 16:15-16) ఈ ఉపమానములోని మాటలతో సమన్వయము కలిగియున్నవి. మనము దేవుని వాక్యమును పొంగిపొరులు పులిసిన పిండితో పోల్చవచ్చును. జ్ఞప్తినుంచుకొనుము, యేసుగొప్ప ఆజ్ఞను 11మంది శిష్యులకు మాత్రమే ఇచ్చెను మరియు తుదకు సువార్త ప్రపంచమంతటికి ప్రకటించబడుతుంది (మత్తయి 24:14, మార్కు 13:10, మరియు 16:15)

**అర్థవివరణ**

విత్తనము దేవునివాక్యమైయున్నదని యేసు మనకు చెప్పెను (లూకా 8:11) యేసు ఈ ఉపమానములో మంచి విత్తనమును గూర్చి మాత్రమే మాట్లాడినప్పటికిని, సాతాను చెడ్డ విత్తనములను విత్తుచున్నాడని మనము గుర్తించుకొనవలెను. సాతాను ఇలాంటివి విత్తును (1) కీడు విత్తనము (యోబు 4:8), (2) జగడములు విత్తును (సామెతలు 6:19), మరియు (3) సందేహమును విత్తును (ఆదికాండము 3:1).

మనము మంచి విత్తనములు విత్తవలెనని యేసు కోరుచున్నాడు-దేవునివాక్యము, యేసు మరియు ఆయనశిష్యుల యొక్క బోధలు

1. **విశ్వాస విత్తనము** - లూకా 17:6 "ప్రభువు మీరు ఆవగింజంత విశ్వాసము గలవారైతే ఈ కంబలిచెట్టును చూచి - నీవు వేళ్లతో కూడ పెల్లగింపబడి సముద్రములో నాటబడుమని చెప్పునప్పుడు అదిమీకు లోబడును.
2. **నీతి విత్తనము** - హోషేయా 10:12 "నీతి ఫలించునట్లు మీరు విత్తనము వేయుడి ప్రేమ యను కోతమీరు కోయుడి, యెహోవాను వెదకుటకు ఇదే సమయము గనుక ఆయన ప్రత్యక్షమై మీ మీద నీతి వర్షము కురిపించునట్లు ఇదివరకెన్నడును దున్నని బీడుభూమి దున్నుడి".
3. **దాతృత్వపు విత్తనము** - లూకా 6:38 "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును, అణచి, కుదించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని చెప్పెను."
4. **సువార్త విత్తనము** - 1 పేతురు 1:22-23 "మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచు కొనినవారైయుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి."

**అన్వయింపు**

ఈ ఉపమానము నుండి ఇక్కడ రెండు పాఠములను మనము గమనించుదము.

1. మనము విత్తనము విత్తకపోయినట్లయితే, మనము పంటను కోయలేము. విత్తువాడు విత్తును మరియు మనము తప్పక విత్తవలెను.
2. మనము చెడ్డ విత్తనము విత్తితే, మనము చెడ్డపంటను కోస్తాము. జ్ఞప్తినుంచుకొనుము, సాతాను కూడా పనిచేయుచున్నాడు.

లేఖనము మనకు ఈలాగు చెప్పుచున్నది (1) దేవుని వాక్యము నశించిన వారి ఆత్మలను రక్షించగల శక్తిని కలిగియున్నది (యాకోబు 1:21), (2) ఈ విత్తనము అక్షయబీజమై యున్నది (1 పేతురు 1:22-23), మరియు (3) ఈ విత్తనము అదే రకమైన ఫలమును అందించును (2 తిమోతి 2:2).

ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ 4:12)

## III. నేలలు

### 1. త్రోవప్రక్క నేల

"ఎట్లనగా – ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలు వెళ్లెను. వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ ప్రక్కన పడెను. పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను." (మత్తయి 13:3–4)

**సారాంశము**

రైతు విత్తనములు విత్తినప్పుడు, పంటభూమికి అవతలవున్న బాటలో కొన్ని పడెను, అది అనేకులు త్రొక్కుటచే గట్టిగా మారిపోయెను. ఎందుచేత విత్తనము నేలలోనికి వెళ్ళలేదు, పక్షులు సులువుగా వాటిని కనుగొనగలవు.

**అర్థ వివరణ**

"ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపకయుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొనిపోవును, త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే." (మత్తయి 13:19)

ఈ నేల పాపముచే గట్టిగా చేయబడిన హృదయమునకు గుర్తుగా నున్నది. అనేకులు వాక్యము విందురు గాని దేవుడు ప్రేమ యొక్క సందేశముచే వారి హృదయములు మెత్తగా చేయబడవు. ఎందుచేతననగా, వారి హృదయములు కఠినమైయున్నవి, సాతాను వారు సువార్త సందేశమును లక్ష్యపెట్టకుండునట్లు లేదా మరచిపోవునట్లు వారిపై సులువుగా తన ప్రభావమును ప్రయోగించును.

**అన్వయింపు**

పురుషులు మరియు స్త్రీల యొక్క హృదయముల కొరకై దేవునితో సాతాను యుద్ధము చేయుచున్నాడు. అతడు తనతోపాటు అందరి ఆత్మలు నరకములో వుండవలెనని కోరుచున్నాడు. వాక్యమును ఎత్తుకొనిపోవుటకు అనేక మార్గములను కలిగియున్నాడు. (1) సువార్తను విశ్వసించకుండ శ్రోతలను నమ్మించును. (2) లోబడుటను ఆలస్యము చేయునట్లు వారిని ప్రోత్సహించును. (3) దేవుడు క్షమించుటకు వారి పాపములు ఎంతో పెద్దవని వారికి చెప్పును. (4) వారు మంచివారైయున్నారు గనుక వారు ఇంత క్రితమే రక్షించబడిరని వారిని నమ్మించును. (5) తదుపరివచ్చు పరలోక ఆనందము కంటే ప్రస్తుతపు లోక సంబంధమైన ఆనందమును అనుభవించునట్లు అతడు వారిని ఒప్పించును. క్లుప్తముగా, సువార్తకు ప్రజలు స్పందించుట నుండి దూరముగా వుండునట్లు తన కుయుక్తిని మరియు సమర్థించుకొనుటను సాతాను ఉపయోగించును.

### 2. రాతినేల

"రాతినేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరులేనందున అతడు కొంత కాలము నిలుచును గాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతరపడును" (మత్తయి 13:20–21)

**సారాంశము**

కొన్ని విత్తనములు రాతినేలను పడెను. త్రోవ ప్రక్కన పడిన విత్తనమువలెకాక, ఈ విత్తనము మొలకెత్తెను, మరియు నేలనుండి మొక్కలుగా ఎదుగును. అయితే, వేరు యొక్క వృద్ధిలో నేలలోవున్న రాళ్ళు ఆటంకపరచును.

వేడి సూర్యకాంతి మొక్కలపైపడినప్పుడు, అవి ఎక్కువ కాలము జీవించలేవు. వాటిని చంపివేసినది వేడిమి కాదు; నేల నుండి నీటిని మరియు సారమును తీసుకొనుటలేదు గనుక అవి చనిపోయెను.

**అర్థ వివరణ**

ఎంతో ఆతృతతో అనేకులు సువార్తను అంగీకరింతురు మరియు కొంతకాలము దేవుని రాజ్యములో కష్టపడి పనిచేయుదురు. అయితే త్వరలోనే క్రైస్తవ జీవితమునకు జీవితకాలపు సమర్పణ అవసరమై యున్నదని వారు గుర్తింతురు. ఎందుచేతననగా, వారు పూర్తిగా లోకమును విడిచిపెట్టలేదు, వారి యొక్క పాత మార్గములలోనికి సాతాను వారికి ఎరవేయును, మరియు వారు విశ్వాసమును కోల్పోవుదురు. యేసు చెప్పెను, ఈలాంటి ప్రజలు వీటిని బట్టి పడిపోవుదురు (1) లోకము యొక్క శోధనలను తట్టుకొను శక్తిని కలిగిలేరు (లూకా 8:13), (2) వారిని నిరుత్సాహపరచు కొన్ని సమస్యలను ఎదుర్కొందురు (మత్తయి 13:21, మార్కు 4:17) లేదా వారి యొక్క విశ్వాసమును కోల్పోవునట్లు శ్రమలు కలుగజేసెను. (మత్తయి 13:21, మార్కు 4:17)

**అన్వయింపు**

ఈ ప్రజలు పోల్చిన త్రోవ ప్రక్క నేల వంటి శ్రోతలు వంటివారు కారు. వాక్యము వెళ్ళును కాని మొలకెత్తుట ప్రారంభమయ్యెను. వాక్యము పట్ల వారి యొక్క స్పందనను గమనింపుము.

- వారు వాక్యము వినిరి.
- వారు వాక్యమును వెనువెంటనే స్వీకరించిరి.
- వారు వాక్యమును ఆనందముతో స్వీకరించిరి.

వారి యొక్క అంతర్గతమైన ఆసక్తి తగ్గిపోవుట మొదలైనప్పుడు, వారికి రెండవ ఆలోచనలు వచ్చాయి. ప్రపంచము నందలి సంతోషములు లేకుండా క్రైస్తవ జీవితము జీవించవలెనని వారికి అర్థమైంది. వారి యొక్క కృత్రిమమైన విశ్వాసము సుదీర్ఘకాలపు ఆత్మీయ అభివృద్ధి చెందకుండ చేసెను. ఈ పాఠము నుండి, ఆత్మసంబంధమైన ఓర్పు అవసరమైయున్నదను రహస్యమును మనము నేర్చుకొంటిమి.

“కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయనయందు వేరు పారినవారై, యింటివలె కట్టబడచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి” (కొలొస్స 2:6–7)

**3. ముండ్ల పొదలుగల నేల**

“కొన్ని ముండ్ల పొదలలో పడెను, ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచి వేసెను” (మత్తయి 13:7).

**సారాంశము**

యేసు తదుపరి వివరించిన నేల, లోతుగా దున్నబడెను మరియు లోతైన మన్ను గలది, అయితే నేలపై అంతర్గతమే ముండ్లపొదలు మొలకెత్తెను. ముండ్ల పొదలు మంచి విత్తనములకంటె తరచుగా బలముగా మరియు ఏపుగా పెరుగును. క్లుప్తమైన మరియు తేలికైన ఈ వాక్యమునందు, ఒక ముఖ్యమైన సత్యమును గమనించవలెనని కోరుచున్నాడు : ముండ్ల పొదలు గల నేలలో మంచి విత్తనము కూడా ఫలించదు.

**అర్థ వివరణ**

తదుపరి, యేసు తన ఉపమానము యొక్క లోతైన అర్థమును క్లుప్తముగా వివరించెను :

"ముండ్ల పొదలలో విత్తబడినవాడు వాక్యము వినువాడే గాని ఐహిక విచారమును ధనమోసమును ఆ వాక్యమును అణచివేయును గనుక వారు నిష్ఫలుడవును" (మత్తయి 13:22).

ఈ నేల కఠినమైన హృదయముగల అవిశ్వాసి కాదు లేదా సారములేని, సంరక్షణలేని వ్యక్తి కాదు. ఈ వ్యక్తి వాక్యమును స్వీకరించెను మరియు ప్రభువును వెంబడించనుద్దేశించెను, గాని లోక ఆకర్షణలు మరింత బలముగా పనిచేసెను. ఇటువంటి వ్యక్తి గురించి యేసు యెరుగును, ఎందుచేతననగా ఆయన శోధకుని నుండి అటువంటి శోధనలే యెదుర్కొనెను (మత్తయి 4:1-11). ధనవంతుడైన యవ్వన పరిపాలకుని వలె (మత్తయి 19:16-22), అనేకులు మంచి ఉద్దేశ్యములతో యేసు నొద్దకు వత్తురు. దేవునికి మరియు లోకమునకు మధ్య తమ విధేయతను వేరుచేయుటలో త్వరలో రాజీపడిపోవుదురు. ఇది యూదా విషయంలో నిజమాయెను, మరియు క్రీస్తుకు సంపూర్ణముగా లోబడని వారందరిలో కూడా నిజమగును. "అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు" (యాకోబు 1:8). యేసు స్పష్టముగా ఈ పరిస్థితిని చెప్పెను, "ఏ సేవకుడును ఇద్దరు యజమానులను సేవింపలేడు" (లూకా 16:13).

**అన్వయింపు**

యేసు స్పష్టమైన హెచ్చరికను ఇచ్చెను, చింత మరియు విచారము దేవుని వాక్యము నుండి మరియు మన క్రైస్తవ విధి నుండి వేరు పరచునట్లు మన ఆలోచనలను కప్పివేయును. "ధన మోసము"చే వాక్యము గుచ్చి వేయబడునని గమనింపుము (మత్తయి 13:22). అయితే, సంపద చెడ్డది కాదు, పేదరికము ఆశీర్వాదము కాదు. మన లక్ష్యము నుండి మనలను తప్పుదోవను నడిపించుటకు సాతాను మన మార్గములో అనేక శోధనలను కలుగజేయును. ప్రతి విశ్వాసికి సరిపోవు శోధనలను తయారుచేయునట్లు అతడు మన హృదయములను బాగుగా యెరిగినవాడై యున్నాడు.

విశ్వాసము నుండి తొలగించుటకు సార్వత్రికమైన పద్ధతి లేదా మతపరమైన ఆచారము వంటివి యేమియు లేవు. క్రీస్తు శిష్యులు యూదా యొక్క సలహాను తప్పక పాఠించవలెను, "దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి" (యూదా 21). రక్షణ సంకల్పము ఒకే ఒక్క హామీతో మనకు వచ్చెను "మరణము వరకు నమ్మకముగా వుండుము. నేను నీకు జీవ కిరీటమిచ్చెదను" (ప్రకటన 2:10).

**4. మంచినేల**

"కొన్ని మంచి నేలను పడి, ఒకటి నూరంతలుగాను, ఒకటి అరువదంతలు గాను, ఒకటి ముప్పదంతులుగాను ఫలించెను" (మత్తయి 13:8).

**సారాంశము**

యేసుచే ముందుగా ప్రస్తావించబడిన మూడు నేలలు విత్తువాని యొక్క విత్తనముల పెట్టుబడికి మరియు శ్రమకు ప్రతిఫలముగా తక్కువ ఫలితములో ఇచ్చెను. ఇక్కడ ఆయన ఈలాగు తెలియజేయుచున్నాడు ఈ మంచినేల ఆహ్వానించదగిన మరియు విస్తారమైన పంటను ఫలించెను. ఎందుకు అలా జరిగెనో యేసు వివరించుచున్నాడు.

**అర్థ వివరణ**

రాజ్యము యొక్క అభివృద్ధికి మూడు అంశములు దోహదపడును : శ్రద్ధగా విత్తనములు విత్తువాడు, మంచి విత్తనము (దేవుని వాక్యము) మరియు యదార్థముగా వినువాడు. వినువారందరు వినుటలో సమానముగా అందరు నమ్మకముగా వుండరు. యేసు వివరించిన

నాలుగు హృదయాలలో, మొదటివారు వినిరిగాని యేమియు లక్ష్యపెట్టలేదు, రెండవవారు బాహ్యప్రభావములచే ప్రభావితము చేయబడిరి, మూడవవారు వినిరిగాని అంతర్గతమైన ప్రభావములచే గుచ్చబడిరి, నాల్గవవారు వినిరి, పంట వచ్చువరకు గట్టిగా పట్టుకొని యుండిరి.

**అన్వయింపు**

మనము "మంచినేల" యైయున్నామని ఎట్లు తెలుసుకొందుము? యేసు ఫలమును లేదా పంటను ఋజువుగా చూపించమన్నాడు, అయితే పరలోక రాజ్యము యొక్క మర్మములను గూర్చి మరింత లోతుగా త్రవ్వవలెనని మరియు తెలుసుకొనవలెననుకొనిన శిష్యులను ఆయన అభినందించెను. (Kercheville). లూకా అపొస్తులుల కార్యగ్రంథములో దేవుని వాక్యము పట్ల గల ఇటువంటి వైఖరిని నమోదు చేసెను.

"వీరు థెస్సలోనికలో ఉన్నవారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచువచ్చిరి" (అపొ॥కా॥ 17:11).

"మంచినేల" యొక్క స్వభావమును మూడు పదములు వివరించుచున్నవి. (1) వారు వాక్యమును "స్వీకరించిరి", అనగా వారు ఆహ్వానించిరి (2) వారు లేఖనముల గురించి మరింత తెలుసుకోవడానికి గొప్ప ఉత్సుకత లేదా "మనస్సు యొక్క సంసిద్ధత" కలిగియున్నారు మరియు (3) చెప్పబడిన సత్యమును నిర్ధారించుకోవడానికి వారు పరిశీలించిరి లేదా పరీక్షించిరి (Jackson).

**IV. పంట**

"మంచినేలను విత్తబడినవాడు వాక్యమువిని గ్రహించువాడు, అట్టివారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను". (మత్తయి 13:23).

**సారాంశము**

శ్రమతో విత్తువాని యొక్క ఆదర్శ ఫలితము ఇక్కడ వున్నది : మంచినేలను పడిన విత్తనము మంచి పంటను అందించును అది అన్నిటికి వెల చెల్లించును, కుటుంబమును పోషించును, కొంత లాభమును తీసుకొని వచ్చును, మరియు తదుపరి పంటకు విత్తనమును అందించును. పొలము నందలి వివిధ భాగములు వివిధ రకములైన పంటను అందించును.

పంటను కోయుటకు రైతు ఓపికతో అనేక నెలలు వేచియుండవలెను. అతడు నేలను సిద్ధపరచును మరియు విత్తనములు జల్లును, గాని అసలు మొలకెత్తుట అతని యొక్క నియంత్రణలో లేదు. పంట పెరుగుచుండగా, అతడు నేలను దున్నును, రాళ్ళను తీసివేయును, మరియు కలుపును పీకివేయును. అయితే సమృద్ధియైన పంటను ఆశించును మరియు ప్రార్థించును. అత్యధికముగా, దేవుడు తొలకరి మరియు కడవరి వర్షమును పంపవలెనని ఎదురుచూచును (యాకోబు 5:7). ఏమి సంభవించునో అతడు తెలుసుకోనవసరము లేదు. కేవలము దేవుడు విత్తనము పెరుగునట్లు చేయును.

"అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభువనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే. కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలోనైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియులేదు" (1 కొరింథీ 3:5-7).

**అర్థ వివరణ**

సువార్త పని కొన్నిసార్లు నెమ్మదిగా మరియు నిరాశ పరిచే ప్రక్రియయైయున్నది. రాజ్యము యొక్క వ్యాప్తి కొరకు కృషి చేయువారు తమ అంచనాలకు అనుగుణంగా అభివృద్ధిలేనప్పుడు అతనికి భరోసా అవసరమై యున్నది. దేవుని వాక్యము విత్తబడెను, మరియు వాటిలో తుదకు కొన్ని పెరుగును. అయినప్పటికి, క్రైస్తవులు తమంతట తాముగా వాక్యాన్ని వ్యాప్తి చేయుటకు తగినంత పరిణితి చెందుటకు సహాయము పడుతుంది (1 పేతురు 2:1-3, హెబ్రీ 5:12-14)

**అన్వయింపు**

ఒకరైతు తనపంట పూర్తిగా ఎదిగేంతవరకు మరియు ధాన్యము వచ్చేంతవరకు ప్రయోజనమును పొందడు. సంఘముచే వాక్యము బోధించబడినవారు పరిపక్వత చెంది ఇతరులకు దేవుని వాక్యమును విస్తరింపజేసే సామర్థ్యము అభివృద్ధి చేసుకొనేంత వరకు తిరిగి ప్రయోజనమును పొందలేరు.

“నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము” (2 తిమోతి 2:2). యేసు మరింతమంది పనివారిని వినియోగించుకొనగలడు.

“కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను” (మత్తయి 9:37-38).

**ముగింపు**

విత్తువాడు, విత్తనము మరియు నేలమీద ఆధారపడి పంట వుండునని మనము తెలుసు కొనవలెనని యేసు కోరుచున్నాడు. విత్తనము దేవుని వాక్యము మరియు సరియైన పరిస్థితులలో ఎల్లప్పుడు ఫలములు ఫలించును. విస్తారమైన పంట తరువాత విఫలము చెందిన పంట పండునని మన అనుభవము మనకు చెప్పుచున్నది. తప్పు ఎక్కడ జరిగెను? విత్తువాడైన సరిగా పంట విత్తకపోయివుండవచ్చును, లేదా నేల సరిగా సిద్ధపరచబడియుండకపోవచ్చును.

దేవుడు ఉద్దేశించిన ప్రకారము సువార్తను మనము ప్రకటించినప్పుడు, మన శ్రోతల యొక్క హృదయము మీద ఆధారపడి ఫలితము వుండును. ఈ ఉపమానము నిజజీవితమును తెలియజేయునదైతే, మానవ హృదయములో 75% కాలం స్థిరమైన వేరును దేవుని వాక్యము కలిగియండదు. అయితే ఉపమానములోని రైతు విత్తనములు విత్తుచూవున్నాడు! ఎక్కువ సార్లు మన సందేశము తిరస్కరించబడినప్పటికిని, సువార్తను హత్తుకొని కొద్దిమందికి చేరు వరకు మనము విత్తుచుండుటను మనము కొనసాగించవలెనని దేవుడు మనకు చెప్పుచున్నాడు. దేవుని దృష్టిలో, ప్రతి ఆత్మ నిత్యముండును, అమూల్యము మరియు తిరిగి భర్తిచేయ లేనిది - ఈ లోకమంతటికంటే విలువైనది (మత్తయి 16:26) మరియు ఆయనకు వారిని జీవితమంత విలువైనది (యోహాను 3:16). మనము సువార్త విత్తనమును విత్తుటలో, అందరికంటే ఎక్కువ లాభము సంపాదించిన విత్తువాడు, పౌలు మాటలచే మనము ప్రోత్సహించబడుదుము.

“మనము మేలుచేయుట యందు విసుకకయుందము. మనము అలయక మేలుచేసితియేని తగిన కాలమందు పంటకోతుము” (గలతీ (6:9)

# రాజ్యమును గూర్చిన యేసు ఉపమానములు

**(మత్తయి 13:24-53)**

**ఉపోద్ఘాతము**

"పరలోకరాజ్యము ఎలాగువుండును? నేను దానిని దేనితో పోల్చుదును?" (లూకా 13:18). యేసు తన భూమి మీద పరిచర్యలో అడిగిన నమోదు చేయబడిన 305 ప్రశ్నలలో ఇది కూడ ఒకటి. (Zehnder) మత్తయి 13 అధ్యాయములో పరలోకరాజ్యము ఎలాగుంటుందో శ్రోతలు అర్థము చేసుకొనునట్లు సహాయము చేయుటకు యేడు ఉపమానములుతో యేసు పోల్చి చెప్పెను. వచనము 52లో, పరలోకరాజ్యములో శిష్యులు యేలాగు వుండునో యేసు వివరించెను. ఆయన పరలోకములో నుండి ఎక్కడైతే ప్రజలు నివసించుచున్నారో అక్కడ తన రాజ్యమును పరిపాలించును. రాజ్యము ఇక్కడ మరియు ఇప్పుడు వున్నదని యేసు బయలు పరచెను. మనము చనిపోయిన తరువాత ఎక్కడికో వెళ్ళడం మాత్రమే కాదు. పరలోక రాజ్యము మన మధ్యన వున్నదని మరియు మనలో వున్నదని ఆయన చెప్పెను (లూకా 17:21). మన క్రైస్తవ జీవితము ద్వారా రాజ్యమును మాదిరికరముగా కనుపరుస్తాము మరియు ప్రభువు యొక్క రాకడను గూర్చిన నిరీక్షణతో జీవిస్తాము, అట్లు చేయుట ద్వారా పరలోకములోని రాజ్యమునందు ఆయనను చేరుకుంటాము.

యేసు తన రాజ్యము యొక్క బోధను, ఎట్లు మెస్సీయను మరియు రాజ్యసందేశమును స్వీకరింతురో విత్తువానిని గూర్చిన ఉపమానము ద్వారా ఊహించుటచే ప్రారంభించెను. తక్కిన ఆరు ఉపమానములు పరలోక రాజ్యము యొక్క వివిధ అంశములను వివరించును, అన్నియు ఈ మాటలచే మొదలవును, "పరలోకరాజ్యము .... పోలియున్నది". ఈ ఉపమానములన్నియు, రాజునకు సంబంధించిన వారు మరియు సంబంధించనవారు మధ్యగల వ్యత్యాసమును చూపించును. ఈ పాఠమునందు ఐదు రాజ్యమును గూర్చిన ఉపమానములు మనము గమనింతుము : (1) గోధుమలు మరియు గురుగులు, (2) ఆవగింజ, (3) పులిసిన పిండి, (4) అమూల్యమైన ముత్యము మరియు (5) చేపలు పట్టు వల.

ప్రతి ఉపమానము ఒక భిన్నమైన సందర్భమును కలిగియున్నది : ఒక రైతు ఒక తోటమాలి, ఒక వంటవాడు, ఒక వర్తకుడు మరియు ఒక చేపలు పట్టువాడు. ఈ వ్యక్తులలో ఎవరో ఒకరిచే శ్రోతలను గుర్తించవలెననునది ఉద్దేశ్యమై యున్నది, అట్లు చేయుట వలన ఉపమానము వారికి తగినదైయుండును. రాజ్యపౌరులు దేవుని వాక్యం వారి జీవితము మరియు ప్రవర్తనపై చూపే ప్రభావముచే గుర్తించబడుదురు, అయితే సాతాను అనుచరులు లోకమును ప్రేమించుటచే వేరుచేయుబడుదురు (1 యోహాను 2:15-17). ఈ పాఠమునందు రాజ్యమును గూర్చిన ఉపమానములు అనేక ప్రాముఖ్యమైన సత్యములను మనకు తెలియజేయుచున్నవి (2) రాజ్యము పెరుగును మరియు విస్తరించును, (3) పరలోకరాజ్యము గొప్ప విలువను కలిగియున్నది మరియు (4) తీర్పు దినము కొరకు తమ్మును సిద్ధపరచు విధముగా రాజ్యపౌరులు జీవించ వలెను.

**గోధుమలు మరియు గురుగులను గూర్చిన ఉపమానము**

యేసు ఉపమానముల యందు, నేల, పొలము మరియు భూమి మానవ హృదయమునకు గురుతుగా నున్నవి, అక్కడ క్రియారూపము దాల్చు నమ్మకములు మరియు ఆలోచనలు పుట్టును. ప్రజలు తమ హృదయములలో నిజముగా అంగీకరించు సందేశమును గురుతుగా విత్తనములు వున్నవి, అది వారి యొక్క విశ్వాస లేదా నమ్ము వ్యవస్థలో భాగమవును. విత్తనము దేవుని యొద్ద నుండి వచ్చినప్పుడు, అది సత్యాన్ని పెంపొందించును. విత్తనము శత్రువు (సాతాను) యొద్ద నుండి వచ్చినప్పుడు, అది అబద్దమును ఉత్పత్తి చేయును. మానవ హృదయములో వేళ్ళూనికొని పరిపక్వత చెందు విత్తనము విధేయతను మరియు నిత్యమైన గమ్యమును నిర్ణయించును.

యేసు మరొక ఉపమానము వారితో చెప్పెను ఏమనగా : “పరలోక రాజ్యము, తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజ పట్టినప్పుడు గురుగులు అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి – అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగులెక్కడ నుండి వచ్చినవని అడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు – మేము వెళ్ళి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా? అని అతనిని అడిగిరి. అందుకతడు – వద్దు, గురుగులను పెరుకుచుండగా, వాటితో కూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు. కోతకాలము వరకు రెంటిని కలిసి యెదుగనియ్యుడి, కోతకాలమందు గురుగులను ముందుగా కూర్చి వాటిని కాల్చి వేయుటకు కట్ట కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను” (మత్తయి 13:24–30).

**సారాంశము**

ఒక మనుష్యుడు తన పొలములో మంచి విత్తనములు విత్తును, అయితే అతని పనివారు నిద్రించుచుండగా శత్రువు గోధుమల మధ్యన గురుగులు విత్తును, కొన్ని విత్తనములు గురుగులను ఉత్పత్తి చేయును, అవి పూర్తిగా ఫలించేంత వరకు గోధుమల నుండి వేరుచేయుట అసాధ్యము. ఎందుకు పొలములో గురుగులు వున్నవని పనివారు అడిగినప్పుడు, శత్రువు చెడ్డ విత్తనములను విత్తెనని మనుష్యుడు వారికి చెప్పెను. పంట కోతవరకు గోధుమలు మరియు గురుగులు మొక్కలు రెండింటిని కలిపి పెరగనియ్యమని తన సేవకులకు అతను ఆదేశించెను. అప్పుడు, గురుగులను వేరుచేయవచ్చును మరియు వేరుచేసి కాల్చివేయవచ్చును.

**అర్థ వివరణ**

ఉపమానము పరలోకరాజ్యమును పొలముతోపోల్చెను. మంచి విత్తనము రాజ్య పిల్లలను సూచించుచున్నది, మరియు గురుగులు దుష్టుని పిల్లలను సూచించుచున్నది. పంట యుగాంత మందు తీర్పునకు గురుతుగానున్నది.

మంచి విత్తనము విత్తినవాడు మనుష్యకుమారుడైయున్నాడు, మరియు మంచి విత్తనము సువార్త యొక్క వాక్యమైయున్నది. సాతాను మానవ హృదయములలో చెడును విత్తవలెనని యత్నించు చున్నాడు, మరియు సాతాను సహాయకులు దేవుని ప్రజల మధ్య నివసించుచుందురు.

**అన్వయింపు**

ఈ లోకములో దేవుని మరియు సాతాను ఇద్దరు శిష్యులు కలిసి జీవింతురు. కొన్నిసార్లు దేవుని సత్యము సాతాను యొక్క అబద్ధబోధతో కలిసిపోయివుండును. సత్యము మరియు అబద్ధ శిష్యులకు మధ్యవున్న వ్యత్యాసమును కలుగజేయుట కష్టమైయున్నది, గాని దేవుడు తీర్పునందు సత్యము నుండి అసత్యమును వేరుచేయుటకు ఆయన న్యాయాధిపతియై యున్నాడు. దుష్ట సాంగత్యము మానివేయుట మన ఇష్టము (1 కొరింథీ 15:33) మరియు దేవుని వాక్యము యొక్క సత్యమును మాత్రమే విశ్వసించునట్లు మనము చూచుకొనవలెను.

**ఆవగింజను గూర్చిన ఉపమానము**

"ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను - పరలోకరాజ్యము, ఒకడు తీసుకొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది. అది విత్తనములన్నిటిలో చిన్నదే గాని పెరిగినప్పుడు కూరమొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మల యందు నివసించునంత చెట్టగును" (మత్తయి 13:31-32).

**సారాంశము**

ఒక పౌండు (సుమారు 450 గ్రాములు) బరువు తూచుటకు 2,00,000 ఆవగింజలు కావల యును. అది తోట విత్తనములన్నిటిలో ఒక చిన్న విత్తనము అయినప్పటికి, 30 అడుగుల పొడవు (తొమ్మిది మీటర్ల కంటె యెక్కువ) గల పెద్దమొక్కగా యెదుగును. ఉపమానములోని ఆవచెట్టు అతిచిన్న విత్తనము నుండి వృద్ధిచెందెను మరియు పక్షులు కొమ్మలలో తమ గూళ్ళను నిర్మించుకొనునంత పెద్దగా యెదిగెను.

**అర్థవివరణ**

లేఖనములో, కొన్నిసార్లు చెట్లు మొక్కలు ఆత్మ సంబంధమైన లేదా లోక సంబంధమైన అధికారమునకు గురుతుగానున్నవి. దానియేలు భావము చెప్పిన నెబుకద్నెజరు కలలోని చెట్టు ప్రపంచ సంబంధమైన అధికారమునకు గురుతును ఒక ఉదాహణయైయున్నది. (దానియేలు 4:10-27) సాధారణంగా, మొక్కలు ప్రాణము పెరుగుదల, సంతానోత్పత్తి, మరియు శాశ్వత కాలనికి కూడా గురుతుగా వుండును. ఉదాహరణకు, ఏదెను తోటలోని (ఆది॥కా॥ 3:22 మరియు పరలోకములోని జీవ వృక్షము (ప్రకటన 22:2).

ఈ అవగింజ ఉపమానములో, పొలము మానవుల హృదయమైయున్నది. విత్తనము (మంచి విత్తనము) చెట్టును పోలివుండే ఒక పొడవైన పొదగా ఎదిగెను. దేవుని యొక్క విమోచన సందేశము మంచి హృదయములుగల వ్యక్తులలో వేళ్ళూనుకొనెను మరియు వృద్ధిచెందెను, క్రీస్తు శరీరములో వారిని చేర్చెను. కొమ్మల మీద కూర్చున్న ఆకాశపక్షులు దేవుని దూతలకు గురుతు కావచ్చును, వారు ఇతరులు వినునట్లు సుమధురమైన గీతమును (సువార్త) తీసుకొని వస్తారు.

**అన్వయింపు**

పౌలు ఈలాగు బోధించెను, దేవుని ప్రేమను ప్రతిరోజు తమ జీవితములలో కనుపరచుచున్న వారియొక్క హృదయములలో విత్తనమును నాటుటలో క్రైస్తవులు శ్రద్ధ కలిగి యున్నప్పుడు సువార్త సందేశము శ్రేష్ఠమైన ఫలితము నిచ్చును (1 కొరింథీ 3:6) "నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే". సువార్తను విని తమ హృదయములను దేవుని తట్టు త్రిప్పిన వారిలో పరిశుద్ధాత్మ పనిచేయును.

అతిచిన్న విత్తనము నుండి పెద్దమొక్క పెరుగుటను బాగుగా యెరిగిన వాస్తవమును ఉపయో గించుట ద్వారా, ప్రపంచమంతట సువార్తను వ్యాప్తిచేయుటను యేసు వివరించెను. ఆవగింజవలె, విశ్వాసుల హృదయములలో నాటబడిన సువార్త సందేశము ఆశ్చర్యకరమైన ఫలము ఫలించును, ఎందుచేతననగా నూతన విశ్వాసులు క్రీస్తునొద్దకు ఇతరులను తీసుకొనిరాగలరు. ఒక చెట్టు మరొక చెట్టును ఉత్పతిచేయగలదని అనేకులు ఊహింతురు. ఒక చెట్టు ఒక అడవిని ఉత్పత్తి చేయగలదని దేవుడు ఆలోచించును.

**పులిసిన పిండిని గూర్చిన ఉపమానము**

"ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను – పరలోకరాజ్యము, ఒక స్త్రీ తీసుకొనిపిండి అంతయు పులిసి పొంగువరకు మూడు కుంచముల పిండిలో దాచిపెట్టిన పుల్లని పిండిని పోలియున్నది" (మత్తయి 13:33).

**సారాంశము**

ఒక స్త్రీ పిండిని, నీటిని, నూనెను కలుపుటచే రొట్టెను తయారుచేయును. అప్పుడు ఆమె పిండి పొంగునట్లు మరియు మరింతగా ఉబ్బునట్లు కొద్దిగా పులిసిన పిండిని కలుపును. పులిసిన పిండి యొక్క రెండవ పని పిండికి బలమును చేకూర్చును.

**అర్ధవివరణ**

కనీసము రెండు అర్ధవివరణలు సాధ్యపడును. 1. పిండి మంచి విత్తనము నుండి వచ్చును, అది విశ్వసించువారందరిని రక్షించ శక్తి గల సువార్తకు గుర్తుగానున్నది (రోమా 1:16). నూనె (పరిశుద్ధాత్మ) మరియు నీరు (జీవితము) పిండితో కలిపి పిండి ముద్దగా తయారవును. పిండి ముద్దలోనికి కేవలము కొద్ది పులిసిన పిండిని కలిపినప్పుడు, పిండిముద్ద అంతటను పనిచేయును. విత్తువానిని గూర్చిన ఉపమానము ద్వారా ఒకే ఒక్క విత్తనము ఒక పెద్ద ధాన్యమును ఉత్పత్తి చేయునని మనము నేర్చుకొంటిమి. అదే విధముగా రక్షణకు సంబంధించిన దేవుని యొక్క చిన్నసందేశము ప్రపంచమంతట విస్తరించునని మరియు అధిక సంఖ్యలో శిష్యులను ఉత్తత్పి చేయునని పులిసిన పిండి వివరించుచున్నది.

2. ఈ ప్రపంచములో సాతాను కూడా పనిచేయుచున్నాడు. మరియు దేవుని వాక్యమును పాడు చేయుచున్నాడు. అబద్దము మరియు మోసము ద్వారా సత్యముతో కలసిపోయిన సాతాను యొక్క అబద్ధబోధగా పులిసిన పిండిని చూడగలము, యేసు ఈలాగుచెప్పెను." పరిసయ్యులు సద్దూకయ్యులు అను వారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడి" (మత్తయి 16:6).

సాతాను అబద్ధికుడును మరియు అబద్ధమునకు జనకుడు అని మనము గుర్తించుకొనవలెను. (యోహాను 8:44)

**అన్వయింపు**

మానవుల యొక్క ఆత్మల కొరకై సాతానుడు యుద్ధము చేయుచున్నాడు. ఆత్మీయ సత్యము నుండి ఆత్మీయ తప్పును వేరుచేయుట ప్రాముఖ్యమైయున్నది (1 యోహాను 4:6). దేవుని యొక్క సత్యము నిజమైన విశ్వాసులను జీవాహారమైన యేసు నొద్దకు నడిపించును. మరొక ప్రక్క, ముద్ద అంతటిని పులుపు పులియబెట్టినట్లుగా సాతాను యొక్క సందేశము వ్యక్తిగత విజయముల యందు గర్వమును కలుగజేయును. గర్వం స్వీయ ప్రాముఖ్యత మరియు ప్రసంగములలో ప్రతిధ్వనిస్తుంది. ఈ లోకములో దేవుని యొక్క మంచితనము మరియు సాతాను యొక్క దుష్టత్వము రెండును పనిచేయుచున్నవని మనము ఈ ఉపమానము ద్వారా గమనించగలము. ఏ యజమానిని మనము సేవింపవలెనో మనము ఎంచుకోవలెను (మత్తయి 6:24)

**అమూల్యమైన ముత్యమును గూర్చిన ఉపమానము**

“మరియు పరలోకరాజ్యము మంచి ముత్యములను కొనవెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగినదంతయు అమ్మిదానికొనును.”

**సారాంశము**

వర్తకుడు విలువైనవి బజారులో కొనవెదకును. అతడు నాసిరకం నాణ్యతగల వివిధ వస్తువులను చూచివాటిని విస్మరించును. అప్పుడు అతను చాలా విలువైన ముత్యమును కనుగొనెను మరియు దానిని కొనుటకు తన ఆస్తులన్నీ అమ్మివేసెను.

**అర్థ వివరణ**

(1) బజారులో అనేక ఇతర ముత్యములు లభించుచున్నవి, దేవుని రాజ్యము నుండి మన దృష్టిని మరల్చుటకు సాతాను చావుకైన మరియు లోకసంబంధమైన సరుకులు మనకు అందించునట్లు, (2) ముత్యము యేసుకు గురుతుగా నున్నది, ఆయన మన విమోచకుడు మరియు విలువైన స్నేహితుడు, మరియు ఆయనకు మన విలువైనవన్నియు అర్పించవలెను, (3) దాచబడిన ధననిధివున్న ఉపమానముతో కలిపి భూమి మీద నున్న ఎటువంటి వాటిన్నిటికంటె కూడా పరలోకరాజ్యము విలువైనదని మనకు ఈ ఉపమానము బోధించుచున్నది మరియు అది దేవుని వాక్యము పరిశోధించుట ద్వారా కనుగొనబడును.

**అన్వయింపు**

యేసుక్రీస్తు పరలోకరాజ్యమును బంగారము లేదా రత్నముతో పోల్చుట కంటే ముత్యముతో ఎందుకు పోల్చెను? బంగారమును ముడిపదార్థము నుండి కరిగించి స్వచ్ఛంగా మారడానికి శుద్ధి చేయవలెను మరియు అభరణములు పూర్తి అందము మరియు విలువైనవిగా తయారు చేయడానికి కత్తిరించి మెరుగుపెట్టవలెను. ముత్యము అనేది మానవునిచే తీర్చిదిద్దబడనక్కరలేని సహజమైన సంపద. అది కనుగొనబడినప్పుడు అందముగా మరియు విలువైనదిగా నుండును. ముత్యము యొక్క విలువను పెంచుటకు ఎలాంటి ప్రయత్నమైనా దాని యొక్క అందమును పాడుచేయును మరియు విలువను తగ్గించును. అదేవిధముగా పరలోకరాజ్యము మనకు

దేవుని యొక్క శ్రేష్టమైన మరియు విలువైన బహుమతియైయున్నది, అది మానవ ప్రయత్నములచే మెరుగుపరచేది కాదు. వందలాది క్రైస్తవ మతశాఖలు మరియు విభజించబడిన సంఘము పరలోక రాజ్యమును చెరుపుటైయున్నది, అది ఆత్మీయ నాశనమునకు దారితీయును.

**చేపలు పట్టువలను గూర్చిన ఉపమానము**

"పరలోక రాజ్యము సముద్రములో వేయబడి నానావిధములైన చేపలను పట్టిన వలను పోలియున్నది. అది నిండినప్పుడు దానిని దరికిలాగి, కూర్చుండి, మంచివాటిని గంపలలో చేర్చి చెడ్డవాటిని బయటపారవేయుదురు. అలాగే యుగసమాప్తి యందు జరుగును. దేవదూతలు వచ్చి నీతిమంతులలో నుండి దుష్టులను వేరుపరచి వీరిని అగ్ని గుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయును ఉండును" (మత్తయి 13:47-50).

**సారాంశము**

ఈ ఉపమానము వలతో చేపలను పట్టు కళను గూర్చి వివరించుచున్నది. ఎక్కడైతే చేపలు మేయునో అక్కడ పెద్ద వలన దించుతారు, మరియు చేపలను చుట్టు ముట్టి కొనలను ఒడ్డుకు చేర్చివుంచుదురు. అప్పుడు వలను ఒడ్డుకు లాగి, చేపలను పట్టుకొందురు. మంచి చేపలను భద్రము చేయబడి గంపలలో వేయబడును మరియు అనవసరమైన చేపలు పారవేయబడును.

**అర్థ వివరణ**

దేవుని అనుచరులు మరియు సాతాను అనుచరులు ఈ భూమిమీద కలిసి జీవిస్తున్నారు (1 యోహాను 3:10). వలలో పట్టుకొనబడిన రెండు రకములైన చేపలకు గురుతుగా వారు ఉన్నారు. సువార్తకు విధేయత చూపువారు మంచి చేపలకు గురుతుగావున్నారు, మరియు నిత్యజీవమునకు ఆయన మాత్రమే ఏకైక ఆధారమని యేసు నొద్దకు వత్తురు. సువార్తను తిరస్కరించు ప్రజలు చెడ్డ చేపలుగా తిరిస్కరించబడుదురు.

**అన్వయింపు**

ఈ ఉపమానము తీర్పును చూపించుచున్నది మరియు దేవుడు దీర్ఘశాంతముకలిగి యున్నాడని మనకు గుర్తుచేయుచున్నది. ఎవ్వరు నశించిపోకూడదని ఆయన కోరుచున్నాడు మరియు మారుమనస్సు పొందునట్లు అనేక అవకాశములను ఇచ్చుచున్నాడు (2 పేతురు 3:9). అనగా దీని అర్థము, క్రీస్తునొద్దకు మన పొరుగువారిని తీసుకొనివచ్చుటకు మనకు కూడా ఆయన అవకాశమిచ్చుచున్నాడు. తీర్పు దినమున దేవుని యెదుట సమస్త జనులు నిలబడినప్పుడు,

అప్పుడు మారుమనస్సు పొందుటకు సమయముమించి పోవును. గొఱ్ఱెలుగా లేదా మేకలుగా రెండు వరుసలలో దేవుని యెదుట వారు నిలువబడుదురు, ఇది కూడా మంచి చేప లేదా చెడ్డ చేప వంటి మరొక ఉదాహరణయై యున్నది (మత్తయి 25:31-33).

**ముగింపు**

“వీటన్నిటిని మీరు గ్రహించితిరా అని వారిని అడుగగా వారు గ్రహించితిమనిరి. ఆయన అందువలన పరలోకరాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతిశాస్త్రియు తన ధననిధిలో నుండి క్రొత్త పదార్థములను పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యజమానుని పోలియున్నాడని వారితో చెప్పెను.

యేసు ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత, ఆయన అక్కడ నుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి, సమాజమందిరములలో వారికి బోధించుచుండెను” (మత్తయి 13:51-53).

పరలోకరాజ్యమును మరియు నిత్యజీవమును గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో క్రైస్తవులు అర్థము చేసుకొనుట ఆవశ్యకమైయున్నది. మరణం తరువాత మనస్థితిని బయలుపరచు నియమములు మరియు జీవము కొరకైన మన అవసరతను బైబిలు కలిగియున్నది. మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చబడిన క్రియ ద్వారా లభించు జీవమును గురించి చెప్పు సువార్త కూడా బైబిలులోవున్నది. “పాత ధననిధి” మన మరణమును కోరే చట్టములై యున్నవి, అయితే “క్రొత్త ధననిధి” మేలుకొరకు మనలను విమోచించిన వానియొక్క సువార్తయై యున్నది. ఈ రెండు ధననిధులు, పాత మరియు క్రొత్త నిబంధనల యందలి బైబిలు వృత్తాంతములో మరింతగా అల్లుకుపోయివున్నవి.

*Adapted from Doug Olson*

# వెఱ్ఱివాడైన ధనవంతుని గూర్చిన ఉపమానము

(లూకా 12:16-21)

**ఉపమానము యొక్క నేపథ్యము**

వెఱ్ఱివాడైన ధనవంతుడు అనికూడా పిలువబడు, ధనవంతుడైన రైతును గూర్చిన ఉపమానమును మనము చదివినప్పుడు, ఈ ఉపమానమును యేసు బోధించుటకు ఏమి కారణమాయెనో కొన్ని సార్లు మనము విస్మరిస్తాము. అధ్యాయము 11 ముగింపులో, యేసు తన వాదములతో బంధించవలెనని కోరుకొనుచున్న పరిసయ్యులతో తీవ్రమైన చర్చలో వున్నాడు. అధ్యాయము 12 ప్రారంభములో, యేసు బోధను వినుటకు వేలాదిమంది ప్రజలు గుమిగూడినట్లు మనము చూస్తాము. మన ప్రభువు తన శిష్యులకు పరిసయ్యుల యొక్క వేషధారణను గూర్చి బోధించు అవకాశమును ఉపయోగించుకున్నాడు. ఆయన వారికి ఈలాగు చెప్పెను, ఇతరుల అభిప్రాయముల గురించి చింతించవద్దు మరియు వారిని తీర్పు తీర్చు అధికారము దేవునికి వున్నది. యేసును వారు మనుష్యుల యెదుట ఒప్పుకోవలెను అప్పుడు ఆయన దేవుని యొద్ద దేవదూతల యెదుట వారిని ఒప్పుకొనును. ఇతర పదములలో, యేసు తన యొక్క శ్రోతలు అన్ని విషయములపైగా ఆత్మీయ సంగతుల పట్ల శ్రద్ధ వహించవలెనని కోరుకొనుచున్నాడు.

యేసుముందు నిలబడివున్న గుంపులో మీరు కూడా ఉన్నారనియు మరియు దేవుని కుమారుని ఒక ప్రశ్న అడిగే అవకాశము కలదని ఊహించుకొనుము. ఆయనను మీరు ఏమి అడుగుతారు? మీరు వాతావరణమును గూర్చి మాట్లాడతారా! లేదా ఆయన ఇష్టమైన ప్రదేశమును గూర్చి అడుగుతార? అయితే నమోదుచేయబడిన జనసమూహము నుండి వచ్చు ప్రశ్న చాలా అల్పమైనది: “బోధకుడా, పిత్రార్జితములో నాకు పాలుపంచిపెట్టవలెనని నా సహోదరునితో చెప్పుము!! యేసుతో అనేక అంశములను గూర్చి మాట్లాడవచ్చును గాని ఈ వ్యక్తి ఆస్తిని గూర్చి మాట్లాడుటకు నిర్ణయించుకొనెను. అతని తండ్రి చనిపోయి యుండవచ్చును, అయితే అతడు ఎటువంటి బాధను వ్యక్తపరచలేదు. అతని కుటుంబము గొడవలతో విడిపోవుచున్నది, అయితే అతనికి బాధ్యత లేదు. యేసు జోక్యం చేసుకోవలెనని మరియు కోరుకొన్న డబ్బును పొందేలా చేయ్యాలని మాత్రమే అతను కోరుకొనుచున్నాడు.

నశించిన దానిని వెదకి రక్షించుట ఈ భూమిపై ఆయన యొక్క పనియైయున్నదని యేసు చెప్పెను (లూకా 19:10). కుటుంబ కలహములను పరిష్కరించుట ఆయన యొక్క పనికాదు. అనేకులు ఆయనను ఆహారము కొరకు వెంబడించుచున్నారని యేసు ఎరుగును, అయితే ఆయన వారికి జీవాహారము ఇవ్వనుద్దేశించెను (యోహాను 6:26-27). వచనము 15లో యేసు ఈలాగు చెప్పెను, “మీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి. ఒకని కలిమి విస్తరించుట దాని జీవమునకు మూలము కాదనెను.” అతని యొక్క ఆస్తిని అతనికి తిరిగి ఇచ్చునట్లు ఆయన సహాయము చేయనుద్దేశించెను. గొప్ప పంటను కోతకోసిన ధనవంతు డైన రైతును గూర్చి ఆయన ఉపమానములు చెప్పెను.

ఆ రైతు ఇతరులతో తన ఆస్తిని పంచుకొనవచ్చును గాని పెద్ద కొట్లలో దాచుకొన నిర్ణయించెను. సుఖముగా కొన్ని సంవత్సరములు బ్రతుకనుద్దేశించెను. ఆయన ఉపమానము నందు, ఆస్తిపాస్తులు మరియు సిరిసంపదకు గొప్ప విలువను ఇచ్చుట వెఱ్ఱితనమని యేసు చెప్పెను.

**ఉపమానము (12:16-21)**

“ఒక ధనవంతుని భూమి సమృద్ధిగా పండెను. అప్పుడతడు నా పంట సమకూర్చుకొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతునని తనలో తాను ఆలోచించుకొని నేనీలాగుచేతును. నా కొట్లు విప్పి, వాటి కంటే గొప్పవాటిని కట్టించి, అందులో నా ధాన్యమంతటిని, నా ఆస్తిని సమకూర్చుకొని, నా ప్రాణముతో – ప్రాణమా, అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు

సమకూర్చబడియున్నది. సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందు ననుకొనెను. అయితే దేవుడు – వెఱ్ఱివాడా, ఈ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు. నీవు సిద్ధపరిచినవి ఎవనివగునని అతనితో చెప్పెను. దేవుని యెడల ధనవంతుడు కాక తన కొరకే సమకూర్చుకొనువాడు. ఆలాగుననే యుండునని చెప్పెను" (లూకా 12:13-21).

ఇది ఒక స్పష్టమైన అర్థముతో తేలికైన సందేశమైయున్నది. వెఱ్ఱివాడైన ధనవంతుడు, అతడు సంపద కలిగియున్నాడు మరియు విజయము సాధించెను మరియు ఇక విశ్రమించవలెనని యున్నాడు. కాబట్టి వెఱ్ఱివాడు కాదు. అతడు స్వార్థపరుడై మరియు కృతజ్ఞతలేనివాడై యున్నాడు. అయితే అది అతనిని వెఱ్ఱివానిగా చేయలేదు. అతనికి అనేక ఆశీర్వాదములు వున్నప్పటికి, అతడు నిత్యత్వపు ప్రాముఖ్యతగల వివిధ సంగతులను మరచిపోయెను గనుకు అతడు వెఱ్ఱివాడై యున్నాడు. ఈ లోకములో భవిష్యత్తు జీవితము కొరకు తన సంమృద్ధియైన పంటను దాచుకొను హడావుడిలో, మరణము తరువాత తన జీవితము కొరకై ఎటువంటి ఏర్పాటు చేసుకొనలేదు. ఈ భూమిపై అతనికి అది చివరిరాత్రియని తెలియదు. ఈలాగు చెప్పుటచే యేసు ఈ కథను ముగించెను, "దేవుని యెడల ధనవంతుడు కాక తన కొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననే యుండునని చెప్పెను."

ఈ ఉపమానము చెప్పుటకు జనసమూహములో నుండి తన ప్రశ్నతో ప్రేరేపించిన వ్యక్తివలె, ధనవంతుడైన రైతు యొక్క సమస్య దురాశతో కూడినదైయున్నది. మరింత ప్రత్యేకముగా, అది ధనాపేక్షయైయున్నది. అతడు ఇతరులు ఏమియు కలిగియుండకూడదని కోరుకున్నట్లున్నాడు. అతడు తన స్వంత సంపదను కలిగియున్నాడు, గాని అతనికి కావలసిన దానికంటే ఎక్కువ కావాలనుకొంటున్నాడు. గొప్ప సంపద ఇవ్వబడిన ప్రజలు తమ కొరకు దానిని కూడబెట్టుకొన రాదు. దేవుని యొక్క సర్వసమృద్ధిని కృతజ్ఞతతో అనుభవించుట మరియు భవిష్యత్తు కొరకు దాచుకొనుట సముచితమైనదైనప్పటికి, ఈ వ్యక్తి కృతజ్ఞత లేనివారుగా వున్నాడు. వెఱ్ఱివాడైన ధనవంతుని గూర్చిన ఉపమానము ఆత్మసంబంధమైన బోధకు విలువైన సమాచారమైయున్నది, అది దేవునిపట్ల మరియు ఇతరులపట్ల మన పరిచర్య గూర్చిన మన ఆలోచనను నడిపించును. ధనవంతుడైన రైతు చేసిన ఆరు తప్పులను మనము పరిశీలించుదము అది ఈ ఉపమానము యొక్క అర్థమును మనము గ్రహించుటకు మనకు సహాయము చేయును.

**1. అతడు దేవునిని మరచిపోయెను**

ఎ. తన యొక్క సంపదను బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లించుట అతడు మరచిపోయెను.

ఈ లేఖనభాగమునందు, పదమూడు సార్లు "నా" మరియు "నాకు" అనే పదములు ఉపయోగించెను, అయితే తన యొక్క ఆస్థిని గూర్చి ఆలోచించునప్పుడు అతడు దేవునిని కనీసము ఒకసారైనను ప్రస్తావించలేదు. తను కలిగియున్నది ఇతరులతో పంచుకొనుటను గూర్చి కాని, పేదలకు ఇచ్చుటను గూర్చికాని, తన స్వజనులకు ఉపయోగించుటను గూర్చి గాని అతడు మాట్లాడలేదు. డబ్బును కలిగియుండుట గొప్ప బహుమానముగా సరిపోతుందని అతడు భావించెను. అయితే, ఆ రాత్రే అతడు చనిపోవుచున్నాడు, అతని ఆస్థి అతనికి యే ఉ పయోగములేదు. అట్లు చేయుటకు బదులుగా దేవునితో అతనికి గల సంబంధమును గూర్చి ఆలోచించవలసి యుండెను.

తన భవిష్యత్తు సౌకర్యము కొరకు పెద్దకొట్లను నిర్మించాలనే తొందరలో, ధనవంతుడైన రైతు తన సంపద యొక్క మూలమును మరచిపోవును. అతడు తనంతటతానుగా ధనవంతుడు కాలేదు. దేవుని యొక్క చిత్త ప్రకారము మునుపటి పంట నుండి నాటబడిన విత్తనము వచ్చెను (ఆది.కా. 1:29). దేవుడు తన పంటను పండించుటకు సూర్యరశ్మిని మరియు వర్షమును పంపెను (మత్తయి 5:45). వెఱ్ఱివాడైన అత్యాశగల రైతు, సరియైన కానిచోటు సంపదను మరియు సంతృప్తిని కోరుకొనుచున్నాడు. అతని యొక్క యజమాని శిరి, అందునుబట్టి దేవుడు కాదు (మత్తయి 6:24). అతను యేసు యొక్క సలహాను పాఠించవలెను: "నీతికొరకు ఆకలి దప్పులుగలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు" (మత్తయి 5:6).

**బి. అతని యొక్క ప్రణాళికల యందు దేవునిని చేర్చుట మర్చిపోయెను**

రైతు తనభవిష్యత్తు కొరకు ప్రణాళిక వేసుకొనుచున్నప్పుడు అనేక తప్పిదములు చేసెను, గాని రెండుతప్పులు అతి ప్రాముఖ్యమైనవైయన్నవి : తన ముందర సుదీర్ఘమైన జీవితం వుందని ఊహించుకొనెను, మరియు దేవుని చేర్చుకొనని భవిష్యత్తు ప్రణాళిక చేసుకొనెను.

దేవుని ప్రస్తావన లేకుండా దేవుని ఆశీర్వాదములను ఉపయోగించుకోవాలని ప్రణాళికలు వేయడం అవివేకము మరియు అహంకారం అని మరచిపోయాడు. మన జీవితంలోని విజయములకు మనమే కారణమని మనం నమ్మినప్పుడు మనము స్వార్థపరులము మరియు స్వనీతిమం తులముగా అవుదము. "దేవుని యెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననే యుండుననిచెప్పెను" (21 వచనము)

**సి. దేవుని రాజ్యమును వెదకుట మరచిపోయెను**

గొప్ప జనసముహముతో ఈ ఉపమానమును మాట్లాడిన తరువాత, యేసు తన సందేశము యొక్క లోతైన అర్థమును తన శిష్యులతో మాట్లాడెను. దేవుని రాజ్యమును వారు వెదకినట్లయితే, వారికి కావలసిన భౌతిక మరియు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములు రెండింటిని దేవుడు ఇచ్చును (12:30-31). దేవుడు సమస్తము యెరిగిన తండ్రియై యున్నాడు, మనకు యేది అవసరమో ఆయన యెరుగును (12:30), మరియు వాటిని అందించడము ఆయన యొక్క సంతోషముతో కూడిన మంచితనమైయున్నది (12:32). శిష్యత్వము విశ్వాసమునకు సంబంధించిన అంశమైయున్నది ఆయన ఆశీర్వాదములు ఎక్కడ నుండి ఇచ్చునో మనము చూడకపోయినను, అర్థకాకపోయినను, ఈ జీవితములో మనకు కావలసిన వాటినన్నిటికిని దేవుడు మనకు అందించును దేవుని యొక్క పని అనుగ్రహించుట, మనము మొదట ఆయన నీతిని రాజ్యమును నమ్మవలెను మరియు వెదుకవలెను (Kercheville, bigger-barns).

**2. అతడు ఇతరులను మరచిపోయెను**

**ఎ. ధనవంతుడు ఇతరులు సహాయము చేసిరని అతడు మరచిపోయెను**

అతనిపొలములో పనివారు విత్తనములను నాటిరి, వారు నేలను సాగుచేసిరి మరియు పంటను పండించిరి. మరికొందరు గాదులు నిర్మించారు. వాస్తవానికి, ధనవంతుడైన రైతు తన పంట పండుటలో అతికొద్ది పాత్రను మాత్రమే పోషించాడు, అయినప్పటికి అతను ఎవ్వరికి కృతజ్ఞతలు లేదా ప్రయోజనము చేకూర్చకుండ తనను తాను ధనవంతుడుగా చేసుకోవాలని అనుకొంటున్నాడు.

**బి. అతని ఆశీర్వాదములు పంచుకొనుట మరచిపోయెను**

ధనవంతుడైన రైతు దేవుని గూర్చి ప్రస్తావించడం మాత్రమేకాదు, అతని ఆశీర్వాదములను ఇతర ప్రజలకు ఉపయోగించుటను గూర్చి ఆలోచించలేదు. సహజముగానే, అతను తనకోసం తగినదానికంటే ఎక్కువనే కలిగియున్నాడు. కాబట్టి తన సంపదలో కొంత భాగమును ఇతరులకు ఎందుకు ఇవ్వకూడదు? ఎందుకంటె అతడు వెర్రివాడు అతని సమృద్ధి యొక్క సమస్యకు పరిష్కారము పెద్ద కొట్లను నిర్మించడము, అప్పుడు సంపదనంత తనకోసము దాచుకోవడము. క్రైస్తవ పనివానికి, సంపద అవసరతలో వున్నవారికి సహాయము చేయుట ఉద్దేశ్యమై యున్నది (ఎఫెసీ 4:28). ధనవంతుడైన రైతు అనేక మంది ప్రజలకు సహాయము చేసే వనరులను మరియు అవకాశములను కలిగియున్నాడు, గాని అతని సంపాదనంతటిని తన స్వంతమునకు మరియు సంతోషమునకు దాచుకొనుటకు నిర్ణయించుకొనెను.

**3. లోకసంబంధులకు ఎన్నడు తృప్తివుండదు అని మరచిపోయాడు**

ప్రపంచములోనే ధనవంతుడైన, జాన్.డి. రాక్‌ఫెల్లర్‌ను ఈలాగు అడిగిరి, ఎంత డబ్బు సరిపోతుంది? అతని ఈలాగు జవాబిచ్చెను, "నాకున్న దాని కంటే ఎక్కువ." అనేక మంది ప్రజలకు ఎన్నడు సరిపడు సంపద వుండదు. ధనాపేక్ష పరుడు తన పొరుగువాని భూమి కావాలనుకొంటాడు అని మనము చెప్పవచ్చును. అతనికి పొరుగువాని భూమి లభించిన తరువాత, అతనికి మరికొంతమంది క్రొత్త పొరుగువారిని కలిగియుండును. అప్పుడు అతడు వారి భూమి కూడా కావాలని అనుకొనును. అతడు చివరగా ఈ ప్రపంచములోని భూమి అంతటిని పొందిన తరువాత, చంద్రుడు లేదా మార్సు (అంగాకరగ్రహం) పై భూమి కావాలని కొనును. కొందరు

తమకు కలిగియున్న దానితో ఎన్నడు సంతృప్తిచెందరు. వారు ఎన్నడు ఈలాగు చెప్పరు, "నాకు చివరకు సరిపోయింది."

**4. భౌతిక సంబంధమైన ఆస్తిపాస్తులు శాశ్వతము కాదు అని అతడు మరచిపోయెను**

"ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" (15 వచనం) అశాశ్వతమైన లోకములో మనము నివసించుచున్నామని యేసు తన శిష్యులకు మరియు మనకు బోధించు చున్నాడు. మన ప్రస్తుత రోజులలో, ధృవపు మంచు కరుగుచున్నది, అడవులు అంతరించి పోవుచున్నవి, మరియు సముద్రములు మరియు గాలి కాలుష్యమైపోవుచున్నవి. మనము నివసించుచున్న భూమిలయమై పోవుటకు సిద్ధముగా నున్నది (2 పేతురు 3:10–12). ఈలాగు జరుగునప్పటికిని, మనము "శాశ్వతమైన" ఇండ్లు నివసించుటకు కట్టుకొనుచున్నాము మరియు దాచుకొనుటకు "శాశ్వతమైన" గాదులను కట్టుకొనుచున్నాము. అనేక మందికి "శాశ్వతమైన" అనగా "మనము నివసించునంతకాలము" అని అర్థము.

భౌతికమైనదేదియు శాశ్వతము కాదు. మనము కూడబెట్టు సంపద అంతయు క్షయమైపోవును (మత్తయి 6:19–21). దొంగలు వాటిని దొంగిలిదురు, లేదా తుప్పు పట్టును, క్షీణించిపోవును. ఆర్థిక వ్యవస్థలు దివాళాతీయును, మరియు పంటలు పండకపోవును. కంప్యూటర్లు కార్లు, మరియు యంత్రములు పనిచేయకపోవును లేదా అంతరించిపోవును. మనము సొంతముగా కలిగియున్నవన్నియు ఒకరోజు పాతవి మరియు పనికిరానివి అయిపోవును, అట్లు అగుటకు ముందు, అవి పాతపద్ధతైపోవును. ఎందుకు శాశ్వతము కాని వాటి మీద మనము ధనమును వెచ్చించు చున్నామని యేసు మనలను అడుగుచున్నాడు. ఒక్క తుఫాను వెఱ్ఱివాడైన ధనవంతుని యొక్క ధాన్యాగాధులన్నిటిని ఒక్క నిమిషములోపే నాశనము చేయగలదు.

**5. నిజమైన ఆనందమునకు మూలమును అతడు మరచిపోయెను**

వెఱ్ఱివాడైన ధనవంతుడు ఎక్కువ సంపాధించినందుకు ఉత్సాహంగా మరియు సంతోషముగా వున్నాడు, గాని పెద్ద పెద్ద గాదులు తనకు సురక్షితమైన విశ్రాంత జీవితమును అందించునను ఆలోచనతో తనను తాను మోసం చేసుకుంటున్నాడు. అతను ఇంకా ఎక్కువకాలం జీవించి వుంటే, ఆస్తిపెరగడం వలన మనశ్శాంతి లేదా సంతోషము పెరగదని అతను కనుగొనెను. ఈ విషయాన్ని ఋజువుచేసే దయానీయమైన స్థితిలో వున్న కోటీశ్వరులతో ప్రపంచము నిండి యున్నది. నిజమైన ఆనందమునకు మూలము ఇవి అని విశ్వాసులు అర్థము చేసుకొందురు :

- దేవునియందలి విశ్వాసము మరియు నమ్మకము
- వ్యక్తిగతమైన నీతి మరియు పరిశుద్ధత
- దాతృత్వము
- నిత్యజీవమును గూర్చిన నిరీక్షణ

ఈ సంగతులను ధనము అందించగలదు గాని కొనలేము, మరియు ధనవంతుడైన వెఱ్ఱివాడు ఈ సంగతి మరచిపోయెను. అనేక ఆస్థిపాస్తులను కలిగి యుండుట ధనవంతునిగా చేయునని అతడు అనుకొనెను. అతడు జీవించివుంటే, అతడు మరింత ఒత్తిడిని, మరింత ఆందోళనను, మరియు ఈ లోకముతో మరింత సంబంధమును పెంచుకొనే అవకాశము వున్నది, ఎందుచేత ననగా ఎంత ఎక్కువ లోకమునైతే అతడు సంపాదిస్తాడో, అంత ఎక్కువగా లోకము అతనిని స్వాధీనము చేసుకుంటుంది.

జీవితము అనగా భౌతిక సంబంధమైన ఆస్తిపాస్తులను సంపాదించి మరియు సంతోషిం చడము కాదు. జీవితము అనగా దేవుని యెరుగుట, ప్రేమించుట, మరియు సేవించుటైయున్నది. జీవితము అనగా ఇతరులను ప్రేమించుట మరియు ఇతరుల నుండి ప్రేమను అనుభవించుట కూడానై యున్నది. ఇతడు దేవుని నుండి తనను తాను వేరుచేయుట తన ఆస్తియొక్క ఉద్దేశ్యము కాదని వెఱ్ఱివాడైన ధనవంతుడు మరచిపోయెను. ఎవడైతే జీవితంతో దురదృష్టవం తులువున్నారో వారికి సహాయము చేయుటకు అతని ఆస్తి ఉద్దేశించుటైయున్నది.

యేసు సమస్తమును మనకు ఇచ్చెను. మనము కలిగియున్నదానితో తృప్తి కలిగియుందము మరియు ప్రతి అవసరతను సరిపోవుదేవుని కృపను బట్టి సంతోషించుదము. ఈ స్వభావమే నిజమైన ఆనందమునకు మరియు నిజమైన సంపదకు మూలమైయున్నది.

**6. మరణమును గూర్చి అతడు మరచిపోయెను**

రైతు తన సమయాన్ని, ఆలోచనలను, కృషిని మరియు శక్తిని భూమిపై తన భవిష్యత్తు జీవితం కోసం వెచ్చించెను, అయితే రేపు అనేది ఎవ్వరికి వాగ్దానము చేయబడలేదు. 15,20 లేదా 30 సం॥ల వయస్సులో మరణించిన వారి యొక్క సమాధికార్యక్రమములకు అనేకమంది హాజరవుతారు, అయినప్పటికి మేము 100 సంవత్సరములు బ్రతుకుతామని అనుకొందురు. ఈ ఆలోచన అవాస్తవము మాత్రమేకాదు గాని వెఱ్ఱితనమైయున్నది.

ఈ ఉపమానములోని మానవునికి దేవుడు ఈలాగు చెప్పెను, "నీవు సిద్ధపరచినవి ఎవనివగును" (20 వచనం). అతని ఆస్థి ఇతరులకు విడచిపెట్టబడును, వారు దానిని సంపాదించలేరు మరియు దానిని సంపాధించలేరు మరియు దానిని అభినందించరు. అతని యొక్క విశ్రాంతి సిద్ధము చేసుకొనుచుండగా, అతని యొక్క మరణము తరువాత అతనికి లేదా అతని అస్థికి సంభవింపబోవుదానిని గూర్చి అతడు ఎటువంటి సిద్ధపాటు చేసుకొనలేదు.

"సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమైయున్నది. మన మీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలో నుండి ఏమియు తీసికొని పోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమై యుండి వాటితో తృప్తిపొందియుందము. ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలలోన, ఉరిలోను, అవివేక యుక్తములను హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తాము పొడుచుకొనిరి" (1 తిమోతి 6:6-10).

ఏదో ఒకరోజు మనము చనిపోతామని మరచిపోకుండ జీవితమును ఎల్లప్పుడు బ్రతుకుచుండ వలెను మరియు అత్యంత ప్రాముఖ్యముగా, మనము తీర్పు తీర్చబడుదుమని మనము గుర్తించు కొనవలెను. దేవుడు మనలను ఎట్లు తీర్పు తీర్చునో అని మనము కొన్నిసార్లు ఆందోళన చెందుతూ వుంటాము. నేను అబద్ధమాడితినా, మోసం చేసితినా, లేదా దొంగిలితినా? దేవుడు మనకు ఇచ్చిన ఆశీర్వాదములు మరియు సామర్థ్యములను బట్టి తీర్పుతీర్చునని మనము అరుదుగా ఆలోచిస్తాము. ఆయనను సేవించుటకు అనుమతించిన మన ఆరోగ్యము సంగతేమిటి? మన విద్యను దేవుని మహిమ కొరకు వినియోగించుచున్నామా? దేవుని రాజ్యమును విస్తరింప జేయుటకు మన స్వాతంత్ర్యమును మనము వినియోగించుకొంటున్నామా? బంగారము మరియు వెండి కంటె ఎంతో ఎక్కువైన భాగ్యములను దేవుడు మనకు ఇచ్చెను. ఈ దీవెనలతో మనము యేమిచేయుచున్నాము?

**ముగింపు**

సంపద మనలను విధిగా ఆత్మీయ ప్రమాదములో మనలను పడవేయదు. నిస్వార్థముగా అనేకమంది ధనవంతులు దేవునిని సేవించిరి. అయితే, వెఱ్ఱివాడైన ధనవంతుడుగా వుండుట ప్రమాదకరమై యున్నది.

- దేవుని యొక్క నిధిలో నుండి మనము పొందుకొనిన దీవెనలన్నిటితో ఆయనను సేవించుదము
- మన యొక్క దీవెనలను మరియు తలాంతులను జీవితములో దురదృష్టవంతులకు సేవ చేయుటకు వినియోగించుదము.
- మనము పొందిన శాంతి మరియు ఆనందము ఆత్మీయ ఆశీర్వాదములకు కృతజ్ఞతతో వుండవలెను మరియు ఇతరులతో వాటిని పంచుకొనవలెను.

*Adapted from Mike Mazzalongo*

# పరిసయ్యుడు మరియు సుంకరి యొక్క ఉపమానం

## (లూకా 18:9-14)

**ఉపోద్ఘాతము**

లూకా సువార్తలోని ప్రధాన సారాంశము దేవుని రాజ్యము. రాజ్యమే సువార్తయైయున్నది. (4:43). ఇది బీదలను ఆహ్వానిస్తుంది (6:20); దానికి బిడ్డలవంటి విశ్వాసం అవసరం (18:17); మరియు అది సమర్పణ మరియు పట్టుదలని కోరుతుంది (9:62). లూకా దేవుని రాజ్యంలో పౌరుల పాత్రను వివరించును మరియు రాజ్యం నిర్మించబడిన యేసు గురించి చెప్పును. (మత్తయి 16:18; 1 కొరింథీ 3:11).

పాపుల పట్ల యేసుకు మనస్సు ఉందని లూకా మనకు చూపిస్తున్నాడు. అన్నింటికంటే, వారు రక్షించడానికి వచ్చిన వారు. యూద సమాజంలో తృణీకరించబడిన, నిర్లక్ష్యం చేయబడిన మరియు బహిష్కరించబడినవారు తరచుగా యేసు యొక్క ప్రశంస, జాలి లేదా ప్రేమకు సంబంధించిన ప్రజలైయున్నారు. ఆయన సమరయుడైన లేవీ మరియు జక్కయ్యల ఇళ్లను సందర్శించెను (5:27–32; 19:1–10). శతాధిపతి (7:1–10) మరియు ఒక విధవరాలి (21:1–4) విశ్వాసాన్ని చూసి ఆయన ఆశ్చర్యపోయెను. ఆయన పాపాత్మురాలు మరియు పశ్చాత్తాప పడే స్త్రీ (7:36–50) తన పాదములను తడుపుటను మరియు ఒక సమరయుడిని మంచి పొరుగువాడు అని పిలిచెను (10:25–37).

**I. రెండు పరస్పర విరుద్ధములు**

ప్రభువు బోధలో ఎక్కువ భాగం యూదుల నైతిక మరియు మతపరమైన వాటికి పరస్పరము పూర్తి దూరములలో ఉన్న వ్యక్తులకు నిర్దేశించబడింది. ఆయన రాజ్య పౌరుల పాత్రను ఉదాహరించిన వ్యక్తుల కోసం తన అత్యున్నత ప్రశంసలలో కొంత భాగాన్ని కేటాయించాడు, అయితే ఆయన అయిష్టత మరియు కోపం యూద సమాజంలోని శక్తిమంతులు, గర్విష్ఠులు, అహంకారి మరియు స్వనీతిమంతుల వైపు మళ్ళించబడెను (మత్తయి 23:1–36). వారు తృణీకరించిన పేద మరియు సామాన్య ప్రజల ప్రశంసలకు మరియు గౌరవానికి అర్హులని భావించే వ్యక్తులు. ఆస్తి మరియు ఉన్నత సాంఘిక హోదా దేవుని కుడివైపున స్థానానికి హామీ ఇవ్వలేదని యేసు స్పష్టం చేసెను, అయితే విధేయత గల సేవకులు ఎల్లప్పుడూ దేవుని హృదయంలోనికి ఆహ్వానించబడతారు. మనం ఇప్పుడు పరిశీలించబోయే ఉపమానంలో, యేసు ఈ వర్గాలలోని ప్రతి వ్యక్తిని ఉద్దేశించి చెప్పెను.

తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను. ప్రార్థనచేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్ను లెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచుదేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను (లూకా 18:9–14).

## II. ఇద్దరు వ్యక్తులు

ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యత్యాసం అద్భుతమైనది. యూదు ప్రజల దృష్టిలో, ఒక పరిసయ్యుడు నీతి మరియు జ్ఞానమునకు నమూనా మరియు దేవునిచే మెచ్చిన నైతికంగా నిజాయితీగల వ్యక్తిగా చెప్పబడును. మరోవైపు సుంకరి పాపికి పర్యాయపదం (లూకా 5:30). ఈ వృత్తి యూదు సమాజంలో నీచమైన మరియు అనైతికమైనదంతా సూచిస్తుంది. మరికొన్ని వివరాలు ఈ వ్యత్యాసాన్ని వివరిస్తాయి.

**పరిసయ్యుడు (లూకా 18:9)**

ఈ ఉపమానం లూకా 15లోని తప్పిపోయిన కుమారుని ఉపమానానికి అనేక విధాలుగా సారూప్యత కలిగి యుండును. రెండు ఉపమానాలు తమను తాము యూద మత సమాజంలోని ఉన్నత వర్గంగా భావించే స్వనీతిమంతులైన పరిసయ్యులకు ఉద్దేశించబడెను. 15వ అధ్యాయంలో నమోదు చేయబడిన ఉపమానాలను లూకా ఎలా పరిచయం చేస్తున్నాడో గమనించండి. “ఒకప్పుడు సమస్తమైన సుంకరులను పాపులను ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా, పరిసయ్యులు శాస్త్రులును అది చూచి – ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడా భోజనము చేయుచున్నాడని చాలా సణుగుకొనిరి”.

చాలామంది బోధకులు మరియు సువార్తికులు ప్రజలు ఏమి వినాలనుకుంటున్నారో చెబుతారు, కానీ యేసు ప్రజలు ఏది వినుట అవసరమైయున్నదో దానిని చెప్పును. ఆయన బోధించిన ఆత్మీయ స్థితికి అనుగుణంగా ఆయన కఠినంగా లేదా ప్రేమగలవాడు మరియు క్షమించగలడు లేదా ఖండించగలడు. ఈ సందర్భంలో, అతను వారి గర్వం మరియు స్వనీతి కోసం ప్రాకులాడు పరిసయ్యులతో వ్యవహరించెను. యేసు ఇక్కడ మాట్లాడుతున్న వ్యక్తులు పరిసయ్యుల మేలు కోసం మాత్రమే కాకుండా, ఇతరులకు పాఠ్యాంశంగా పరిగణించాల్సిన రెండు లోపాలు ఉన్నాయి.

మొదటిగా, వారికి తమ నీతిపై పూర్తి నమ్మకమున్నది. నిత్యజీవాన్ని ఎలా పొందాలి అని యేసును అడిగిన యువకుడిలా (మార్కు 10:17-27), వారు తమ ఆత్మీయ విజయాల యొక్క సుదీర్ఘ జాబితాను కలిగి ఉన్నారు మరియు వారి ఆదర్శప్రాయమైన పరిశుద్ధత కారణంగా పరలోకంలో స్థానం సంపాదించారని భావించుచున్నారు. దాదాపు అందరూ స్వనీతి కలిగి యుండి అన్ని యుగాలలో ఒకేరకమైన వైఖరిని కలిగియున్నారు.

యేసు ప్రస్తావించిన రెండవ ఆందోళన పరిసయ్యులు ఇతరులను తీర్పు తీర్చు వైఖరి. వారు తమ సమాజంలోని అన్ని ఇతర విభాగాలను సామాజికముగాను మరియు మతపరముగాను తక్కువని తీర్పు తీర్చుదురు.

వారి యొక్క స్వనీతి కారణంగా వారు వేశ్యలు, సుంకరులు, సమరయులు మరియు అన్యులు వంటి ఇతరులను రక్షణలేని వారిగా తృణీకరించి, తిరస్కరించారు.

దీనికి విరుద్ధంగా, వారు తమను తాము నీతికి  తిరుగులేని బంగారు ప్రమాణికంగా తమ్మును భావించారు. “నీతిమంతుడైన దేవుని సేవకుడు ఏలాగు వుండునో తెలుసుకోవాలని అనుకుంటున్నారా?” ఈలాగు చెప్పుటచే పౌలు ఇటువంటి వైఖరిని ఖండించెను, “మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే .... మనలను రక్షించెను” (తీతు 3:5). ఇటువంటి వేషధారణ గూర్చి పాత నిబంధన ఎప్పుడో హెచ్చరించెను, “ మా దాపునకు  రావద్దు, ఎడముగా ఉండుము, నీ కంటే మేము పరిశుద్దులమని చెప్పుదురు” (యెషయా 65:5). అలాంటి వారు తమ పరిపూర్ణత మెరుగుపరచబడదని నమ్ముతారు, అందుచేత ఇతరులు వారిని ఎందుకు మెచ్చుకోకూడదు మరియు అనుకరించకూడదు?

**సుంకరి (లూకా 18:13)**

ఏది సుంకరిని ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా చేసెను? అనైతికంగా కనిపించే వ్యక్తిని పరిసయ్యుడి కంటే పరలోక రాజ్యమునకు ఎక్కువ యోగ్యుడైన వ్యక్తిగా యేసు ఎందుకు సమర్ధించెను? ముఖ్యముగా, సుంకరుని విధేయత యేసును ఆకట్టుకున్నది. ఆ వ్యక్తి దేవాలయములోనికి ప్రవేశించలేదు కావున, అతను దేవునికి చేరుకోవడానికి తన అనర్హతను గుర్తించినందున అతను కొంత దూరంలో నిలుచున్నాడు. అతను దేవుడు నివసించే ఆకాశం వైపు తన కళ్ళు ఎత్తలేదు, కానీ సిగ్గుతో నేలవైపు చూస్తున్నాడు. ఇంకను, అతను తన రొమ్ము కొట్టుకొంటున్నాడు, ఇది తీవ్ర దుఃఖం మరియు పశ్చాత్తాపానికి సంకేతమైయున్నది. తాను దేవుని సన్నిధిలో ఉండడానికి తగని పాపిని అని ఒప్పుకున్నాడు. దేవుడు విధేయతచూపువారిని గౌరవిస్తాడని (యాకోబు 4:8–10) మరియు విరిగిన మరియు పశ్చాత్తాపపడిన హృదయాన్ని కోరుకుంటున్నాడని (కీర్తన 51:17) లేఖనాలు తరచుగా మనకు బోధిస్తున్నాయి. తన స్థానం, నిలుచున్న తీరు మరియు వైఖరి ద్వారా, సుంకరి తన పూర్తి విధేయతను చూపించెను.

**III. రెండు ప్రార్థనలు (లూకా 18:11-13)**

మనం ఎవరి నామమున ప్రార్థిస్తున్నామో యేసు ఈ ఉపమానం చెబుతున్నాడని గుర్తుంచుకొనుము. ముఖ్యంగా మనం ప్రార్థిస్తున్నప్పుడు మనల్ని మనం పరీక్షించుకోవాలని ఆయన కోరుకుంటున్నాడు. ప్రార్థన అనేది దేవునితో మనకు ఉన్న అత్యంత సన్నిహిత సంబంధం, ఇది పూర్తి యదార్థతను మరియు మన ఆత్మీయ విజయాలు మరియు వైఫల్యాలను వాస్తవికంగా అంచనా వేయడానికి పిలుపునిచ్చే సమయమైయున్నది. మన ప్రస్తుత స్థాయి పవిత్రత గురించి దేవునికి తెలియజేయవలసిన అవసరం లేదని మనం తెలుసుకోవడం చాలా ముఖ్యమైయున్నది. ఆయనకు మన గురించి ఇప్పటికే తెలుసు, అది మన గురించి మనకు తెలిసిన దానికంటే చాలా  ఎక్కువైయున్నది.

**పరిసయ్యుని ప్రార్థన**

యేసు పరిసయ్యుడిని తన స్వనీతి భావనతో నిమగ్నమై మరియు అహంకార గర్వంతో నిండిన వ్యక్తిగా చూపించెను. అతడు  ప్రార్థన చేసినప్పుడు, అతడు ఇతర ఆరాధకుల నుండి వేరుగా ఉన్నాడు, బహుశా వారిచే గుర్తించబడుటకు మరియు వారి నుండి తనను తాను వేరు

చేయు వారి నుండి తనను తాను వేరు చేయటకు  అతని ప్రార్థన, దేవునికి కాకుండా తనకు తానుగా  యేర్పరచుకొనెను, వాస్తవానికి దేవుని మరియు అతని తోటి పరిసయ్యులను ఆకట్టుకోవడానికి ఉద్దేశించిన అతని విజయాల జాబితాయైయున్నది.

అతను తన స్వనీతి లక్షణాన్ని దేవునికి తెలియజేసేటప్పుడు అతను సుంకరి వైపు చూస్తున్నాడు. పెద్ద స్వరంతో మాట్లాడుతూ, అతను తన గొప్ప కార్యముల జాబితాను చెప్పుచున్నాడు. అతను ఉపవాసం మరియు దశమభాగాలు మరియు వ్యభిచారం మరియు దొంగతనం వంటి ఏదైనా నేరపూరిత చర్యను అసహ్యించుకుంటాడు. అతను తృణీకరించబడిన సుంకరి కంటే అన్ని విధాలుగా ఉన్నతుడైయున్నాడు. పరిసయ్యుని ప్రార్థన అతని స్వనీతిని ప్రతిబింబిస్తుంది, అయితే అతని యొక్క వ్యక్తిత్వం అతనిని నిజమైన స్వభావాన్ని వెల్లడిస్తున్నది.

(1) అతను గర్వముగా వున్నాడు, అతను పాపం చేయలేదని అందువల్ల క్షమాపణ అవసరం లేదని  అనుకుంటున్నాడు.

(2) అతను నీతిమంతుడిగా తనను తాను చెప్పుకొనుటకు గర్వంగా ఉన్నాడు.

(3) అతను స్వార్థపరుడు, అతను ఇతరులను తన కంటే తక్కువని ప్రకటించడానికి మాత్రమే వారిని ప్రస్తావిస్తున్నాడు.

(4) అతను దయలేనివాడు, ఎందుకంటే అతను నిజంగా ఇవ్వడం లేదు, కానీ అతను పొందిన దానిలో కొంత భాగాన్ని మాత్రమే తిరిగి ఇస్తున్నాడు.

(5) అతను తన స్వఘనతను ఎక్కువగా నమ్మినందున అతను అతి విశ్వాసంతో ఉన్నాడు.

**సుంకరి ప్రార్థన**

సుంకరి ప్రార్థనలో మనం ఎంతో పూర్తి వైరుధ్యాన్ని చూస్తాము. అతని యొక్క ప్రార్థన కేవలం ఏడు పదాలను కలిగి ఉంటుంది, కానీ క్రీస్తు అతనిని ప్రశంసించెను. అతను "ఆత్మవిషయమై దీనుడు" అనే వ్యక్తికి ఒక ఉదాహరణ (మత్తయి 5:3). తన మంచి లక్షణాల గురించి గొప్పగా చెప్పుకునే బదులు, అతను తనను తాను "పాపి" అని ముద్రవేసుకొంటున్నాడు (18:13; రోమా 3:23). అతను దేవుని కోసం తన అవసరాన్ని ఒప్పుకుంటున్నాడు మరియు దేవుని దయ కోసం వేడుకుంటున్నాడు (18:13). ఉపమానము చెప్పిన తరువాత సుంకరి అంగీకరించబడెనని యేసు చెప్పెను గాని పరిసయ్యుడు అంగీకరించబడలేదు (18:14).

సుంకరి తన ప్రార్థనలో ప్రశంసనీయమైన సద్గుణాల జాబితాను మరియు స్పష్టమైయున్న పవిత్ర కార్యముల పట్టికను తీసుకొనిరాలేదు. అతను తన ఆత్మీయ లోపములను బలహీనమైన సాకులతో  సమర్థించుకోలేదు.

అతను దేవునితో ఇలా చెప్పలేదు, "నేను నీ ఆజ్ఞలన్నింటినీ పాటించలేదని నాకు తెలుసు, కానీ నేను నా భార్య మరియు పిల్లలను ప్రేమిస్తున్నాను. నేను మంచి పొరుగువాడిని మరియు జీవనోపాధి కోసం కష్టపడుతున్నాను. నేను దైవభక్తిని కలిగి ఉండాలనుకుంటున్నాను, కానీ నా ఉద్యోగం నన్ను చెడు సహవాసంలో ఉంచుతున్నది. నేను తరచుగా ఆలయానికి రావాలను కుంటున్నాను, కాని పరిసయ్యులు నన్ను ఆటంకపరచుచున్నారు. అతను ఈలాగు కూడా చెప్పలేదు, "దేవా, అక్కడ ఉన్న ఆ గర్విష్టుడైన పరిసయ్యుడి కంటే నా హృదయం చాలా నిజాయితీగా ఉందని నాకు బాగా తెలుసు, కాబట్టి దయచేసి నాకు విరామం ఇవ్వండి!" అట్లు చేయుటకు బదులుగా, విఫలము చెందిన దాసుడు కృప కొరకు ఎదురుచూస్తున్నట్లుగా ఒప్పుకొనుచున్నాడు.

**IV. రెండు ఫలితములు (లూకా 18:14)**

ఈ రెండు ప్రార్థనల యొక్క ఫలితమును గూర్చి బోధించెను. పరిసయ్యుడు దేవునిని సంతోష పెట్టుటలో విఫలమయ్యెను. అతని మతపరమైన ఆధారాలు, బాహ్య పవిత్రత మరియు పవిత్రమైన వాక్చాతుర్యం ఉన్నప్పటికీ, అతను అంగీకరించబడ లేదు. అతను లేఖనాలను అర్థం చేసుకోవడంలో తనను తాను గర్విస్తున్నప్పటికీ, అతను లేఖనం యొక్క స్పష్టమైన బోధను ఒకదాన్ని విస్మరించెను: "నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహనబలుల కంటే దేవుని గూర్చిన జ్ఞానము నా కిష్టమైనది" (హోషేయా 6:6). దేవుని యొక్క పాత నిబంధన సేవకులు కనికరం చూపకపోతే, దేవుడు వారి త్యాగాన్ని అంగీకరించడు. కొత్త నిబంధన క్రైస్తవులు కనికరం చూపబడకపోతే, దేవుడు వారి ప్రార్థనలను వినడు.

ప్రత్యేకించి మనం న్యాయం, దయ మరియు విశ్వసనీయత వంటి ముఖ్యమైన పనులను నిర్లక్ష్యం చేస్తే మన నీతి క్రియలు మనలను సమర్థించవు (మత్తయి 23:23). పరిసయ్యుడు తనను రక్షించుకోవడానికి తన స్వంత పనులపై ఆధారపడ్డాడు. వాస్తవానికి, పూర్తిగా నీతిమంతుడు ఒక్కడు లేడు ఎందుకంటే అందరూ పాపం యొక్క ప్రభావము క్రింద ఉన్నారు (రోమా 3:9–10; 3:23; కీర్తనలు 14:1). మన మంచి పనులు మనల్ని రక్షించలేవని మనకు తెలుసు, మరియు మనం ఇతరుల పట్ల కనికరం చూపకపోతే, దేవుడు మన ప్రార్థనలను వినడని మనకు తెలుసును (సామెతలు 15:29).

సుంకరి, దేవుని యెదుట నిలబడుటకు ఎంతో చేయవలసియుండెను. అతను కొత్త ఉద్యోగాన్ని మరియు కొత్త స్నేహితులను కనుగొనవలసి యుండును. కానీ అతను శ్రేష్ఠమైన రీతిలో మొదలుపెట్టెను. పరిసయ్యుని మిడిమిడి నీతి కంటే అతని వినయం దేవున్ని ఆకర్షించెను. అతను తరచుగా దేవాలయంనకు వెళతాడని మరియు క్షమాపణ మరియు ఆశీర్వాదానికి మూలమైన ఆకాశం వైపు తన కళ్ళు ఎత్తడానికి చివరికి ధైర్యం చేసెనని మనము భావించవచ్చును.

**ముగింపు**

పరిసయ్యుడు దేవుని దగ్గరకు వచ్చినప్పుడు, అతని చేతులు నిండియుండెను. అతను తనను తాను ఇతరులతో పోల్చుకోవడానికి కొలిచే కొల కర్రను చేతపట్టుకున్నాడు. అతను తన విజయాల యొక్క సుదీర్ఘ జాబితాతో జాబితాను తీసుకునివెళ్లాడు. సుంకరి ఖాళీ చేతులతో, విరిగిన హృదయంతో వచ్చెను. పరిసయ్యుడిలా కాకుండా, సుంకరి తన పశ్చాత్తాపం మరియు దేవుని దయ యొక్క అవసరాన్ని అర్థం చేసుకున్నాడు.

సుంకరి ప్రార్థన దేవుని ఎదుట మన స్వంత స్థితిని పరిశీలించేలా చేస్తుంది. మన ప్రార్థన జీవితం, మన సంఘ కార్యకలాపాలు మరియు మన కానుక ఇవ్వడం వంటి వాటిని బయట పెడుతుంది? తన జీవితంలో లేదా తనను సమర్థించుకోవడానికి చేయు ప్రార్థనలో దేవుడు చాలా తక్కువగా చూచుచున్నాని సుంకరికి తెలుసు. అతను తన హృదయాన్ని పరిశోధించినప్పుడు దేవుడు ఏమి చూస్తాడో అతనికి తెలుసును, కాబట్టి అతను ఎటువంటి సాకులు చెప్పలేదు. సుంకరిలా, దేవుడు మనం చేసిన పనిని చూచినప్పుడు, "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అనే పదాలను తరచుగా పలుకవలెను.

Adapted from Brent Kercheville

# మంచి సమరయుని గూర్చిన ఉపమానములు
(లూకా 10:25-37)

**ఉపోద్ఘాతము**

ఈ ఉపమానం యేసు మరియు ధర్మశాస్త్రంలో పండితుడు నిపుణుడు, ధర్మశాస్త్రి వాది లేదా లేఖకుడు అని కూడా పిలువబడే వ్యక్తితో సంభాషణ ద్వారా పరిచయం చేయబడెను. లేఖనాల ప్రతులను తయారు చేస్తున్నప్పుడు, ధర్మశాస్త్రోపదేశకులు పాత నిబంధనతో బాగా సుపరిచితులయ్యారు మరియు వివరణ మరియు వాక్యములో అధికారులుగా పరిగణించబడ్డారు. ధర్మశాస్త్రం బాగుగా యెరిగిన వ్యక్తులుగా గౌరవించబడ్డారు మరియు యూదుల పౌర మరియు మతపరమైన జీవితానికి సంబంధించిన విషయాలలో గొప్ప ప్రభావాన్ని కలిగి ఉన్నారు.

**యేసు మరియు ధర్మశాస్త్రోపదేశకుని మధ్య సంభాషణ**

"సద్బోధకుడా, నిత్యజీవమునకు వారసుడగుటకు నేనేమి చేయవలెను" ప్రాథమికంగా ధర్మశాస్త్రోపదేశకుడు యేసును శోధించుటకు అడిగి యుండవచ్చును. అతను నీతిమంతుడని మరియు అతని జ్ఞానం, పరిజ్ఞానం మరియు ధర్మశాస్త్రాన్ని పాటించడం అతన్ని దేవునికి అంగీకారయోగ్యంగా మార్చడానికి సరిపోతుందని ఒప్పించాలని అనుకున్నాడు. ఈ విధంగా, అతని దృక్పథం ధనవంతుడైన యువకుడి వైఖరిని పోలియున్నది. అతను నిత్యజీవాన్ని ఎలా పొందగలనని కూడా యేసును అడిగెను (మార్కు 10:17-27). ఇద్దరు వ్యక్తుల ప్రశ్నలు వారు ఇప్పటికే నీతిమంతులుగా తీర్చబడ్డారని భావించిరి.

మనము ప్రశ్నలు అడగడం ద్వారా నేర్చుకుంటాము, కానీ మరొకరు ప్రశ్నకు సమాధానం చెప్పమని అడిగినప్పుడు మనము తరచుగా మరింత నేర్చుకుంటాము. యేసు తన భూసంబంధమైన పరిచర్యలో 305 ప్రశ్నలను అడిగాడని బైబిలు సూచించుచున్నది, అవి తన శ్రోతలు దేవుని సత్యాన్ని కనుగొనడంలో సహాయపడటానికి రూపొందించబడ్డాయి (Zehnder). "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతనికి ఏమి ప్రయోజనము?" (మత్తయి 16:26). "నేను చెప్పిన మాటలు ప్రకారము మీరు చేయక – ప్రభువా ప్రభువా అని పిలచుట ఎందుకు?" (లూకా 6:46). ఇవి నిజమైన సత్యాన్ని కనుగొనడంలో విచారణకు సహాయపడటానికి రూపొందించబడిన ఆత్మీయ పరీక్ష చేసుకొను ప్రశ్నలు.

ప్రశ్నలతో ఆయనను శోధించవలెనను ప్రత్యర్థులను యేసు తరచుగా ఎదుర్కొనెను. వక్రీకరించడం ద్వారా, వారు తమ స్థానాన్ని అంగీకరించమని ఆయనను బలవంతం చేయడానికి ప్రయత్నించిరి. "పునరుత్థాన మందు, ఆమె ఎవనికి భార్యగా వుండును? (మత్తయి 22:28). "కైసరుకు పన్ను ఇచ్చుట న్యాయమా?" (మత్తయి 22:17). ఈ ఉపమానం చెప్పడానికి యేసును శోధించిన ధర్మశాస్త్రోపదేశకుడు అడిగిన ప్రశ్నయైయున్నది.

ధర్మశాస్త్రంలో వ్రాయబడెనా? మీరు దానిని ఎలా చదువుతారు?" మరి ఇతర మాటలలో, "ఈ ధర్మశాస్త్రం మీకు ఏమైయున్నది?

ధర్మశాస్త్రోపదేశకునికి గొప్ప ఆజ్ఞలకు సంబంధించిన లేఖనములు తెలుసు, కాబట్టి అతను వెంటనే ఇలా జవాబిచ్చాడు, "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణమనస్సుతోను నీ పూర్ణశక్తితోను నీ పూర్ణ వివేకముతోను ప్రేమించవలెను" మరియు "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించవలెను."

ధర్మశాస్త్రోపదేశకుని యొక్క లేఖనాల జ్ఞానాన్ని యేసు ధృవీకరించెను. "నీవు సరిగ్గా ఉత్తరమిచ్చితివి, ఆలాగు చేయుము అప్పుడు జీవించెదవు" యేసు ఈ ఆజ్ఞను యదార్ధముగా పాటిస్తే ధర్మోశాస్త్రోపదేశకునికి నిత్యజీవమును వాగ్ధానం చేసెను. అయితే ధర్మశాస్త్రోపదేశకుడు వెంటనే దేవుని ఆజ్ఞల గురించి తన స్వంత దృక్పథాన్ని కలిగి ఉన్నాడని వెల్లడించాడు : "అయితే తాను నీతిమంతుడైనట్టు కనుపరచగోరి, – అతడు అవును గాని నా పొరుగువాడవెవడని యేసునడిగెను."

**ప్రోత్సాహపరచు లేఖన భాగము**

ధర్మశాస్త్రోపదేశకుడు యేసును అలాంటి ప్రశ్న ఎందుకు అడిగెను? ఇది పాత నిబంధన యొక్క స్వభావం కారణంగా ఉండెను. యూదులు ధర్మశాస్త్రాన్ని పాటించగలిగే ఏకైక మార్గం దేవుని ఆజ్ఞలను పునర్నిర్వచించడమే. "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణబలముతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమించుము" మరియు "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము" అని దేవుడు చెప్పాడు. యూదులు తాము అంతగా ప్రేమించలేరని ఆయన కనుగొనెను. కాబట్టి వారు ధర్మశాస్త్రాన్ని "మీ శక్తి మేరకు దేవునిని ప్రేమించండి" అని అర్ధం చేసుకున్నారు. అలా నిర్వచించబడిన ఆజ్ఞతో, వారు తమ స్వంత ప్రమాణాలకు అనుగుణంగా ఉండగలరు మరియు మారుమనస్సు పొందవలసిన అవసరం లేదు లేదా వారి పాపాలను ఒప్పుకోవడం లేదా క్షమాపణ అడగనక్కరలేదు. వారు స్వనీతిమంతులయ్యారు. అందుకే శాస్త్రి "నా పొరుగువాడు ఎవరు?" అని అడిగాడు. అతను తన బాధ్యతలను పరిమితం చేయాలనుకుంటున్నాడు మరియు అతను ప్రేమించాల్సిన వ్యక్తుల సంఖ్యను పరిమితం చేయాలని కోరుకున్నాడు మరియు తన పొరుగువారిని ప్రేమించడానికి తన స్వంత ప్రమాణాన్ని ఏర్పరచుకోవాలని అతను కోరుకున్నాడు.

**నీతిని అపార్ధము చేసుకొనెను**

నీతిమంతులుగా ఉండేందుకు మనం చేసే ప్రయత్నాలు దేవుని దృష్టిలో మనలను ఎన్నడైనను పరిశుద్ధ పరచగలవా? కాని, లేవు మనలో అత్యంత పవిత్రులనబడేవారు ఇప్పటికీ పాపులు (రోమా 3:23). అపొస్తలుడైన పౌలు బోధించినట్లుగా, "మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసమువలనేగాని ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడని తీర్పు తీర్చబడదు" (గలతీ 2:16). ధర్మశాస్త్రం పాటించడం ద్వారా మానవులను దేవుడు నీతిమంతులుగా తీర్పు తీర్చడు. ధర్మశాస్త్రమంతటిని సంపూర్ణముగా నెరవేర్చుట అసాధ్యము. యేసు నందలి విశ్వాసం ద్వారా విశ్వాసులు నీతిమంతులుగా తీర్చబడేందుకు పాత నిబంధనను క్రీస్తు నియమంతో (గలతీ 3:24) భర్తీ చేయాలనేది మొదటి నుండి దేవుని యేర్పాటై యున్నది (రోమా 5:1).

దేవుడు సృష్టించిన ప్రజలు తమను తాము రక్షించుకునేంత నీతిమంతులు కాదు, కానీ యేసు తీర్చగలడు.

దేవుని ఆజ్ఞల పట్ల ధర్మశాస్త్రోపదేశకుని దృష్టి అతని గర్వాన్ని సంతృప్తిపరచడానికి ప్రేమను ధర్మశాస్త్రంతో కలిపెను. అతను మంచి పనులను కోరుకునే మతాన్ని అభ్యసిస్తున్నాడు. నీతి అంటే (1) అతని మంచితనం, (2) తప్పుకు బదులు సరైనది చేయడం మరియు (3) పాపరహిత జీవితాన్ని గడపడం అని అతను నమ్మెను. పాత నిబంధన గురించిన అతని జ్ఞానం, నోవహు, మోషే మరియు అబ్రహాము వంటి పాత నిబంధనలోని అత్యంత పవిత్రమైన పాత్రలు కూడా పాపరహితులేనని అతనికి తెలిసియుండాలి. ధర్మశాస్త్రాన్ని పాటించడం ద్వారా నీతిని మాత్రము సాధించలేము.

మరొకవైపు, మనస్సుతో కూడిన విశ్వాసము, క్రీస్తు యొక్క నీతిపై ఆధారపడి వుండును మరియు ప్రేమ ఇతరులకు వీలైనంత ఎక్కువగా సేవ చేయాలనే మరియు ఆశీర్వదించాలనే కోరికతో ప్రేరేపించబడెను. ధర్మశాస్త్రోపదేశకుని ఆలోచనలోని లోపాన్ని ఎత్తిచూపడానికి, పొరుగువాడు ఎవరో మరియు పొరుగువాడు ఏమి చేయాలో వివరించడానికి యేసు ఈ ఉపమానాన్ని చెప్పెను.

**I. ఉపమానం**

“ఇదిగో ఒకప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడొకడు లేచి బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయనను శోధించుచు అడిగెను. అందుకాయన ధర్మశాస్త్రమందేమి వ్రాయబడియున్నది? నీవేమి చదువుచున్నావని అతని నడుగగా అతడు – నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెననియు, వ్రాయబడియున్నదని చెప్పెను. అందుకాయన నీవు సరిగా ఉత్తరమిచ్చితివి; ఆలాగు చేయుము అప్పుడు జీవించెదవని అతనితో చెప్పెను. అయితే తాను నీతిమంతుడైనట్టు కనబరచుకొనగోరి, అతడు అవును గాని నా పొరుగువాడెవడని యేసునడిగెను. అందుకు యేసు ఇట్లనెను ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికోపట్టణమునకు దిగి వెళ్లుచు దొంగల చేతిలో చిక్కెను; వారు అతని బట్టలు దోచుకొని, అతని కొట్టి కొరప్రాణముతో విడిచి అప్పుడొక యాజకుడు ఆ త్రోవను వెళ్లుట తటస్థించెను. అతడు అతనిని చూచి, ప్రక్కగా పోయెను. ఆలాగుననే లేవీయుడొకడు ఆ చోటికివచ్చి చూచి ప్రక్కగా పోయెను. అయితే ఒక సమరయుడు ప్రయాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి అతనిని చూచి, అతనిమీద జాలిపడి, దగ్గరకుపోయి, నూనెయు ద్రాక్షారసమును పోసి అతని గాయములను కట్టి, తన వాహనముమీద ఎక్కించి యొక పూటకూళ్లవాని యింటికి తీసికొనిపోయి అతని పరామర్శించెను. మరునాడతడు రెండు దేనారములు తీసి ఆ పూట కూళ్లవానికిచ్చి ఇతని పరామర్శించుము, నీవింకేమైనను ఖర్చు చేసినయెడల నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని అతనితో చెప్పి పోయెను. కాగా దొంగలచేతిలో చిక్కినవానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగువాడాయెనని నీకు తోచుచున్నది అని యేసు అడుగగా అతడు – అతనిమీద జాలి పడినవాడే అనెను. అందుకు యేసు నీవును వెళ్లి ఆలాగు చేయుమని అతనితో చెప్పెను (లూకా 10:25–37).

**ఉపమానము యొక్క సారాంశము**

ఒక వ్యక్తి యెరూషలేము నుండి దాదాపు 20 మైళ్లు లేదా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న యెరికోకు ప్రయాణిస్తున్నాడు. అతను రోడ్డులోని ప్రమాదకరమైన చోటుకు వచ్చినప్పుడు, అతన్ని కొట్టి, దోచుకొనిరి, అతని బట్టలు విప్పిరి, కొనప్రాణముతో ఉన్నాడు. ఒక యాజకుడు మరియు ఒక లేవీయుడు అటుగా వెళ్తున్నారు. వారు బాధితునికి ఎందుకు సహాయం చేయలేదో చెప్పలేదు, వారు తమ దారిలో వెళ్ళిపోయారు. అప్పుడు ఒక సమరయుడు ఆగి జాలి చూపెను.అతను మనిషి గాయాలకు కట్టుకట్టి, నూనె మరియు ద్రాక్షారసాన్ని పూసి, అతన్ని ఒక సత్రానికి తీసుకువెళ్ళెను. అతని యొక్క సంరక్షణ అందించడానికి డబ్బు చెల్లించెను మరియు అతను తిరిగి వచ్చినప్పుడు ఏవైనా అదనపు ఖర్చులను తిరిగి చెల్లిస్తానని వాగ్దానం చేసెను.

**యేసు చెప్పిన ముఖ్య విషయము**

యేసు ఈ ప్రశ్న వేసెను : "ముగ్గురిలో ఎవడు పొరుగువారు"? ధర్మశాస్త్రోపదేశకుడు స్పష్టమైన సమాధానంతో జవాబిచ్చెను, "అతని మీద జాలిపడినవాడే?" యేసు ధర్మశాస్త్రోపదేశ కునికి కూడా అలాగే చేయమని సలహా ఇచ్చెను.

"నా పొరుగువాడు ఎవరు?" అనే అసలు ప్రశ్న యొక్క దృష్టిని యేసు మార్చడం గమనించండి. "అవసరంలో ఉన్నవారితో పొరుగువారిలా ప్రవర్తించిన వ్యక్తి ఎవరు?" అని ధర్మశాస్త్రోపదేశకుడు తాను ప్రశ్నించుకోవాలని అతను కోరుకుంటున్నాడు. "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుట" అంటే ఏమిటో యేసు ధర్మశాస్త్రోపదేశకునికి చూపించాలనుకొనెను.

**II. ఉపమానం నుండి పాఠములు**

**మన సహాయము అవసరమైన ప్రతివ్యక్తి పొరుగువాడైయున్నాడు**

యూదులలో, పొరుగువారు తమకు సమీపంలో నివసించే లేదా ఒకే జాతి, జాతీయత, మతం లేదా రాజకీయ అభిప్రాయాలను పంచుకునే వ్యక్తులు అని సాధారణమైన అభిప్రాయము. ఒక యూదుడిగా, ధర్మశాస్త్రోపదేశకుడు, సమరయుని వేరేజాతి, జాతీయత మరియు మతానికి చెందిన వ్యక్తిగా పరిగణించును. ఇంకను, యూదులు సమరయులను శత్రువులుగా భావిస్తారు. గాయపడిన వ్యక్తికి సహాయం చేయడానికి చాలా మంది యూదులు నిరాకరించే అవకాశం ఉంది. అసహ్యించుకున్న సమరయుని ఉపమానానికి హీరోగా పెట్టడం యూదులను తీవ్రంగా బాధించియుండెను. గాయపడిన వ్యక్తి గురించి మనకు ఏమీయు చెప్పలేదని గమనించండి: అతని జాతీయత, లేదా అతని వృత్తి లేదా అతను ధనవంతుడా లేదా పేదవాడా చెప్పలేదు. మంచి పొరుగువాడిగా ఉండటానికి, మనకు అటువంటి ఆ సమాచారం అవసరం లేదు.

ఎవరైనా అవసరంలో ఉన్నారని మాత్రమే మనం తెలుసుకోవాలి. ఫౌండర్ బపీ ఆర్చి బిషప్ అయిన కాన్స్టోలాంగ్ ఒకసారి ఇలా చెప్పెను, "మీ ఆత్మలో పొరుగువారిగా ఉండండి, ఆపై ప్రతి మనిషి మీ పొరుగువాడు అవుతాడు." గాయపడిన వ్యక్తి యొక్క ఏకైక విజ్ఞప్తి అతని అవసరం. మరియు వాస్తవానికి, క్రీస్తు మన పట్ల అలా స్పంధించును. మేము విసిగిపోయాము, పాపం ద్వారా నాశనం అయ్యాము, మేము సహాయం చేయలేము. మేము చాలా నిస్సహాయు లుగా, అత్యంత యోగ్యత లేనివారిగా మరియు అత్యంత ప్రేమలేనివారిగా ఉన్నప్పుడు క్రీస్తు మన కొరకు మరణించెను (రోమా 5:8).

**సహాయము చేయకుండుటకు సాకులు చెప్పట సులభము**

నేరస్థలానికి వచ్చిన మూడవ వ్యక్తి సమరయుడు. యాజకుడు మరియు లేవీయుడు ఎందుకు సహాయం చేయలేదు? మార్గమునకు అవతలివైపు ఎందుకు వెళ్ళారు? అనేక కారణాలు గుర్తుకు వస్తాయి.

(1) ఇది ప్రమాదకరమని తెలిసిన ప్రాంతం, కాబట్టి ఆ వ్యక్తి ఆ దారిలో వెళ్లినప్పుడు ఇబ్బంది పడుచున్నానని అడిగెను. అతనికి జరిగినదానికి అతను అర్హుడా? అలా అయితే, అతను సహాయమును కోరతారు. కాబట్టి మనము సహాయం చేయము, వారికి సహాయం కావాలి కాబట్టి మనము వారికి సహాయం చేస్తాము. దేవుని ప్రేమను పంచుకోవడానికి మనం అవకాశాన్ని ఉపయోగించుకొంటాము.

(2) ఈ వ్యక్తిని దోచుకున్న వ్యక్తులు ఇంకా సమీపంలో దాక్కున్నారని, ఆ తర్వాత వచ్చిన వ్యక్తిపై దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నారని యాజకుడు మరియు లేవీయులు భయపడి ఉండవచ్చు. వారి సమస్యలు మనపై ప్రభావం చూపుతాయని భయపడి మనం ఎవరికైనా సహాయం చేయడానికి నిరాకరించవలెనా? మళ్ళీ, నిర్ణయం తీసుకోవడానికి ప్రేమ కీలకమైయున్నది.

(3) బహుశా బాధితుడు అప్పటికే చనిపోయాడని వారు తమను తాము నమ్మించుకొని ఉండ వచ్చు. వారు చేయగలిగింది ఏమీ లేకుంటే సహాయం ఆపడానికి కారణం లేదు. ఇది సులభమైన సాకు.

(4) వారు హాజరు కావాల్సిన అత్యవసరమైన వేరొక వ్యాపారాన్ని కలిగి ఉండవచ్చు. యాజకులు మరియు లేవీయులు ముఖ్యమైన వ్యక్తులు. వారికి బాధ్యతలు ఉండేవి. గాయపడిన వ్యక్తికి సహాయం చేయడం వారి మధ్యాహ్నకాలపు సందర్శకులపై ప్రభావం చూపుతుంది.

(5) వేరొకరు వచ్చి సమస్యను పరిష్కరిస్తారని వారు ఊహించి ఉండవచ్చు. బహుశా వారు ఇలా అనుకున్నారు, "నేను నడిచేటప్పుడు నేను అతని కోసం ప్రార్థిస్తాను మరియు సహాయం చేయడానికి మరొకరిని పంపమని దేవుడిని అడుగుతాను."

(6) వారు బహుశా వైద్య పద్ధతులలో శిక్షణ పొంది ఉండరు. విరిగిన ఎముకలు లేదా అంతర్గత గాయాలతో వారు ఎలా వ్యవహరిస్తారు? అవి అతని పరిస్థితి మరింత దిగజార్చి ఉండవచ్చు. వారు అతనికి సహాయం చేయడానికి వైద్యుడిని పంపారా?

మరిన్ని సాకులు దొరికాయి. అతనిని చూసుకోవడం చాలా ఖరీదైనది కావచ్చు. బహుశా ఆ వ్యక్తిని పైకి లేపడానికి వారికి తగినంత బలం లేకపోవచ్చు. కానీ కనీసం వారు అతనికి త్రాగుటకు నీళ్ళైనా ఇవ్వలేదు కదా?

సహాయం అందే వరకు వారు అతనితో ఉండలేరా? వారు ఏదో ఒక విధంగా జాలి చూపలేకపోయారా? ఈ ఉపమానం చెప్పినప్పుడు యేసు చెప్పాలనుకున్న అంశం అదే. ఎవరైనా ఏ పరిస్థితిలోనైనా ఏదో ఒక విధంగా దయ చూపవచ్చు.

యేసు శాస్త్రులను మరియు పరిసయ్యులను మందలించినప్పుడు దాని యొక్క ఉద్దేశ్యం (మత్తయి 23:1-36). వారు అన్ని నీతి పనులు చేస్తున్నారు, వారు అన్ని నియమాలను నిశితంగా పాటిస్తున్నారు, కానీ తప్పుడు కారణాలతో వారు ప్రేమతో నటించుటలేదు, వారు కొన్ని సందర్భాల్లో రూపొందించుకొనిన నియమాల ప్రకారం స్వనీతితో వ్యవహరిస్తున్నారు.

**అలాంటప్పుడు మనం అవసరతగల వ్యక్తుల పట్ల ఎలా స్పందించాలి?**

మనం సమరయుడిలా ప్రతిస్పందించాలి. ఏమిచేసెను? అతను ఆ వ్యక్తిపై జాలిపడ్డాడు, అయితే మిగతావారు తమ గురించి మాత్రమే ఆలోచించారు. అతను మనిషి పరిస్థితి గురించి పట్టించు కున్నాడు. అతను చర్య తీసుకున్నాడు, తన స్వంత అపరాధాన్ని కప్పిపుచ్చుకోవడానికి లేదా తాను అనుకున్నది చేశానని సంతృప్తి చెందడానికి కాదు. అతను గాయపడిన వ్యక్తి అవసరాలను తీర్చాడు. తన గాయాలకు కట్టు కట్టాడు. అతను బస మరియు తదుపరి సంరక్షణను ఏర్పాటు చేశాడు. అతను తన బాధ్యతలను నెరవేర్చడం గురించి ఆలోచించలేదు. ఆ రకమైన ఆందోళనలు ప్రాథమికంగా వ్యక్తిగతమైయున్నవి. అవి ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఉన్నాయా లేదా అనేవైయున్నవి. అట్లు చేయుటకు బదులుగా, సహాయము యొక్క ఆందోళన గాయపడిన వ్యక్తిపై- అతని గాయాలు మరియు ఇతర అవసరాలపై కేంద్రీకరించబడింది. ఆ వ్యక్తి పట్ల ప్రేమ చూపడంలో, అతను పొరుగువాడిగా తన బాధ్యతలను నెరవేర్చాడు.

**ముగింపు**

ఉపమానములోని పాత్రల యొక్క వివిధ కోణములను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఈ ఉపమానాన్ని సంగ్రహించవచ్చును.

(1) ధర్మశాస్త్రోపదేశకుడు తప్పు ప్రశ్న అడిగాడు ఎందుకంటే అతను తప్పుడుకోణం నుండి ఉపమానాన్ని చూశాడు. గాయపడిన ప్రయాణికుడిని యాజకుడు మరియు లేవీయుల దృష్టిలో చూశాడు. అతను తమకు వేరుగా ఉన్న విదేశీయుడిని చూశాడు. సహాయం అవసరమైన గాయపడిన వ్యక్తిని, వారు ఇవ్వడానికి ఇష్టపడని వ్యక్తిని చూశారు. ప్రజలుకొన్ని సార్లు తాము కోరుకునే వాటిని ఇతరులకు తిరస్కరించడం, ఇది మానవ స్వభావం యొక్క వ్యంగ్యాలలో ఒకటైయున్నది.

(2) సమరయుడు అవసరతలోవున్న వ్యక్తిని చూశాడు. గాయపడిన వ్యక్తి ఇతరులు ఎలా ప్రతిస్పందించాలనుకుంటున్నాడో అతను తాను అలా ప్రశ్నించుకున్నాడు. ఇది బంగారు నియమము యొక్క సారాంశమైయున్నది (మత్తయి 7:12).

(3) గాయపడిన వ్యక్తి యాజకుడిని, లేవీయుడిని మరియు సమరయుడిని మనోనేత్రముల ద్వారా చూశాడు. దేవుని సేవకులు తనకు సహాయం లేకుండా ఒంటరిగా చనిపోయేలా ఎందుకు విడిచిపెడతారని అతను బహుశా అనుకొని ఉండవచ్చు. అతను తృణీకరించిన వ్యక్తి ద్వారా రక్షించబడినందుకు అతను ఖచ్చితంగా కృతజ్ఞతతో ఉన్నాడు.

(4) యేసు ఉపమానంలోని పాత్రలన్నిటినీ తాము చనిపోవడానికి ఇష్టపడే పాపులుగా చూశాడు. పొరుగువారిలా ఎవరు ప్రవర్తించారో నిర్ణయించుకోవాలని మరియు అతని ఉదాహరణను అనుసరించమని అతను మనల్ని అడుగుచున్నాడు.

"నా పొరుగువారు ఎవరు?" అని అడిగినప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడు తన మతపరమైన నమ్మకం యొక్క పరిమితిని వెల్లడించెను. వాస్తవానికి, అతను ఇలా అడిగాడు, "నా పొరుగువారికి సంబంధించిన బాధ్యతలు ఏమిటి? మరియు ఆ బాధ్యతలు ఎంతవరకు వుంటాయి?" క్షమాపణ యొక్క తీవ్రత గురించి పేతురు అడుగు ప్రశ్న ప్రతిధ్వనించుచున్నది (మత్తయి 18:21).

"నా పొరుగువాడు ఎవరు?" అని రెండు ప్రశ్నలు వేసినట్లుగా యేసు ధర్మశాస్త్రోపదేశకునికి జవాబిచ్చాడు మరియు "నేను మంచి పొరుగువానిగా ఎలా ఉండగలను?" సంబంధిత సమాధానాలు, "అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరూ మీ పొరుగువారు" మరియు "మీ పొరుగువారి పట్ల దయగా, సహాయకారిగా మరియు దయతో ఉండండి." ఈ సమాధానాలు బాధ్యతను కాకుండా అవకాశాలను సూచిస్తాయి మరియు సహాయాన్ని అందించేవారి నుండి స్వీకరించేవారి వైపు దృష్టిని మారుస్తాయి. అలాంటి పొరుగువారు తమను తాము కాకుండా దేవుని మహిమ పరచడానికి తమ దీపములను ప్రకాశింపజేస్తారు (మత్తయి 5:16).

*Adapted from Alan Perkins*

# బుద్ధిమంతుడు మరియు బుద్ధిహీనుడు ఇల్లు కట్టువారిని గూర్చి ఉపమానము
(మత్తయి 7:24-29)

**ఉపోద్ఘాతము**

యేసు తన కొండ మీది ప్రసంగాన్ని ముగించినప్పుడు, తన సుదీర్ఘమైన మరియు అత్యంత లోతైన ప్రసంగం యొక్క అర్థాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోవాలనుకొనెను. పరలోక రాజ్యంలో వారు ఎలా ప్రవర్తించాలో ఆయన వారికి చాలా పాఠాలు బోధించెను. అదే ఆయన చివరి పాఠం యొక్క నిజమైన అంశమైయున్నది. మనం కేవలం రాజ్య పౌరులమని లేదా క్రైస్తవులమని చెప్పలేము లేదా సంఘమునకు హాజరవుతాము లేదా బైబిలు చదివి దేవుని వాక్యం చెప్పినట్లు చేయడంలో విఫలమవుతాము.

యేసు యొక్క ఈ చివరి వ్యాఖ్యలు ఆయన బోధనను ఆచరణలో పెట్టేవారికి మరియు గైకొనని వారికి మధ్య వ్యత్యాసాన్ని చూపును. ఈ ఉపమానం (లూకా 6:47-49) లూకా వ్రాసిన ప్రకారము "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక – ప్రభువా, ప్రభువా అని నన్ను పిలచుట ఎందుకు?" అని అడగడం ద్వారా యేసు మొదలుపెట్టెను. దేవునికి మనం చేసే సేవలో ఎదురయ్యే పరీక్షలను సహించాలంటే సత్యానికి నిజముగా కట్టుబడుట అవసరమైయున్నది. కట్టుబాటును వివరించడానికి, యేసు తనకు బాగా తెలిసిన ఉపమానాలలో ఒకదాన్ని చెప్పెను.

నా యొద్దకు వచ్చి, నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును ఎవని పోలి యుండునో మీకు తెలియజేతును. వాడు ఇల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసినవాని పోలి యుండును. వరదవచ్చి ప్రవాహము ఆ యింటిమీద వడిగా కొట్టినను, అది బాగుగా కట్టబడినందున దాని కదలింపలేకపోయెను. అయితే నా మాటలు వినియు చేయనివాడు పునాది వేయక నేలమీద ఇల్లు కట్టిన వానిని పోలియుండును. ప్రవాహము దానిమీద వడిగా కొట్టగానే అది కూలిపడెను; ఆ యింటిపాటు గొప్పదని చెప్పెను. (లూకా 6:47-49)

అన్ని ఉపమానాల మాదిరిగానే, దీనికి రెండు స్థాయిల అర్థాలు కలవు. యేసు వడ్రంగి వాడు, కానీ అతను వడ్రంగి పని నేర్పించలేదు. ఆయన ఉపమానం ఇళ్ళు కట్టడం గురించి కాదు; ఇది జీవితాలను నిర్మించడానికి సంబంధించినది. యేసుక్రీస్తు అను బలమైన పునాదిపై ఒకరి జీవితాన్ని నిర్మించడం యొక్క ప్రాముఖ్యతను ఈ ఉపమానం వివరిస్తుంది. అన్నియు సరిగ్గా జరుగుతున్నప్పుడు బలహీనమైన పునాది బయటపడకపోవచ్చును, కానీ విశ్వాసం మరియు సమర్పణ పరీక్షకు గురైనప్పుడు అది సంక్షోభానికి దారి తీస్తుంది.

**I. పునాది**

2009 నుండి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా (ఖలీఫా టవర్). దాని 160 అంతస్తులు 2,722 అడుగుల (830 మీటర్లు) ఆకాశాన్ని అంటుకొంటాయి. అంత ఎత్తైన టవర్ అంత భద్రంగా నిలబడడం ఎలా సాధ్యం? 1,10,000 టన్నుల కంటే ఎక్కువ బరువున్న 58,900 చదరపు గజాలు (45,000 చదరపు మీటర్లు) సిమెంటును కలిగి ఉన్న దాని అపారమైన పునాది కారణంగా ఈ రికార్డ్-బ్రేకింగ్ భవనం యొక్క స్థిరత్వం ఏర్పడింది. పునాది క్రింద మరింత బలమును అందించడానికి, 192 వరుసలు భూమిలోనికి 160 అడుగుల (49 మీటర్లు) కంటే ఎక్కువ విస్తరించి ఉన్నాయి. ఎందుకంటే దాని పునాది పటిష్టంగా ఉంది కాబట్టి, కానీ అన్ని ప్రసిద్ధ నిర్మాణాలు అంత దృఢంగా నిర్మించబడలేదు.

ఇటలీలోని పీసా వాలు టవర్ నాలుగు డిగ్రీల అసాధారణ వంపు కారణంగా ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ నిర్మాణాలలో ఒకటైయున్నది. 1173లో చారిత్రాత్మక బెల్‌టవర్‌పై నిర్మాణం ప్రారంభమైంది మరియు దాదాపు రెండు శతాబ్దాల పాటు కొనసాగింది. రెండు అంతస్తులు మాత్రమే నిర్మించిన తరువాత టవర్ వంగడము ప్రారంభమైంది. 1990 నాటికి, టవర్ పైభాగం దిగువ కంటే దాదాపు పదిహేడు అడుగుల (5.2 మీటర్లు) దక్షిణంగా ఉంది. సమస్యకి కారణమేమిటి? బిల్డర్లు ఇసుక నేలపై 183 అడుగుల పొడవు (56 మీటర్లు) 14,500 టన్నుల బరువుతో నిర్మించారు, పునాదిని కేవలం 10 అడుగుల (3 మీటర్లు) లోతులో తవ్వారు. అస్థిరమైన నేల నిర్మాణాన్ని సమానంగా బలంగా వుంచలేకపోయింది. బలముగా లేకపోయింది, ఫలితంగా దాని పెద్ద వంపు ఏర్పడింది. ఈ తీవ్రమైన ఉదాహరణలు దృఢమైన పునాదిని కలిగి ఉండవలసిన అవసరాన్ని వివరిస్తాయి.

ఏదైనా శాశ్వత నిర్మాణం, ఈ ఉపమానంలో, యేసు బుద్ధిమంతుని ఇంటిని బుద్ధిహీనుని ఇంటితో పోల్చెను. కంటికి కనిపించే నిర్మాణాలలో తేడా కనిపించదు, కానీ వాటి క్రింద ఉన్న పునాదులలో కనిపించును. ఆయన కొండమీద ప్రసంగము యొక్క మునుపటి విభాగాలలో, ఇంటి పైకప్పు మరియు గోడల వలె కనిపించే భౌతిక నీతి పనులు దేవునితో ఎవరినీ సరైనవిగా చేయలేవని యేసు బోధించెను. దేవుని ఎదుట సమర్థించబడడం అనేది ఇంటి పునాదిలా కనిపించని అంతర్గతమైన నీతి మరియు హృదయ సమగ్రతపై ఆధారపడి ఉంటుంది.

**సంఘపు పునాది**

పాత నిబంధన ప్రవచనాలు, యూదులచే పరీక్షించబడిన మరియు తిరస్కరించబడిన విలువైన బండపై సంఘము ఆధారపడి ఉంటుందని ముందే చెప్పెను. (యెషయా 28:16, కీర్తన 118:22). యేసు తన శిష్యులను అడిగినప్పుడు, "మనుష్యకుమారుడు ఎవరని ప్రజలు అంటున్నారు?" (మత్తయి 16:15), యేసుక్రీస్తు అనియు, సజీవుడైన దేవుని కుమారుడని పేతురు జవాబిచ్చెను. ఆ పునాదిపై తన సంఘము నిర్మిస్తానని యేసు చెప్పెను. సంఘము నిర్మించబడే "బండ" పేతురుచే అంగీకరించబడిన సత్యమైయున్నది, అనగా యేసుక్రీస్తు, దేవుని కుమారుడు, పౌలు కొరింథులోని సంఘమునకు ఈలాగు వ్రాసెను, "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు, ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథీ 3:11).

సంఘము, "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలను వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు (ఎఫెసీ 2:20) అని పౌలు తరువాత ఎఫెసీ సహోదరులతో చెప్పెను.

**క్రైస్తవ జీవితానికి పునాది**

తమ జీవితాలు సరైన ఆత్మీయ పునాదిపై నిర్మించబడ్డాయని క్రైస్తవులు ఎలా నిశ్చయించుకోవచ్చును? సంఘము క్రీస్తుపై నిర్మించబడిందని మనం చూశాము, ఆయనే దాని పునాది. సంఘము క్రీస్తుపై నిర్మించబడి, మనం సంఘములో ఉన్నట్లయితే, మన ఆత్మీయ జీవితానికి పునాదిగా యేసును కలిగి ఉంటాము. పునాదిగా మరియు ప్రభువుగా యేసు లేని జీవితం ఎంతోకాలం నిలబడదు.

యేసుపై విశ్వాసం మరియు ఆయన పునరుత్థానం మనకు, "నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునైయున్నది!" (హెబ్రీ 11:1, 1 తిమోతి 6:17-19). చక్కగా కట్టబడిన ఇంటికి కనిపించని పునాదిలాగా, మన విశ్వాసం మన క్రైస్తవ పరిచర్య అంతటికీ అనివార్యమైన మద్దతునిస్తుంది. సహోదర ప్రేమ మరియు సహవాసం క్రీస్తు యేసులో మనకు పునాదిని యేర్పరచును.

## II. నిర్మాణం

అన్ని భవనాలు ఒక ప్రయోజనం కోసం నిర్మించబడ్డాయి. పునాదులు ముఖ్యమైనవి, కానీ పునాదిపై నిర్మించిన నిర్మాణం మనము చూసే భవనమైయున్నది, ఇది దేవుని ఆత్మీయ కట్టడమైన సంఘము విషయంలో కూడా నిజమైయున్నది. క్రీస్తుసంఘ సభ్యులు "దేవుని గృహము" అని పౌలు చెప్పెను (1 కొరింథీ 3:9), సభ్యులు "సజీవమైన రాళ్ళవలె నుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" (1 పేతురు 2:5) అని పేతురు వ్రాసెను. ఎఫెస్సులోని సంఘ సభ్యులు అలా ఎదగాలి మరియు సంపూర్ణత చెందాలని పౌలు వివరించెను.

"కాబట్టి మీరిక మీదట పరజనులను పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలను వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందు చున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాస స్థలమై యుండుటకు కట్టబడుచున్నారు" (ఎఫెస్సీ 2:19-22).

మన ఆత్మీయ జీవితానికి పునాదిగా యేసును అంగీకరించినప్పుడు, మనం గృహాన్ని నిర్మించడం ప్రారంభిస్తాము. క్రీస్తులో ఎదగడం ద్వారా మన జీవితాలకు చేర్చుకుంటాము. పౌలు ఇలా చెప్పెను.

"మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వముపొంది సంపూర్ణపురుషులమగు వరకు అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను" (ఎఫెస్సీ 4:11-13).

దేవుని నుండి మనకు లభించే ఆత్మీయ వరములు (1 కొరింథీ 12) పరిపూర్ణత చెందిన క్రైస్తవ సేవకులుగా ఎదగడానికి మనకు సహాయం చేయును. మనకు లేని సామర్థ్యాలు మనకు అందని వరములతో ఆశీర్వదించబడిన ఇతర సోదరుల ద్వారా అందించబడును. మన వరములు ఇతర క్రైస్తవుల వరములతో కలిపినప్పుడు, క్రీస్తు శరీరమంతయు నిర్మించబడుతుంది. సభ్యులకు మరియు వారి చుట్టూ ఉన్న ప్రపంచానికి కూడా ఆశీర్వాదంగా ఉండే జీవముగల సంఘమును రూపొందించడానికి శరీరంలోని సభ్యులందరు కలిసి పని చేస్తారు.

### III. నిర్మాణకులు

బుద్ధిగల మరియు బుద్ధిలేని నిర్మాణకులు వేర్వేరు ప్రాధాన్యతలను కలిగి ఉన్నారు. బుద్ధిగల నిర్మాణకుడు కేవలము నివాసం కంటే ఎక్కువ దృష్టిని పునాదిపై పెట్టాడు. అతను భద్రత, స్థిరత్వం మరియు దీర్ఘకాలం యొక్క ప్రాముఖ్యతను చూశాడు. అందుకే రాతిపై నిర్మించాడు. ఇంకా, అతను ప్రస్తుతం సమయం లేదా డబ్బు ఆదా చేయడానికి మూలలను కత్తిరించలేదు. అతను ఒక రోజు తన ఇంట్లో నివసించే ఇతర వ్యక్తుల పట్ల జాలి మరియు ఆందోళనను కూడా చూపించెను.

బుద్ధిహీనుడైన నిర్మాణకుడు ఆందోళనలు ఏవీ చూపించలేదు. అతను ఇంట్లో నివసించినప్పటికీ, పునాది ముఖ్యం అని అతను భావించలేదు. అతి తక్కువ శ్రమ, సమయం మరియు డబ్బుతో త్వరగా ఇంటిని నిర్మించాలని అతను కోరుకున్నాడు. అతనికి దీర్ఘకాల దృష్టి లేదు మరియు రాబోయే ప్రమాదాలను ఊహించలేదు. చివరికి, అది అతనికి చాలా ఖర్చయింది.

ఒక భవన నిర్మాణకుడు తన వ్యాపార పర్యటనకు వెళ్లెను, ఒక పెద్ద మరియు ఖరీదైన ఇంటిని నిర్మించమని అతని ముఖ్యపనివానికి చెప్పెను. భవనం ఖర్చులో సగం ఆదా చేయడానికి నాసిరకం పదార్థాలను ఉపయోగించాలని ముఖ్యపనివాడు నిర్ణయించుకొనెను మరియు మిగిలిన డబ్బును రహస్యంగా దాచుకొనెను. ఇల్లు బాగా కనిపించింది, కానీ అది బలహీనమైన నిర్మాణం మరియు చాలా సంవత్సరాలు కొనసాగలేదు. భవన నిర్మాణకుడు తిరిగి వచ్చినప్పుడు, అతను తన అద్భుతమైన నిర్మాణ నైపుణ్యానికి ముఖ్యపనివానిని ప్రశంసించెను. ఆయన తర్వాత జేబు లోంచి ఇంటి తాళాన్ని అతనికి ఇచ్చాడు. "నిజాయితీ మరియు నమ్మకమైన ముఖ్యపనివానిగా ఉన్నందుకు ఈ ఇల్లు నీకు బహుమతి" అని అతను చెప్పాడు. ముఖ్యపనివాడు తనను తాను మోసం చేసుకున్నాడు.

### IV. తుఫాను

నిర్మాణం యొక్క బలానికి రుజువు అది తట్టుకునే సామర్థ్యము. బుద్ధిమంతుడైన నిర్మాణకుడు జీవిత తుఫానులు రానున్నాయని నిరూపితమైన వాస్తవం గురించి తెలుసుకొన్నాడు. ఆ అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు, వాటిని ఊహించని పక్షంలో అవి విపత్తును కలిగిస్తాయి. అందుకే బుద్ధిమంతుడైన నిర్మాణకుడు నాణ్యమైన సామాగ్రిలో పెట్టుబడి పెట్టాడు మరియు దృఢమైన పునాదిపై ఇంటిని నిర్మించాడు. దీర్ఘకాలంలో, అతని పెట్టుబడి తెలివైనదని నిరూపించబడింది.

బుద్ధిహీనుడైన నిర్మాణకుడు తన ఇంటిపై తక్కువ డబ్బు ఖర్చు చేసాడు, కొంతవరకు అతను పునాదిని నిర్లక్ష్యం చేశాడు. అతను మొత్తం పెట్టుబడిని కోల్పోయినప్పుడు అతని ఖర్చు తగ్గించే చర్యలు తప్పుడుగా మారాయి. పాత సామెత ఇలా చెబుతోంది, "చౌక ధరల తీపి, నాసిరకం యొక్క చేదు చాలా కాలం పాటు ఉంటాయి." ఇది బుద్ధిహీనుడైన నిర్మాణకునికి ఖచ్చితంగా వర్తిస్తుంది.

మన జీవితాలను నిర్మించుకునేటప్పుడు మనమందరం తుఫానులను ఎదుర్కొంటాము. మనము ఇబ్బందికరమైన వైద్య రోగ నిర్ధారణ, ఆర్థిక వైఫల్యం, కుటుంబ సభ్యుని కోల్పోవడం లేదా తెగిపోయిన సంబంధాన్ని అనుభవించవచ్చు. తుఫానుల సంబంధం లేకుండా, వాటిని ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. యేసుపై మనకున్న విశ్వాసం మరియు మన క్రైస్తవ స్నేహితుల మద్దతు మనకు జీవితంలో ఎదురయ్యే కష్టాలను భరించడంలో సహాయం చేస్తుంది.

**ముగింపు**

యేసు తన ఉపమానంలో, బుద్ధిమంతుని ఇంటిని బుద్ధిహీనుడైన ఇంటితో పోల్చెను. ఇంటి పైకప్పు మరియు గోడల వలె అందరికీ కనిపించే నీతి లేని పనుల గురించి యేసు బోధిస్తున్నాడు. అతను ఇంటి పునాదిలా కనిపించని అంతర్గతమైన నీతి మరియు యదార్థత గురించి కూడా మాట్లాడాడు. బుద్ధిమంతుని యొక్క ఇంటిలోని దాదాపు ప్రతి లక్షణం బుద్ధిహీనుని ఇంటి లక్షణాలతో సమానంగా ఉంటుంది. వాటి నిర్మాణం ఒకేలా ఉంటుంది, వాటిపై కురిసే వానలు ఒకేలా ఉంటాయి, వాటికి ఎదురుగా వచ్చే వరదలు ఒకేలా ఉంటాయి మరియు వీచే గాలులు ఒకేలా ఉంటాయి. వాటి పునాదులు మరియు తట్టుకొని నిలబడుట అనే రెండు ముఖ్యమైన తేడాలు మాత్రమే ఉన్నాయి.

బుద్ధిమంతునికి మరియు బుద్ధిహీనునికి మధ్య ఉన్న ఏకైక శాశ్వతమైన నిర్ణయాత్మక వ్యత్యాసం యేసు మాటలకు వారి ప్రతిస్పందన మాత్రమే అని చూపించడానికి యేసు ఈ వాస్తవాలను ఉపయోగించెను. ఉపమానంలో, బుద్ధిమంతుడు మరియు బుద్ధిహీనుడు ఇద్దరు ఆయన మాటలను వింటారు, కానీ బుద్ధిమంతుడు మాత్రమే వాటిని హృదయపూర్వకంగా స్వీకరించెను మరియు వాటిని చిత్తశుద్ధితో జీవించెను. అతను తన జీవితమంతా నిజమైన శిష్యత్వం మరియు యేసుక్రీస్తుకు నిజమైన విధేయత అనే రాతిపై నిర్మించుకొన్నాడు. (Lockyear, 157). దీనికి విరుద్ధంగా, బుద్ధిహీనుడు యేసు మాటలు వింటాడు కానీ వాటిని ఆచరణలో పెట్టలేదు (7:26). అతను సువార్త ద్వారా మార్చబడని వినిమరచువాడు (యాకోబు 1:22–24). యేసు మాటలు విని విధేయత చూపేవారు మాత్రమే వారు చేసే పనిలో ఆశీర్వదించ బడతారు.

జీవితం మనకు అనేక సవాళ్లను, పరీక్షలను మరియు అసాధ్యములను కలుగజేస్తుంది. బుద్ధిమంతుడు మరియు బుద్ధిహీనుడైన నిర్మాణకుల యొక్క ఉపమానం విశ్వాసులను యేసు బోధలను వినమని, ఆయన వాక్యం యొక్క ఘనమైన బండపై వారి జీవితాలను నిర్మించు కొనుమని మరియు జీవితంలో ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితుల మధ్య స్థిరంగా నిలబడాలని సవాలు చేస్తుంది.

Adapted from Kyle Rye

# ఎంపికల యొక్క ప్రాముఖ్యత

**ఉపోద్ఘాతము**

వ్యక్తిత్వము ఒక ఎంపిక, సంతోషము ఒక ఎంపిక, ఆశగా వుండుట ఒక ఎంపిక, దయ చూపుట ఒక ఎంపిక, ఇచ్చుట ఒక ఎంపిక, నీవు ఏ నిర్ణయాలైతే తీసుకుంటావో, అవి నిన్ను నిర్ణయించును, గనుక జ్ఞానముగా ఎంచుకొనుము (Bennet). సాధారణ ఎంపికల నుండి కీలకమైన తీర్మానాల వరకు మనం తీసుకునే నిర్ణయాలు మన జీవితాలపై ప్రభావం చూపుతాయి, అది వెంటనే స్పష్టంగా కనిపించకపోవచ్చు. మన పాత్రను తీర్చిదిద్దే, మన సంబంధాలను ప్రభావితం చేసే మరియు మన విధిని నిర్ణయించే మన ఎంపికల మొత్తం మన జీవితం అని చెప్పవచ్చును. ఈ ప్రపంచంలో పుట్టాలని ఎవరూ నిర్ణయించుకోరు, కానీ ఒకసారి మనకు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉంటే, మన స్వంత ప్రయోజనం లేదా ప్రమాదం కోసం మనం అలా చేస్తాము. స్వేచ్ఛా స్వాతంత్ర్యములు ఒక ఆశీర్వాదం లేదా శాపం కావచ్చు, మనం చేసే జీవిత ఎంపికలపై ఆధారపడి ఉంటుంది. మనం దేవుని చిత్తానికి అనుగుణంగా ఎంచుకుంటే, మనం సంతృప్తికరమైన జీవితాన్ని అనుభవించగలము, అయితే మన స్వంత మార్గాన్ని కలిగి ఉండాలనే మన మొండి పట్టుదల దాదాపు ఎల్లప్పుడూ ప్రతికూల, వినాశకరమైన పరిణామాలకు దారి తీస్తుంది.

వర్తమానంలో చేసే ప్రతి ఎంపిక భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది, కానీ ప్రతి ఎంపిక ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మన ఇతర ఎంపికలను ప్రభావితం చేయడం వలన ఉత్పన్న మయ్యే అనేక పరిణామాల కారణంగా నిర్దిష్టమైన ఎంపిక యొక్క ఫలితాన్ని ముందుగా ఊహించడం అసాధ్యం. జీవితం ఒక ప్రయాణం, మరియు మన ప్రయాణంలో, మన రహదారిలో అనేక చీలికలు వస్తాము, ప్రతి ఒక్క దిశను ఎంచుకోవడం అవసరం. జీవితంలో మన ప్రస్తుత గమ్యము మనము తీసుకున్న మార్గముల ద్వారా నిర్ణయించబడుతుంది. మనం ఒకే ఒక ప్రత్యేకమైన మార్గంలో ఉంటే ఇప్పుడు మనం ఎక్కడ ఉంటామో లేదా ఇప్పుడు మనం ఏ పాత్రను కలిగి ఉంటామో చెప్పలేము.

నిర్ణయం తీసుకునే ప్రక్రియలో స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా జీవిత భాగస్వామి వంటి ఇతరులను చేర్చినట్లయితే ఎంపికలు మరింత క్లిష్టంగా మారతాయి మరియు మనము నియంత్రణను కోల్పోతాము. భవిష్యత్తు జీవితం కొరకు ఎంపికలు సాధారణంగా మన జీవితాలను ప్రభావితం చేసే సహోద్యోగులను పరిచయం చేస్తాయి. కానీ మన దైనందిన జీవితాలు మరియు ఉద్యోగాలపై నిర్ణయాత్మక ప్రభావాన్ని చూపగల ఈ ఎంపికలన్నింటికీ మించి, ఆత్మీయ రంగంలో మన ఎంపికలు ఈ జీవితంలో మన మార్గాన్ని మరియు ఆనందాన్ని మాత్రమే కాకుండా, మనము నిత్యత్వాన్ని ఎక్కడ గడపాలో కూడా నిర్ణయిస్తాయి.

**కొన్ని పాత నిబంధన నిర్ణయములు (ఎంపికలు)**

**(1) జీవితాన్ని ఎంచుకోండి**

ఆత్మసంబంధమైన ఎంపికలు చాలా ముఖ్యమైనవి కాబట్టి, బైబిలు వాటి గురించి తరచుగా మాట్లాడును. తన జీవితం చివరలో మోషే తన ప్రజలను ఈ విధంగా హెచ్చరించెను : "నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును, శాపమును నేను మీ యెదుటను ఉంచి, భూమ్యాకా శములను మీమీద సాక్షులుగా పిలుచుచున్నాను (ద్వితీయోప 30:19).

**(2) దేవునిని ఎంపిక చేసుకొనుము**

యెహోషువ వృద్ధుడు మరియు మరణానికి చేరువలో ఉన్నందున, అతను ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు వారి కోసం చేసిన దాని గురించి జ్ఞాపకం చేసెను. అప్పుడు అతను ఈ మాటలతో వారిని ఇలా ఉద్బోధించాడు: "యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి. మీరెవరిని సేవింప కోరికొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువా 24:15).

**(3) సరైన మార్గాన్ని ఎంచుకోండి**

కీర్తన 1:6 మన అంతిమ, ఎంపిక యొక్క ఫలితాన్ని ముందుగా చూపుతుంది: దేవుని మార్గాన్ని అనుసరించాలా వద్దా. "నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును, దుష్టుల మార్గము నాశనమునకు నడుపును" (కీర్తన 1:6).

**కొండమీద ప్రసంగంలోని ఎంపికలు**

ఆయన కొండమీదిప్రసంగంలో యేసు తన్ను వెంబడించుచున్న వారిని లోక సంబంధమైన కోరికలను అనుసరించడం మరియు దేవునికి సమర్పించుకొనిన జీవితాన్ని కొనసాగించడం మధ్య ఎంచుకోమని అడిగెను. భౌతిక సంపద మరియు భూసంబంధమైన వాటికంటే దేవునికి ప్రాధాన్యత ఇవ్వాలని మనం నిర్ణయించుకోవాలి. ఇద్దరు యజమానులచే ఎంపిక ద్వారా చెప్పెను (మత్తయి 6:24) : "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండ నేరడు". నీ ధనము యొక్క స్థానము నీవు వెళ్ళు చోటును తెలియజేయును – పరలోకము లేదా నరకము.

దేవునికి మరియు ప్రపంచానికి మధ్య మన చివరి ఎంపిక అనేది లోక సౌఖ్యం లేదా శక్తిని కోరుకునే బదులు, ఆత్మీయ దీనత్వం, దుఃఖం, సాత్వికము, నీతి కోసం ఆకలి, దయ, హృదయశుద్ధి మరియు సమాధానము వంటి లక్షణాలను స్వీకరించడం ద్వారా మన ఎంపిక ముందు ఉంటుందని యేసు బోధించెను. యేసు ప్రసంగం అంతర్గత ఉద్దేశాలు మరియు చర్యల వెనుక ఉన్న ప్రేరణల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. దీనర్థం మనం తప్పు చేసే బాహ్య చర్యలకు దూరంగా ఉండటమే కాకుండా పాపానికి దారితీసే అంతర్గత కోరికల నుండి కూడా జాగ్రత్త వహించాలి. యేసు మరియు ప్రపంచానికి మధ్య ఎంపిక చేసుకోవడానికి మనల్ని సవాలు చేసే అనేక రకాల ఉపమానాలతో యేసు ఈ పరిస్థితిని వివరించెను.

(1) మన ఉప్పు దాని యొక్క రుచిని కోల్పోకపోతే మాత్రమే మనం భూమికి ఉప్పుగా ఉండ గలమని యేసు చెప్పెను (మత్తయి 5:13).

(2) మన కాంతి దేవుని ప్రేమను ప్రతిబింబిస్తుంది మరియు దానిని దాచిపెట్టే బదులు ఇతరులకు కనిపించేలా మనం దానిని ప్రకాశింపజేస్తేనే ఆయనను మహిమపరచగలము (మత్తయి 5:14–16).

(3) మన పరలోక లక్ష్యం మరియు దేవునికి చేసే సేవ నుండి మనల్ని మరల్చడానికి ప్రయత్నించే అబద్ధ ప్రవక్తల పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి. వారు గొర్రెల దుస్తులలో తోడేళ్ళు, కానీ వారి యొక్క ఫలాలను బట్టి మనం వాటిని గుర్తించగలము (మత్తయి 7:15–20).

(4) మనం యేసును ఆత్మతో మరియు సత్యంతో ఆయన చిత్తానుసారంగా అనుసరించి, మన గురించిన వారికి ఆయన నామమును హృదయపూర్వకంగా ఒప్పుకుంటే తీర్పు దినమున మనం నిరాశ చెందము (మత్తయి 7:21–23).

క్రైస్తవ శిష్యత్వానికి సంబంధించి మనం చేసే అనేక ఎంపికలు ఇరుకైన మరియు విశాల మార్గములను గురించి యేసు చెప్పిన ఉపమానంలో చెప్పబడ్డాయి. పరలోకంలో యేసును చేరడానికి మన ప్రయాణంలో మనకు సహాయపడే ఈ ఉపమానంలోని కొన్ని అంశాలను మనం గమనిద్దాం.

**రెండు మార్గాలు (మత్తయి 7:13-14)**

**ఉపోద్ఘాతము**

మన జీవితాలను పుట్టుక నుండి మరణం వరకు ఒక ప్రయాణంగా చిత్రించవచ్చును. ప్రతి మానవుడు ఈ ప్రయాణంలో ఉన్నాడు, కానీ ప్రయాణం మరియు దాని ప్రయోజనం గురించి భిన్నమైన ఆలోచనలు ఉన్నాయి. మనం మతపరమైనవారమైనా లేకున్నా ఆత్మీయ ఆధ్యాత్మిక ప్రయాణంలో ఉన్నామని దేవుని వాక్యం మనకు బోధిస్తుంది. మన ప్రయాణంలో, మనము మన దిశ మరియు గమ్యాన్ని ప్రభావితం చేసే నిర్ణయములను తీసుకొంటాము.

జీవితంలో మన ప్రయాణంలో మనం ప్రయాణించడానికి రెండు మార్గములు లేదా త్రోవలుఉన్నాయని యేసు చెప్పెను. ప్రతి మార్గానికి దాని స్వంత ప్రారంభం ఉంటుంది మరియు ప్రతి దానికి స్వంత ముగింపు ఉంటుంది. ఒక మార్గం చాలా మందితో రద్దీగా ఉంటుంది, మరొకటి కొంతమంది మాత్రమే ప్రయాణించే మార్గం. ఇది ఎందుకు అని అర్థం చేసుకోవడం ముఖ్యం. “నా ప్రయాణం సరైన గమ్యానికి దారితీస్తుందా?” అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. మనం సరైన మార్గంలో ఉంటేనే అది నెరవేరుతుంది. రెండు మార్గాల గురించి యేసు ఏమి చెప్పాడో మనం గమనిద్దాం.

“ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కొనుగొనువారు కొందరే (మత్తయి 7:13–14).

**I. రెండు ద్వారములు**

**విశాలమైన ద్వారము**

యేసు వివరించిన రెండు ద్వారాలలో మొదటిది నాశనానికి దారితీసే మార్గానికి ప్రవేశం. ఇది దాని మార్గానికి సులభంగా ప్రవేశంను కలుగజేస్తుంది కాబట్టి ఇది వెడల్పుగా చెప్పబడింది. ఈ ద్వారం ద్వారా ప్రవేశాన్ని ఏ ప్రత్యేక అర్హతలు పరిమితం చేయబడలేదు మరియు ప్రవేశానికి ఎటువంటి సమర్పణ లేదా ప్రత్యేక ప్రయత్నం అవసరం లేదు. ప్రయాణంలో తీసుకువెళ్ళే సరుకులకు ఎటువంటి ఆటంకము లేకుండా అన్నియు తీసుకొని వెళ్ళునంతటి వెడల్పుగా వుండును. ఇది భౌతిక సంబంధమైనది, లోక సంబంధమైన మరియు దురాశల యొక్క ద్వార మై యున్నది. ఈ ద్వారం ద్వారా క్షమాపణలేని ఆత్మలు మరియు పక్షపాతము, అసూయ మరియు ద్వేషం యొక్క ఆలోచనలను కలిగి ఉన్న వ్యక్తులులోనికి ప్రవేశించుదురు.ఎందుకంటే ఈ ద్వారం వెడల్పుగా మరియు సులభంగా ప్రవేశం కల్పించును.

చాలా మంది వ్యక్తులు చివరికి దాని గుండా వెళతారు. ఒకే విధమైన వైఖరులు మరియు ఒకే గమ్యాన్ని కలిగి ఉన్న ప్రయాణికుల యొక్క పెద్ద సహవాసంతో కలిసి వారు తమ ప్రయాణాన్ని ముందుకు సాగిస్తారు.

**ఇరుకైన ద్వారము**

రెండవ ద్వారం దారితీసే మార్గం యొక్క ప్రారంభ బిందువును సూచిస్తుంది. ఇది ఒక చిన్న ద్వారం కంటే అని మనము గమనించగలము, అందుచేత వెడల్పు నుండి భిన్నంగా ఉన్నది క్రీస్తు మొదట పేర్కొన్న ద్వారం ఇది ఇరుకైనందున, ద్వారం ప్రయాణీకుడి ఆత్మీయ ప్రయాణానికి ఆటంకం కలిగించే ఎటువంటి భారాలను అనుమతించబడవు. స్వార్థం మరియు లోకమును వెనుక విడిచిపెట్టాలి – ఈ ద్వారం గుండా ఎటువంటి అపవిత్ర వైఖరులు లేదా స్వనీతి భావం ఉండకూడదు. యేసు వర్ణించిన రెండు ద్వారాలు జీవిత ప్రయాణానికి రెండు ప్రారంభ బిందువులు. రెండు ద్వారముల వెనుక రెండు విభిన్న గమ్యస్థానాలకు దారితీసే రెండు వేర్వేరు మార్గాలు ఉన్నాయి.

## II. రెండు మార్గములు

**విశాలమైన ద్వారము**

నాశనమునకు దారితీసే మార్గం విశాలమైనది ఎందుకంటే ఇది ప్రపంచంలోని అత్యధిక జనాభాతో రద్దీగా ఉంటుంది మరియు ప్రయాణికులు తమ ఇష్టానుసారంగా ప్రవర్తించడానికి మరియు వారు ఇష్టపడే జీవనశైలిని ఆస్వాదించడానికి ఈ మార్గం అనుమతిస్తుంది. తమ సహవాసంలో ఇతరులను సహించే విశాల హృదయముగల వ్యక్తులకు ఇది మార్గమైయున్నది.

**ఇరుకైన మార్గం**

విశాలమైన మార్గం కంటే చిన్న ద్వారం ఇరుకైన మార్గం మరింత నిర్బంధంగా ఉంటుంది. అనేక ప్రాపంచిక సుఖాలు మరియు అలవాట్లు వదిలివేయబడినందున ఇరుకైన మార్గంలో ప్రయాణం చాలా కష్టంగా వుండును. ఇది పాపము లేదా సరదాలు మాత్రం చేయు స్థలం కాదు. దీని యందు ప్రయాణం చేయడానికి నిరంతరం శ్రద్ధ వహించాల్సిన మార్గం. సాతాను గర్జించే సింహం వలె, ఎప్పుడైనా కనిపించవచ్చు, మరియు మన లక్ష్యం నుండి క్రైస్తవ యాత్రికుల దృష్టి మరల్చడానికి మార్గం వెంట శోధనలు ఉండును.

## III. రెండు గుంపులు

అనేకమందికి విశాలమైన ద్వారం విశాలమైన మార్గానికి తలుపులు తెరుస్తుంది, ఇది పెద్ద సంఖ్యలో ప్రయాణికులు కలిసి తమ ప్రయాణాన్ని చేపట్టడానికి అనుమతిస్తుంది. ఈ మార్గంలో ప్రజలు తమ జీవనశైలిని మార్చుకోకుండా ప్రయాణించవచ్చు మరియు వారు తమ ఇష్టానుసారంగా దుస్తులు ధరించవచ్చు, మాట్లాడవచ్చు మరియు ప్రవర్తించవచ్చు. ప్రారంభంలో ఇది చాలా సంతోషకరమైనదిగా వుండును. కాని చివరలో చాలా విచారాలు తలెత్తుతాయి.

**కొద్దిమంది**

కొంతమంది ప్రయాణికులు ఇరుకైన ద్వారం మార్గాన్ని కనుగొందురు, ఎందుకంటే ఎక్కువ మంది ప్రజలు దాని కోసం వెతకరు. ఇరుకైన మార్గంలో ప్రయాణాన్ని ప్రారంభించిన చాలా మంది దానికి బదులుగా విశాలమైన మార్గంలో ప్రయాణించాలని నిర్ణయించుకుంటారు. చాలా మంది ప్రజలు దేవుని వైపుకు వెళ్లని మార్గాన్ని ఎంచుకున్నారని భూచరిత్ర రుజువు చేస్తుంది. నోవహు కాలపు జలప్రళయంలో ఎనిమిది మంది తప్ప మిగిలిన వారందరూ చనిపోయారు మరియు మోషే నాయకత్వంలో ఈజిప్టు నుండి బయలుదేరిన చాలా మంది ప్రజలు కనాను చేరుకోవడంలో విఫలమయ్యారని గమనించుకొనుము. ఒక ఆదివారం ఉదయం ఆరాధన కార్యక్రమాల్లో ఎంత మంది ఉన్నారు మరియు ఎంత మంది లేరు అని గమనించండి. ఈ గణాంకాలు మనకు సూచన ప్రాయంగా ఉన్నాయి.

**IV. రెండు గమ్యస్థానాలు**

**నాశనము**

నాశనముకు దారితీసే మార్గం విశాలమైనది. దేవునిని ఎరుగని మరియు సువార్తను పాటించని వ్యక్తులు ఈ మార్గాన్ని అనుసరించారు. వారి జీవితాల్లో, వారు ఆత్మీయ విషయాలపై పెద్దగా పట్టించుకోలేదు. వారు విశాలమైన ద్వారం గుండా వెళ్ళారు మరియు విశాలమైన మార్గంలో బయలుదేరారు. ఇప్పుడు వారు తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు, దీనిని యోహాను "అగ్ని గుండము" (ప్రకటన 20:15) అని వర్ణించెను. చాలా మంది ప్రజలు ఈ గమ్యాన్ని చేరుకుంటారు, ఎందుకంటే మార్గం చాలా సులభం, మరియు వారు బైబిలు హెచ్చరికలను పట్టించుకోలేదు. అంతేకాకుండా, సాతాను చివరి వరకు మార్గాన్ని ఆకర్షణీయంగా వుంచుతాడు.

**జీవము**

ఇప్పుడు కొందరు మాత్రమే నిత్యజీవ గమ్యస్థానానికి చేరుకున్నారని యేసు వెల్లడించాడు. ఈ విశ్వాసులు పాపం నుండి విముక్తి పొందారు (రోమా 6:3-7) నీతికి దాసులుగా మారారు (రోమా 6:17-18). వారి ప్రయాణం ముగిసే సమయానికి, "నా తండ్రిచేత ఆశీర్వదించబడిన వారలారా, రండి, లోకము పుట్టినది మొదలుకుని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" (మత్తయి 25:34). అని యేసు చెప్పడం వారు విన్నారు. ఇది జీవితంలో ఎంతో ఆశతో కోరుకునే లక్ష్యమై యున్నది. కానీ లోకాన్ని ప్రేమించుట చాలా మంది వ్యక్తులను ఈ గమ్యానికి దారితీసే మార్గాన్ని తీసుకోకుండా చేయుచున్నది.

**ముగింపు**

యోహాను 14:1-6లో యేసు తన శిష్యులకు తాను వెళ్ళిపోతున్నానని చెప్పెను, అయితే తాను తిరిగి వచ్చి వారిని తనతో పాటు పరలోకానికి తీసుకెళ్తానని చెప్పెను. "ఆయన నేనే "మార్గం, సత్యం మరియు జీవం" అని మరియు ఆయన ద్వారా తప్ప ఎవరూ దేవుని యొద్దకు రాలేరని వారికి హామీ ఇచ్చెను. ఇంతకుముందు, యేసు తనను తాను "గొర్రెల దొడ్డికి ద్వారం" ఆయన "మంచి కాపరిని" అని చెప్పుకొనెను (యోహాను 10:9-11). ఇరుకైన దారిలో నడవడం అనేది, యేసును గొర్రెల కాపరి మరియు రక్షకునిగా హత్తుకోవడం మరియు "నీ వాక్యం నా పాదాలకు దీపం, నా త్రోవకు వెలుగు" (కీర్తన 119:105) అని ప్రకటించడం ఒక నిర్ణయమైయున్నది. యేసు మన ప్రయాణంలో మనల్ని నడిపిస్తాడు మరియు ఓదార్పునిస్తాడు, అది మరణం యొక్క ఛాయ గల లోయలో నడిపించును (కీర్తనలు 23:4). నిత్యజీవానికి దారి తీసే ఇరుకైన మార్గంలో మనం యేసును వెంబడిద్దాం.

# ధనవంతుడు మరియు లాజరు యొక్క ఉపమానము

(లూకా 16:19-31)

**ఉపోద్ఘాతము**

లూకా సువార్త లేఖనములోని ఈ విభాగంలో, దేవుని సేవలో డబ్బును నిజాయితీగా ఉపయోగించడం గురించి యేసు బోధించెను. ఆయన శిష్యత్వానికి అయ్యే వెల గురించి మాట్లాడెను (14:25-33), ఇందులో యేసును కుటుంబం కంటే మరియు ఒకని జీవితం కంటే ముందు ఉంచడం కూడా ఉండును. శిష్యత్వంలో డబ్బుతో సహా వనరులను తెలివిగా ఉపయోగించడం కూడా ఉంటుంది. అతను తెలివిగల గృహనిర్వాహకుని యొక్క ఉపమానాన్ని చెప్పెను (16:1-13). మరియు డబ్బును యజమానిగా లేదా దేవుడిగా మార్చడం గురించి హెచ్చరించెను (16:13).

ఆయన శ్రోతలలో మనం యేసు యొక్క శాశ్వత విరోధులైన పరిసయ్యులను మళ్లీ కనుగొందుము. ఈ సందర్భంగా, వారు ఆయన సందేశాన్ని అపహాస్యం చేసి తిరస్కరించారు- అది అబద్ధమనికాదు, వారు డబ్బును ప్రేమిస్తారు. దేవునికి వారి హృదయాలు తెలుసునని, ఇతరుల దృష్టిలో తమను తాము సమర్థించుకోవడానికి ప్రయత్నించడం పనికిరాదని యేసు వారిని హెచ్చరించెను (16:15). ట్రెంచ్ అనునతను ఈలాగు చెప్పెను, (162) పరిసయ్యుల దురాశలు దేవునిపై మరియు దేవుని వాక్యంపై వారి అవిశ్వాసం యొక్క పర్యవసానంగా గుర్తించబడ్డాయి. అందువల్ల, వారి హృదయం ఈ లోకంపై స్థిరపడింది. విశ్వాసానికి మాత్రమే తెలిసిన ఆ అదృశ్య లోకాన్ని విశ్వసించడానికి నిరాకరించారు, వారు జీవించేటప్పుడు చూడటానికి నిరాకరించిన వాస్తవాన్ని చాలా ఆలస్యంగా అనుభవించారు.

తాను చెప్పేది సత్యమని తెలియజేయుటకు యేసు ఒక ధనవంతుని గురించి మరొక ఉపమానాన్ని చెప్పాడు, ఆయన తరచుగా ఉపయోగించే ఉపమానం. స్వీయ సంతృప్తి కోసం మాత్రమే జీవించే మరియు వారి "మంచి సంగతులను" (16:25) ఇతరుల ప్రయోజనం కోసం ఉపయోగించడాన్ని నిర్లక్ష్యం చేసే వ్యక్తుల భయంకరమైన ముగింపును వివరించడం ఆయన లక్ష్యమైయున్నది.

**ఉపమానములో కథ**

యేసు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న ఒక ధనవంతుని గురించి చెప్పెను, అయితే లాజరు అనుపేదవాడు తన గేటు వెలుపల పారవేసిన వాటి కోసం వేడుకుంటున్నాడు. వారిద్దరూ చనిపోయినప్పుడు (అందరికి జరుగునట్లు), ధనవంతుడు మేల్కొని వేధించే ప్రదేశంలో తనను తాను చేర్చుకొనియున్నాడు. అతను అబ్రాహాము యొక్క రొమ్మున ఆశీర్వదించబడిన లాజరును చాలా దూరం నుండి చూచెను. తన బాధ నుండి ఉపశమనం పొందేందుకు లాజరును తన వద్దకు పంపమని ఆ వ్యక్తి అబ్రాహామును వేడుకునెను. అతను మరియు లాజరు జీవించినప్పుడు తెలిసిన పరిస్థితులు మరణానంతరం తారుమారు అయ్యాయని, లాజరు ఓదార్పు పొందుతున్నాడు, తాను ఇప్పుడు బాధపడుతున్నానని అబ్రహం ఆ వ్యక్తికి గుర్తుచేసెను. అంతేకాకుండా, లాజరు అతనిని చేరుకోలేకపోయాడు ఎందుకంటే వారి మధ్య ఒక పెద్ద మరియు దాటలేని అఘాదం ఉంది. అతడు తన కుటుంబం గురించి ఆలోచిస్తూ, అతను లాజరును వారిని హెచ్చరించడానికి పంపమని అడిగెను, తద్వారా వారు వేదనలో తన బాధలను పంచుకోరు. మోషే మరియు ప్రవక్తల మాటలు వింటేనే అతని కుటుంబం వేదన నుండి తప్పించుకోగలదని అబ్రహాము జవాబిచ్చెను.

**ఉపమానం, చారిత్రకమా లేదా కల్పితమా?**

ధనవంతుడు మరియు లాజరును గూర్చినది యేసు యొక్క ఉపమానం ఈ తరగతులలో చేర్చబడెను. అయినప్పటికీ ఇది ఇతర ఉపమానాలలో కనిపించని కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నది.

(1) లూకా ఈ కథను ఉపమానం అని పిలవలేదు. (2) యేసు చెప్పిన ఈ కథలో మాత్రమే పాత్రల పేర్లు ఉన్నాయి. (3) ఉపమానాలు "పరలోకపు అర్థంతో భూసంబంధమైన దృష్టాంతములు"గా నిర్వచించబడ్డాయి. ధనవంతుడు మరియు లాజరు కథ భూసంబంధమైన పోలిక లేకుండా నేరుగా ఆత్మీయ సత్యాన్ని అందిస్తుంది. (4) ఉపమానాలకు విరుద్ధంగా, మరణానంతర జీవితం ఎక్కువగా కథకు నేపథ్యమై యున్నది. ఇది "భూమిపై అర్థంతో కూడిన పరలోకపు కథ."

మరోవైపు, ఈ కథ దాని మునుపటి ఉపమానం వలె ప్రారంభమవుతుంది మరియు దానితో అనుసంధానించబడింది: "ఒక ధనవంతుడు ఉన్నాడు" (16:1,19). దీని కోసం మరియు ఇతర కారణాల వల్ల, ఈ కథ కొన్నిసార్లు అనేక లక్షణాలను మిళితం చేసే ప్రత్యేక తరగతి కథనాలకు చెందినదిగా కేటాయించబడుతుంది. "కథ దాని స్వంత సందేశంగా కనిపిస్తుంది, ఇది ప్రత్యేకంగా సమాధికి అవతల నుండి వస్తుంది. ఇది చరిత్ర మరియు ఒక ప్రత్యేక విధమైన ఉపమానం (cf. R.L. Whiteside, Bible Studies, Vol. 4, p. 424)" అని మేము నిర్ధారించాము" (Earnhart. 149).

ఏది ఏమైనప్పటికీ, ఈ కథనం ఒక కల్పిత కథ కాదు, ఎందుకంటే అన్ని ఉపమానాల వలె, ఇది నిజంగా జరిగే సంఘటనలను వివరిస్తుంది. అంతకు మించి, ఇది సమాధికి మించిన జీవితం గురించిన ముఖ్యమైన వాస్తవాలను ఈ చిన్న, అసాధారణమైన క్లుప్త కథ నుండి అందుబాటులో ఉన్న వాస్తవాలను బోధిస్తుంది. యేసు తన కథనాన్ని మూడు భాగాలలో అందించాడు, అది ఇద్దరు వేర్వేరు వ్యక్తుల జీవితాలు మరియు విధిలో అసమానత మరియు మరణంలో వారు పంచుకున్న సాధారణతను వివరిస్తుంది.

**I. విభిన్న జీవితములు**

యేసు తన శ్రోతలలోని వివిధ రకములైన హృదయాలను మరియు మనస్సులను చేరుకోవ డానికి, ఆర్థిక స్థితి యొక్క రెండు విభిన్న స్థితులను వివరించెను: ఒక వ్యక్తి ధనవంతుడు మరియు మరొకడు పేదవాడు. ధనవంతుడు తన కొట్లతో జీవిత విలాసాలను అందించే సంపదతో సమృద్ధిగా ఉన్నాడు. అతను అత్యంత ఖరీదైన మరియు నాగరీకమైన దుస్తులను ధరించెను మరియు అతని బల్లమీద అతనికి సున్నితమైన మరియు రుచికరమైన ఆహారాన్ని సమృద్ధిగా అందించబడును. రాజులు అసూయపడేంతగా మరియు లోకంలో ఏ సంతోషమైన అడిగితే అతనికి లభించేది. ఖచ్చితంగా, ఇంటి వాకిట దగ్గర నిస్సహాయంగా పడి ఉన్న పేదవాడి గురించి అతనికి తెలుసు, కానీ ఆ దురదృష్టవంతుడి పట్ల అతనికి కనీస గౌరవం గురించిన ప్రస్తావన లేదు. తన తోటి మనిషి అవసరాన్ని తీర్చడం ద్వారా అదనపు మరియు విలాసవంతమైన అతని దినచర్యకు ఎటువంటి ఆటంకము వుండదు.

ధనవంతుడు తన సమృద్ధిని ఉపయోగించని ఉదాహరణను మనం చూస్తున్నాము, అందులో అతను తన సంపదను తన తోటి మనుషులను నిర్లక్ష్యం చేసి వృధా చేసుకుంటాడు, వారిలో కొందరికి ఏమీయు లేదు. ధనవంతుడు దేవునితో స్నేహం చేయడు, తద్వారా అతను శాశ్వతమైన నివాసాలలోకి స్వీకరించబడతాడు. అతను తన సంపదను తన సొంతం అని ఉపయోగించు కుంటాడు మరియు దానిలో దేనినీ దేవునికి లేదా మనిషికి ఇవ్వడు.

ఇందుకు పూర్తివిరుద్ధంగా, యేసు తన శ్రోతలకు లాజరు యొక్క వ్యక్తిత్వాన్ని చూపించెను. కడు పేదరికం యొక్క ఇబ్బందిని అనుభవిస్తున్నాడు మరియు తన కొద్దిపాటి రోజువారీ ఆహారాన్ని అందించడానికి ఇతరుల దయపై ఆధారపడుతున్నాడు. బహుశా తనను తాను కదిలించలేనంత బలహీనంగా ఉన్నందున, అతను ధనవంతుడి ఇంటివాకిట వద్ద ఉంచబడ్డాడు, అక్కడ అతను భోజనపు బల్ల నుండి పడిపోయిన లేదా సేవకులచే అప్పుడప్పుడు విసిరివేయబడిన ముక్కలలో కొంత పొందగలడు.

అతని పరిస్థితి దయనీయంగా ఉంది, అతని శరీరం ఆకలి మరియు వ్యాధితో నిరుపయోగంగా పడి వున్నది. బాధ నుండి అతనికి ఏకైక ఉపశమనం అతని పుండ్లను కుక్కలు నాకుట ద్వారా అందించబడుచున్నది.

**II. మరణము సహజము**

ధనవంతుడు మరియు లాజరు యొక్క భూసంబంధమైన జీవితాలలో చాలా తేడాలు ఉన్నప్పటికీ, వారు ఒక సాధారణ మరియు సమానమైన సంఘటనను పంచుకుంటారు: వారిద్దరూ మరణిస్తారు. లాజరు కోసం, మరణం అనేది కోరిక మరియు కష్టాల నుండి ఆహ్వానించే విడుదల. తన విలాసవంతమైన అస్తిత్వాన్ని ఇంకా చాలా సంవత్సరాలు ఆస్వాదించాలనుకునే ధనవంతుడు, తన సంపద తన జీవితాన్ని ఒక్క గంట కూడా పొడిగించలేదని తెలుసుకుంటాడు. లాజరు యొక్క శరీరం సమాధి చేయబడిన ప్రస్తావన లేదు, కానీ పరదేశులోని దేవదూతలు అతని ఆత్మతో పరదైసుకి వెళ్ళిరి. ధనవంతుడికి విస్తృతమైన మరియు ఖరీదైన అంత్యక్రియలు నిర్వహించబడవచ్చును, కానీ అతని సంపద ఉన్నప్పటికీ, లేదా బహుశా దాని కారణంగా, అతను వేదనలో వుండటం కోసం వెళ్ళియున్నాడు.

**III. విభిన్నమైన గమ్యములు**

మరణం తర్వాత, ఇద్దరు వ్యక్తుల పరిస్థితులు నాటకీయంగా తారుమారయ్యాయి. ఇద్దరూ "మృతులలోక"మైన పరదైసులో తమను తాము కనుగొన్నారు, అక్కడ మరణించిన వారి ఆత్మలు మరణం తర్వాత తాత్కాలికంగా నివసిస్తాయి. లాజరు పరదైసులో ఓదార్పు పొందాడు, అయితే ధనవంతుడు చాలా బాధలతో బాధపడుతున్నాడు (లూకా 16:23, 25). లాజరు పరదైసులో పొందుచున్న కృపను ధనవంతుడు గుర్తించి కూడా కొంత బాధపడుచున్నాడు, అటువంటి జాలిని అతను మరియు లాజరు జీవించియున్నప్పుడు చూపించియుండవలసింది.

యేసు చెప్పిన వివరణ ఆధారంగా, పరదేశులో రెండు భాగములు ఉన్నాయి. పాపులు ఆత్మలు నివసించే వేదన స్థలం ఉంది మరియు "పరదైసు" అని కూడా పిలువబడే "అబ్రహాము యొక్క రొమ్మున అనుకొను స్థలం" నీతిమంతులచే నిండియున్నది, తీర్పు రోజు వరకు చనిపోయిన వారి పునరుత్థానం చెందు వరకు చనిపోయిన వారందరూ పాతాళంలో ఉంటారు. కొందరు ఆశీర్వదించబడుదురు మరియు శిక్షించబడుదురు (యోహాను 5:28-29).

పరదైసు మరియు తీర్పు దినము యొక్క పోలిక, తీర్పు రోజున దేవుడు తన తీర్పును ప్రకటించకముందే, మరణం యొక్క శాశ్వతమైన విధిని నిర్ణయిస్తుందని సూచిస్తుంది. తనకు మరియు లాజరుకు మధ్య అగాధం ఉందని మరియు దానిని దాటలేమని యేసు ధనవంతుడికి చెప్పెను. కాబట్టి మన విధి మరణంతో మూసివేయబడిందని మనం యేసు నుండి నేర్చుకుంటాము. మరణానంతర జీవితంలో ఎటువంటి నిబంధన ఆత్మీయ స్థితిని మార్చడానికి అనుమతించదు. చనిపోయిన వారందరూ తీర్పులో దేవుడు మరియు యేసు ముందు రెండు గుంపులుగా కనిపిస్తారు: నీతిమంతులుగా లేదా పాపులు, మేకలుగా ప్రాతినిధ్యం వహిస్తారు (మత్తయి 25:32-33). పాపులు నిత్య శిక్షకు పోవుదురు, నీతిమంతులు నిత్యజీవానికి పోవుదురు" (మత్తయి 25:46).

**ముగింపు**

ఈ కథలోని రెండు ప్రధాన పాత్రలలో, బహుశా మరింత తేలికగా గుర్తుపెట్టుకునేది లాజరు, దయగల మరియు నిస్సహాయ పేదవాడుగా పుండ్లతో కప్పబడి ఉండెను. కానీ యేసు తన దృష్టిని ధనవంతుడిపై కేంద్రీకరించాడు మరియు లాజరు పట్ల అతని వైఖరిని ఖండించాడు. ధనవంతుడి అధిక మరియు విలాసవంతమైన జీవితము నిత్యత్వంలో దుఃఖంలో ముగుస్తుంది.

ఎందుకంటే అతనికి తన బాధలో ఉన్న తోటి మనిషి పట్ల ప్రేమలేదు. ఈ స్పష్టమైన మరియు ముఖ్యమైన ఈ పాఠంతో పాటుగా, అనేక ఇతరమైనవి పరిగణనలోకి తీసుకోవలసినవి.

1. మానవుడు ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు. అతను లోకాన్ని సంపాదించి, తన ఆత్మను పోగొట్టుకుంటే, అతని నష్టం నిత్యమైనది (మార్కు 8:36). పరిసయ్యులు తమను తాము పరిశుద్ధతకు ఉదాహరణలుగా చూపించుకున్నప్పటికీ, వారు తమను తాము-నీతిమంతులుగా మరియు యూదులలోని పేదల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు.
2. వేదనకు మార్గం స్వార్థంతో ప్రారంభమవుతుంది, అయితే ఇతరుల అవసరాలకు అంకితమైన జీవితం మరణానంతర జీవితంలో దేవుని ఆశీర్వాదాలతో బహుమతిని పొందుతుంది (మత్తయి 25:34-36).
3. భవిష్యత్తులో, ఆత్మ కొనసాగుతుంది - అనుభూతి, తెలుసుకోవడం, చూడటం, ఆలోచన మరియు గుర్తుంచుకోవడం. ఈ బోధ మన ఆనందానికి లేదా మన హింసకు సహాయం చేస్తుంది. భూసంబంధమైన జీవితం యొక్క పశ్చాత్తాపం తీవ్ర దుఃఖానికి దారితీస్తుంది, కానీ మరణం తర్వాత విచారించదగిన సంఘటనల జ్ఞాపకం అనూహ్యమైన దుఃఖాన్ని కలిగిస్తుంది ఎందుకంటే గాయపడిన లేదా నిర్లక్ష్యం చేయబడిన వారికి తిరిగి ఇవ్వడం సాధ్యం కాదు.
4. పరలోకం మరియు నరకం వాస్తవాలు, మన శాశ్వతమైన విధి ధనము లేదా పేదరికంపై ఆధారపడి వుండదు, కానీ యేసుక్రీస్తుతో మనకున్న సంబంధంపై ఆధారపడి ఉంటుంది. దేవుడు సృష్టి నాశనాన్ని ఆలస్యం చేస్తున్నాడు, తద్వారా తన కుమారుని రాకడకు మనకు సమయం ఉంటుంది (2 పేతురు 3:9).
5. మరణించిన రోజు అనేది ఒక వ్యక్తి యొక్క తీర్పు దినం, ఎందుకంటే ఆత్మ యొక్క శాశ్వతమైన విధి మరణ సమయంలో ఒకరి ఆత్మీయ స్థితి ద్వారా నిర్ణయించబడుతుంది. భూసం బంధమైన జీవితం ముగిసిన తర్వాత ఆత్మీయ స్థితిలో మార్పు కోసం ఎటువంటి అవకాశము లేదు. పాపక్షమాపణ మరియు ఇతర “రెండవ అవకాశం” సిద్ధాంతములకు సంబంధించిన బోధనలు తప్పుడు బోధలు, ఇవి హృదయం, ఆత్మ, మనస్సు మరియు శక్తితో మరణించే వరకు దేవుణ్ణి ప్రేమించి సేవించాలనే సంకల్పాన్ని మాత్రమే తగ్గించగలవు (మార్కు 12:30).
6. ధనవంతులు నరకానికి, పేదవారు స్వర్గానికి వెళతారని బోధించడానికి ఈ ఉపమానం ఉపయోగించబడింది. ధనం ఆధ్యాత్మిక బాధ్యతల నుండి దృష్టి మరల్చగలదనేది నిజం అయితే (లూకా 18:25), అబ్రాహాము పరదైసులో ఉన్నాడు, వేదనకరమైన స్థలంలో లేడు, మరియు అతను తన భూసంబంధమైన జీవితంలో చాలా ధనవంతుడు. పేదరికం అనేది ఒక అవకాశం కాదు, ధనం కూడా నేరం కాదు అని కూడా మనం గమనించాలి. కొంతమంది సోమరితనం కారణంగా పేదలు, చాలా మంది ధనవంతులు దయ మరియు దయగలవారు. ధనవంతుడు మరియు లాజరు యొక్క ఆత్మీయస్థితిని నిర్ణయించే అంశం ధనం కాదు, లేదా ధనం లేకపోవడం కాదు. వారి గమ్యంలో తేడా వారి జీవితానికి సంబంధించినది. లాజరు బాధల పట్ల ధనవంతుని నిర్లక్ష్యపు ఉదాసీనత అతని ప్రవర్తనను ఖండిస్తుంది, అతని ధనమును కాదు. లాజరు కూడా దేవుని సృష్టించిన వారిలో ఒకడు, అతను తనను తాను పోషించుకోవడానికి పని చేయలేకపోయాడు కాబట్టి అతనిపై జాలి చూపు అవకాశమును ధనవంతుడు పోగొట్టుకున్నాడు.

*Adapted from Keith Sharp*

# తలాంతులను గూర్చిన ఉపమానము

**(మత్తయి 25:14-30)**

**ఉపోద్ఘాతము**

ఈ ఉపమానాన్ని యేసు తన పరిచర్య ముగిసే సమయానికి "యుగాంతము" సందర్భంలో చెప్పెను, ఇది తీర్పు రోజు మరియు సృష్టి నాశనానికి సంబంధించిన పదం. సమయము ముగిసిన తరువాత, యేసు తన సేవకులను సమకూర్చి పరలోకానికి తీసుకెళ్ళి అదే సమయంలో దేవునికి రాజ్యాన్ని అప్పగించును (1 కొరింథీ 15:24). యేసు తన శిష్యులకు యెరూషలేము నాశనం మరియు లోకము అంతం గురించి చెబుతూ ఉండెను. (మత్తయి 24:1-51). ఆ సమయం ఎప్పుడు వస్తుందో దేవునికి తప్ప మరెవరికీ తెలియదని (మత్తయి 24:36) మరియు శిష్యులు "మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుక మీరును సిద్ధముగా ఉండుడి" (మత్తయి 24:44) ప్రకటించబడని క్రీస్తు స్వరూపం మత్తయి సువార్త (24:36-39, 42-44, 48-51; 25:5-6, 13) ద్వారా తరచుగా నమోదు చేయుబడిన సమాచారమైయున్నది.

మనం ఇప్పుడు పరిశీలిస్తున్న ఉపమానం, అంజూరపు చెట్టు (మత్తయి 24:32-36) మరియు పదిమంది కన్యలు (మత్తయి 25:1-13)తో వ్యవహరించే ఉపమానాలను అనుసరిస్తుంది మరియు వాటితో అనేక లక్షణాలను పంచుకుంటుంది. ఈ ముగ్గురి యుగాంతపు ఉపమానాలలో, ప్రభువు యొక్క ప్రకటించబడని తిరిగి రావడానికి సిద్ధంగా ఉండాలని మేము హెచ్చరించాము. పదిమంది కన్యలు మరియు తలాంతులకు సంబంధించిన ఉపమానాలు ముఖ్యంగా ప్రవర్తనలో తేడాలు మరియు ప్రభువు తిరిగి రావడానికి సిద్ధమగుటను గూర్చి వ్యవహరిస్తాయి. యేసు ఈ ఉపమానాలను ఒకదాని తర్వాత ఒకటిగా చెబుతున్నప్పుడు, ఆయన సందేశంలో అత్యవసరత పెరిగింది. ఆయన ఎప్పుడూ ఉన్నతమైన బాధ్యతలు మరియు మరింత తీవ్రమైన సమస్యలపై దృష్టిపెట్టును.

పదిమంది కన్యలతో పోల్చితే, తలాంతులకు సంబంధించిన ఉపమానంలో నిరీక్షణ ఎక్కువ ఉంటుంది. ఇక్కడ మనకు ఖచ్చితమైన విశ్వాసం ఉంది. కర్తవ్యం కేవలం చూడటం కాదు, శ్రద్ధతో పనిచేయడం, మరియు బహుమతులు మరియు శిక్షలు ఎక్కువగా వున్నవి. మనము రాజ్యం యొక్క ఆనందాలు మరియు వాటిని కోల్పోయే అవకాశం నుండి, రాజ్యం యొక్క తీవ్రమైన విధులకు మరియు విధేయత మరియు నిర్లక్ష్యాన్ని బట్టి గొప్ప ఘనత మరియు తీవ్రమైన శిక్షలు వుండును. (Pulpit Commentary,p. 495).

**I. ఉపమానము యొక్క కథ**

**యజమానుడు దూరదేశము వెళ్ళెను**

ఒక పెద్ద ధనవంతుడైన యజమాని దూరదేశం వెళ్ళెను మరియు అతని ముగ్గురు దాసులను తన ధనమునకు కాపాలాదారులుగా వుంచెను. అతను దాసులకు సామర్థ్యమును బట్టి వివిధ మొత్తాలను అప్పగించెను, తలాంతులు సామర్థ్యము అనేది బరువు యొక్క కొలత, సాధారణంగా

వెండి లేదా బంగారం బైబిలు నందలి తలాంతును సుమారు 29 కిలోగ్రాములు లేదా 63 పౌండ్ల బరువును కలిగి ఉంది మరియు అనేక సంవత్సరాల జీతానికి సమానమైనది. ఒక దాసుడు ఐదు తలాంతులు, మరొకరు రెండు తలాంతులు, మూడవ దాసుడు ఒక తలాంతు పొందుకొనిరి.

**మాస్టర్ యొక్క అంచనాలు**

యజమానుడు తన ఆస్థిని ఇచ్చివేసేందుకు ప్రత్యేక సూచనలు ఇవ్వలేదని మనం గమనించాలి. దాసులు తదుపరి చర్యలు అతను తన డబ్బును కాపాడుకోవడమే కాకుండా దానిని పెట్టుబడి పెట్టాలని మరియు అతనికి లాభం సంపాదించాలని ఆశిస్తున్నట్లు సూచిస్తు న్నాయి. ముగ్గురు దాసుల నుండి యజమాని వేర్వేరు అంచనాలను కలిగి ఉన్నాడని ఉపమానం యొక్క సందర్భం చెబుతుంది, అతను వారికి వేర్వేరు ఆస్థులను అప్పగించెను.

**యజమానుడు తిరిగి వచ్చుట**

యజమానుడు ముందుగా చెప్పకుండా తిరిగి వచ్చి వారి బాధ్యతలకు సంబంధించిన లెక్క అప్పజెప్పాలని తన దాసులతో చెప్పును. దాసుల సామర్థ్యాలు మరియు నమ్మకత్వం గురించి యజమాని యొక్క ప్రాథమిక అంచనా వారు అతని డబ్బును నిర్వహించడాన్ని నివేదించినప్పుడు సమర్థించబడుతుంది. ఐదు తలాంతులు పొందిన దాసుడు తాను పొందిన దానికంటే రెట్టింపు డబ్బు యజమానికి తిరిగి ఇచ్చెను. రెండు తలాంతులు పొందిన దాసుడు కూడా యజమాని డబ్బును రెట్టింపు చేశాడు. మూడవ దాసుడు భూమిలో పాతిపెట్టి లాభం లేదా నష్టం లేకుండా అతను అందుకున్న అదే మొత్తాన్ని తిరిగి ఇచ్చెను.

**యజమానుని స్పందన**

ప్రతి దాసుడు తన గృహనిర్వాహకత్వపు లెక్క అప్పగించిన తరువాత, బహుమతులు మరియు శిక్షలు తదనుగుణంగా పంపిణీ చేయబడతాయి. ఐదు తలాంతులు మరియు రెండు తలాంతులు పొందిన దాసులు యొక్క నిర్వహణ పట్ల యజమాని సంతోషించెను. ప్రతిఫలంగా, వారికి బాధ్యతాయుతమైన పదవులు ఇవ్వబడెను మరియు వారి యజమాని యొక్క ఆనందంలో పాలుపొందుటకు అనుమతించబడ్డారు. ఒక తలాంతు పొందిన దాసుడు అందుకున్నట్లే తిరిగి ఇచ్చినప్పుడు, అతను తన చర్యను సమర్థించుకోవడానికి ప్రయత్నించెను. అతను అన్యాయం మరియు క్రూరమైనవి అని స్పష్టమైన సమర్థన లేకుండా అతను నిందించిన యజమానిపై తన బలహీనమైన గృహనిర్వాహకత్వము యొక్క నిందను వేయడానికి ప్రయత్నించెను. అలా చేయడం ద్వారా, ఒక తలాంతు ఉన్న వ్యక్తి తన సోమరితనాన్ని మరియు బాధ్యత లేకపోవడాన్ని ప్రదర్శించెను.

యజమాని యొక్క ప్రతిచర్య తక్షణమే మరియు ఊహించదగినది. లాభదాయకం లేని దాసుడు శిక్షించబడతాడు, మోసం లేదా దొంగతనం కోసం కాదు, కానీ విధిని నిర్లక్ష్యం చేసినందుకు. అతను యజమానుని కఠినంగా మరియు అన్యాయంగా భావించాడు.

ఇది నిజమో కాదో గాని అతను యజమాని యొక్క నిరాశ మరియు కోపాన్ని నివారించడానికి అతనికి అప్పగించిన తలాంతుపై కనీసం కొంచెం లాభం పొందేలా అన్ని చర్యలు తీసుకొని యుండవలసింది.

### II. అన్వయింపు

ప్రభువు తిరిగి వస్తాడని ఎదురుచూస్తున్నప్పుడు మనం ఏమి చేస్తున్నాము? ఈ ఉపమానం మనకు బోధిస్తుంది, మనమందరం దేవునికి మన సేవలో నమ్మకంగా ఉండాలని ఆయన కుమారుని తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాము. క్రీస్తు యజమానికి ప్రాతినిధ్యం వహిస్తాడు మరియు దాసులు మనందరికీ ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ఉపమానం ప్రతి క్రైస్తవుడు తనకు లేదా ఆమెకు ప్రాతినిధ్యం వహిస్తున్న సేవకులను గుర్తించడంలో సహాయపడటానికి రూపొందించబడింది మరియు ఈ సమయంలో మనం యజమానుని సేవలో ఏమి చేస్తున్నామో దానిపై ఆధారపడి ఉంటుంది.

### మనకు ఉన్నదంతా దేవుడిచ్చినది

"శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతివరమును ... తండ్రి యొద్ద నుండి వచ్చును" (యాకోబు 1:17). దేవుడు ప్రాణులన్నిటికి సూర్యరశ్మి మరియు వర్షం వంటి కొన్ని ఈవులను ఉచితముగా అందించుచున్నాడు (మత్తయి 5:45). కానీ ఆయన తన ఆత్మీయవరములను తన పిల్లల కోసం ఉంచాడు మరియు ఆయనను మహిమపరచడానికి మనం వాటిని ఉపయోగించాలని ఆశిస్తున్నాడు (మత్తయి 5:16). అవివేకమైన మరియు అన్యాయమైన దాసుడు తన స్వంత కీర్తికోసం దేవుని వరములను ఉపయోగించుకొనెను మరియు వాటితో దేవునిని గౌరవించడంలో విఫలమయ్యెను.

### మనకు దేవుడు తన వరములను మనము ఉపయోగించ గల సామర్థ్యాన్ని బట్టి అనుగ్రహించును

పౌలు తరచుగా ఇలా చెప్పెను బోధించుటకు "నాకు అనుగ్రహింపబడిన కృప"ను మాట్లాడుటకు లేదా దేవుని పని చేయుటకు ఉపయోగించితిని ఎందుకనగా ఆయన పట్ల దేవుడు కృప చూపెను : "నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీలో నున్న ప్రతివానితోను చెప్పుచున్నాను" (రోమా 12:3). "దేవుడు నాకనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని" (1 కొరింథీ 3:10). విధేయులైన క్రైస్తవులందరికి సూచనగా కూడా ఈ పదాన్ని ఉపయోగించారు. "మనలో ప్రతి వానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృపయియ్యబడెను" (ఎఫెసీ 4:7) "మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వెర్వేరు కృపావరములను కలిగి యున్నాము" (రోమా 12:6).

దేవుడు మనకు పూర్తిగా తెలుసు మరియు ఆయన వరములను ఉపయోగించుకునే మన వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి మనకు అనుగ్రహించును. చాలా మంది క్రైస్తవులు జీవితం, ప్రేమ మరియు రక్షణను బహుమతులుగా లెక్కిస్తారు, అయితే శోధనలను నిరోధించే సామర్థ్యం కలిగివుండుట వరము కాదా (1 కొరింథీ 10:13)? మనకు లభించే ప్రతి వరము దేవుని కృపలో ఒక భాగం, అది ఆయన సేవలో ఉపయోగించబడేలా మరియు మనలను పరలోక మార్గంలో ఉంచడానికి ఒక ఆశీర్వాదంగా మనకు అనుగ్రహించబడును. ఈ ఉపమానంలోని సామర్థ్యములు మనలో ఉన్న సహజ నైపుణ్యాలు మరియు శక్తి మాత్రమే కాకుండా, దేవుని నుండి మనం పొందే ఆత్మీయ వరములను కూడా సూచిస్తాయి, ఆయనను మహిమపరచడానికి సంఘములో వాటిని ఉపయోగించాలి (రోమా 12:4-8).

**దేవుడు తీర్పు తీర్చునను దృష్టితో ప్రతి పని చేయాలి**

లెక్కించే రోజు వస్తుంది. "ఇవన్నియు ఇట్లు లయమైపోవును గనుక, ... దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను" (2 పేతురు 3:11). ఈ మరియు ఇతర ఉపమానాలలో, యేసు తిరిగి రావడానికి సిద్ధంగా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పెను. అన్నింటికంటే మించి, మనం తీర్పు కోసం సిద్ధంగా ఉండాలి.

మన తీర్పు మన వ్యక్తిగత విజయాలు మరియు వైఫల్యాలపై ఆధారపడి ఉంటుంది, ఇతరులపై కాదు. "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివారు పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. (2 కొరింథీ 5:10). రెండు తలాంతులుగల వ్యక్తి ఐదు తలాంతులు సంపాదించనందున శిక్షించబడలేదు. బదులుగా, అతను తనకు ఇవ్వబడిన రెండు తలాంతులతో తెలివిగా వ్యవహరించినందున అతనికి ప్రతిఫలం లభించింది. మరో మాటలో చెప్పాలంటే, అతనికి ఏమి ఇవ్వబడింది మరియు దానితో అతను ఏమి చేసాడు అనే దాని ఆధారంగా అతను నిర్ణయించబడ్డాడు.

ఒక్క తలాంతుగల వ్యక్తి ఒక్క తలాంతు ఇయ్యబడినందుకు బాధపడలేదు. అతను నిజాయితీ లేనివాడు మరియు బాధ్యతారహితంగా ఉన్నందున అతను విఫలమయ్యాడు. అతని బాధ్యతారహిత స్వభావం అతన్ని నమ్మదగని సేవకునిగా చేసింది, అందుకే రెండు లేదా ఐదుకి బదులుగా ఒక తలాంతు ఇయ్యబడెను. అంతేకాకుండా, అతను తన యజమానికి తన పాత్ర యొక్క స్వంత తప్పులను ఆపాదించడం ద్వారా తనను తాను క్షమించుకునే ప్రయత్నంలో నిజాయితీ లేనివాడుగా నున్నాడు. అతనికి ఐదు ఇస్తే ఇరవై తలాంతులు సంపాదించవచ్చని అతను ఊహించినప్పటికీ, అతను తనకు అప్పగించిన డబ్బు నుండి ఒక్క తలాంతు కూడా సంపాదించలేదు. అతను తనకు లభించిన కొద్దిపాటి మొత్తాన్ని తీసుకొని కనీసం చిన్న లాభంతో దానిని తిరిగి ఇవ్వగలడు, కానీ అతను ఏమీ చేయకపోవడం మరియు తన పేదరికం కోసం ఇతరులను నిందించడం చాలా సులభం అని అతను కనుగొన్నాడు. దేవుడు మనల్ని తప్పు చేసినందుకు మాత్రమే కాకుండా, సరైనది చేయనందుకు కూడా తీర్పు తీరుస్తాడని మనం తెలుసుకోవాలి: "కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" (యాకోబు 4:17). అతను తన విధిలో విఫలమైనందున, ఒక తలాంతుగల దాసుడు పనికి రానివాడు మరియు రాజ్యం నుండి వెళ్ళగొట్టబడ్డాడు.

**మంచి గృహనిర్వాహకులకు వారి సేవకు ప్రతిఫలం లభిస్తుంది**

ఐదు తలాంతులు ఇచ్చిన సేవకుడికి ఎక్కువ సామర్థ్యం ఉంది. (అందువలన ఎక్కువ బాధ్యత) మరియు మరింత లాభం తిరిగి వచ్చింది. కానీ యజమాని రెండు తలాంతులు ఉన్న వ్యక్తితో సమానంగా సంతోషించాడు, ఎందుకంటే అతను తనకు లభించిన దానితో అతను చేయగలిగినంత ఉత్తమంగా చేశాడు. ప్రభువు ఎవరికి ఎక్కువ ఇస్తున్నాడో వారి నుండి ఎక్కువ కోరతాడు, కానీ అంత ఇవ్వబడని వారు కూడా అతని బహుమతులను తెలివిగా ఉపయోగిస్తే దేవునిని సంతోషపెట్టవచ్చు మరియు ఆయన ఆశీర్వాదాలను పొందగలరు.

**ముగింపు**

ఈ ఉపమానం మనందరితో మాట్లాడుచున్నది. దేవుడు మనకు అవకాశాలు మరియు తలాంతులను అప్పగించాడని మరియు వాటితో మనం ఏమి చేస్తున్నామో అడుగునని ఈ ఉపమానం బోధిస్తుంది. మనం బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే మనకు ప్రతిఫలం ఉంటుందనే స్పష్టమైన బోధకు మించిన ఆశీర్వాదములను యేసు చెప్పెను. మన బాధ్యతలు నైతిక విలువను కూడా వర్తిస్తాయి. దేవుడు మనకు కర్తవ్యాన్ని అప్పగించినప్పుడు, ఆ బాధ్యతను నెరవేర్చడానికి మనం నైతికంగా కట్టుబడి ఉండాలి. దేవుని బహుమతుల ఉపయోగించడం పట్ల మన బాధ్యతను ఒక సాధారణ లెక్కతో క్లుప్తీకరించవచ్చు : సామర్థ్యం + అవకాశం = బాధ్యత. వ్యక్తిగతంగా ప్రత్యేకమైన మార్గాల్లో ఆయనను సేవించేలా దేవుడు మనకు సహాయం చేస్తాడు. ఆయన సేవలో మన సామర్థ్యాలను లేదా ప్రతిభను మనం బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ఆయన ఆశిస్తున్నారు.

తలాంతుల ఉపమానంలోని అనేక ఆత్మీయ పాఠాలలో, మనము వీటిని సారాంశంలో గమనిస్తాము. (1) దేవుడు మనకు అప్పగించిన తలాంతులలో గొప్ప వైవిధ్యం ఉందని మనం నేర్చుకుంటాము. (2) దేవుని యెదుట అందరి యొక్క ఉమ్మడి బాధ్యతను మనం చూస్తాము, వారి సామర్థ్యము చాలా తక్కువగా ఉంటుంది. (3) ఒక నమ్మకము యొక్క స్వభావాన్ని గుర్తించే ఒక రోజు తప్పక వస్తుందని మనము ఖచ్చితంగా గమనించాము. (4) జీవితం యొక్క నిజమైన ప్రశంసలు దానిని ఒక సారథిగా పరిగణించడం ద్వారా పొందవచ్చని మనము కనుగొన్నాము. చివరగా, (5) తలాంతుల యొక్క స్పష్టమైన ప్రాముఖ్యత దానిని నిర్లక్ష్యాన్ని ఎప్పటికీ క్షమించదని మనము కనుగొన్నాము.

ఈ ఉపమానం మన దృష్టిని ప్రత్యేకించి ప్రజలను బాధ్యతల క్రింద ఉంచడం ద్వారా దేవుడు నైతిక స్వభావంలో దయగల ఉద్దేశ్యాన్ని రూపొందిస్తాడనే అంశముపైకి మళ్లిస్తుంది. తను లేని సమయంలో యజమాని తన ఆస్తిని మాత్రమే చూసుకోవాలని కోరుకున్నాడని యేసు మనకు బోధించాడు; అంతకు మించి, అతను తన సేవకులను పరీక్షించాలనుకున్నాడు మరియు అతను తిరిగివచ్చినప్పుడు గుర్తించి బహుమానం ఇవ్వగల విశ్వాసానికి వారిని ప్రేరేపించాలనుకున్నాడు. (Pulpit Commentary, p. 510).

*Adapted from Dave Schmidt and Brenden Ashby*

# ఆస్తులను పోగొట్టుకొన్న వారిని గూర్చిన ఉపమానము

**ఉపోద్ఘాతము**

లూకా 14వ అధ్యాయంలో, యేసు ఒక ఉపమానమును ఇలా ముగించెను. "వినుటకు చెవులు గల వినును గాక" 15వ అధ్యాయం "సుంకరులు మరియు పాపులు అందరూ యేసు చెప్పునది వినుటకు జన సమూహముగా కూడుచున్నారని గమనించుటచే మొదలవును. అయితే పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు సణుగుకొనిరి. ఈ వ్యక్తి పాపులను చేర్చుకొంటున్నాడు మరియు వారితో కలిసి భోజనం చేస్తున్నాడు అని జనసమూహము రెండు భాగాలుగా విడిపోయెను: యేసు చెప్పేది వినాలను కొనేవారు మరియు వినినవారు. సుంకరులు మరియు పాపుల ఆశక్తికి ప్రతి స్పందనగా, ముఖ్యంగా పరిసయ్యులు మరియు శాస్త్రుల గర్వాన్ని ఖడించుటకు యేసు ఈ ఉపమానాన్ని చెప్పెను.

సాధారణంగా మూడు వేర్వేరు ఉపమానాలుగా పరిగణించబడుతున్నప్పటికీ, యేసు మూడు రకములైన కథలు ఉన్న కఠినమైన అంశాన్ని తెలియజేసెను. అందులో ప్రతి దృష్టాంతము ఇతరులలోనికి ప్రవేశించును. మనము ఇలాగు చదువవచ్చును, "అందుకాయన వారితో ఈ ఉపమానము చెప్పెను'' (లూకా 15:3), అధ్యాయం మొత్తం ఒకే ఉపమానంతో రూపొందించబడిందని మనము అర్థం చేసుకొందుము, ఆస్తులను పోగొట్టుకొనినవారు, పోగొట్టుకున్న ఆస్తుల ఉపమానం (Lockyer, 281) అని పిలుస్తారు. ఆయన ప్రసంగంలో, పోగొట్టుకున్న వారిని గూర్చి చెప్పినప్పుడు,యేసు తప్పిపోయిన పాపుల పట్ల ఆయన ప్రేమ మరియు కనికరం గురించి మాట్లడుతున్నది. అట్లు చెప్పుటద్వారా, జనసమూహములో ప్రతి వ్యక్తిని ఈ ఉపమానములో చేర్చెను మరియు నశించిపోయి రక్షణ అవసరమై ఉన్న దూరప్రాంతమందు ఉన్న ప్రతి వ్యక్తిని గూర్చి చెప్పెను.

## I. పోగొట్టుకున్న సంపదలు

**తప్పిపోయిన గొర్రె (లూకా 15:3-7)**

లూయిస్ రష్మోర్ (Gospel Gazette, p. 2) ఇలా వ్రాసెను, "మనుష్యుల పట్ల దేవుని ప్రేమ తరచుగా గొర్రెలగా చిత్రీకరించబడి వ్యక్త పరచబడుచున్నది (మత్తయి 9:36; 10:6; యోహాను10; హెబ్రీ 13:20; 1 పేతురు 2:25) దేవుని ప్రజలు దారితప్పిన గొర్రెలతో పోల్చబడ్డారు (కీర్తన 119:176; యెషయా 53:6; జెకర్యా 13:7). దేవుడు తన ప్రజలను శతాబ్దాల క్రితమే శిక్షించాడు. ఒక గొర్రెల కాపరి ద్వారా నిష్ఫలమైన గొర్రెల కాపరులు శిక్షించబడతారు మరియు చెల్లాచెదురుగా ఉన్న గొర్రెలు తిరిగి పొందబడతాయి (యెహెజ్కేలు 34). ఇశ్రాయేలులో నాయకులు చేయవలసిన పనిని చేయుటకు యేసు వచ్చాడు-"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" (లూకా 19:10).

యేసు తనను తాను గొర్రెల కోసం తన ప్రాణాలను అర్పించే మంచి కాపరి (యోహాను 10:11, 14-15) అని పేర్కొనెను. పేతురు యేసును ప్రధాన కాపరిగా పేర్కొనెను (1 పేతురు 5:4). అలాకాకపోతే, గొర్రెల కాపరిని గూర్చిన సాదృశ్యము తరచుగా ఉదహరించబడెను.

దేవుడు మరియు యేసు యొక్క సంబంధాన్ని మొదట భౌతిక ఇశ్రాయెలుతో మరియు తరువాత ఆత్మీయ ఇశ్రాయెలుతో వివరించడానికి రెండు నిబంధనలలో చెప్పబడెను (కీర్తన 77:20; 80:1; యెషయా 40:11; యెహెజ్కేలు 34:14–16; 37:24). "యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు, పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు; శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు" (కీర్తనలు 23:1–2). సంఘ పెద్దల బాధ్యతను తెలియజేయడానికి గొర్రెల కాపరి మరియు గొర్రెల దృష్టాంతం ఉపయోగించబడింది (అపో॥ కా॥ 20:28–29; 1 పేతురు 5:2–3).

సంతోషకరంగా, మనము పాపములోపడి తిరుగుచున్నప్పటికి దేవుడు మనలను గుర్తించి వేదకును మరియు రక్షణను గూర్చి ఆలోచించునని తప్పిపోయిన గొర్రె నుండి మనము నేర్చుకుంటాము. తప్పిపోయిన వారిపట్ల దేవుని దృక్పథం గొర్రెల కాపరి యొక్క శ్రద్ధతో వెదుకుటలో కనిపిస్తుంది. పాపులను అంగీకరించడం ఒక విషయం; బయటకు వెళ్లి వారి కోసం వెతకడం మరొకటి.

**తప్పిపోయిన నాణెము (లూకా 15:8-10)**

మనం ఆస్తిని కోల్పోయినప్పుడు, మనం ఎలా ప్రతిస్పందిస్తాము? అనేది, మనము పోగొట్టుకున్న దానికి మనం ఎంత విలువ ఇస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అది మనకు తక్కువ విలువైనది అయితే, అది తప్పిపోయినట్లు మనం గమనించకపోవచ్చు. అది కోల్పోయిందని మనం గ్రహించినప్పటికీ, మనము వెదకుట చాలా తీవ్రంగా ఉండకపోవచ్చు. మరోవైపు, మనకు ఎంతో విలువైనది పోగొట్టుకుంటే, అది దొరికే వరకు చాలా శ్రద్ధతో వెతుకుతాము.

తన ఉపమానం యొక్క రెండవ భాగంలో, యేసు తనకు విలువైనదాన్ని కోల్పోయిన స్త్రీ గురించి చెప్పెను: ఒక వెండి నాణెం. ఆమె వద్ద ఇప్పటికీ తొమ్మిది నాణేలు ఉన్నప్పటికీ, ఆమె పదవ దానికి గొప్ప విలువను ఇస్తుంది. ఈ పరిస్థితిలో, ఆమె దృష్టి మరియు ప్రయత్నాలు కోల్పోయిన ఒక నాణెం వైపు మళ్ళించబడతాయి. ఆమె ఆందోళన యొక్క ఆవశ్యకత 8వ వచనంలో స్పష్టంగా చెప్పబడింది: "ఏ స్త్రీకైనను పది వెండి నాణెములుండగా వాటిలో ఒక నాణెము పోగొట్టుకుంటే ఆమె దీపం వెలిగించి, ఇల్లు ఊడ్చి, అది దొరకు వరకు జాగ్రత్తగా వెతకదా?"

తప్పిపోయిన గొర్రె వలె, ఈ కథలోని నాణెం నశించిన ఆత్మను సూచిస్తుంది. ఇతరుల ఆత్మలకు మనం ఎంత విలువ ఇస్తాం? మన ఆత్మలు మనకున్న అత్యంత విలువైన ఆస్తులు, మనలను ఆయన స్వరూపంలో చేసిన మన దేవుడు మనకు ఇచ్చాడు (ఆది. 1:27). మనము గీయవలసిన ముగింపు ఏమిటంటే, పోగొట్టుకున్న ఆత్మకు యేసు ఇచ్చినంత విలువను మనం కలిగి ఉంచాలి: "పాపులను రక్షించడానికి క్రీస్తు లోకమునకు వచ్చెను" (1 తిమోతి 1:15).

ఉపమానం యొక్క మునుపటి భాగంలోని గొర్రెలు అరణ్యంలో తప్పిపోయినట్లు గమనించండి, అయితే స్త్రీ నాణెం ఇంట్లో తప్పిపోయింది. బహుశా దాని నష్టానికి ఆమె బాధ్యత వహించి ఉండవచ్చు లేదా మరొకరు ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ, నాణెం తప్పిపోతుంది అని విలువైనది మరియు అది దొరికే వరకు వెతకాలి.

తప్పిపోయిన మా ఇళ్లలో ఇంకా ఇతర కుటుంబ సభ్యులు నివసిస్తున్నారా? మన సంఘంలోని ఎవరైనా సంఘానికి గైర్హాజరు అవుతున్నారా? మన పొరుగువారి సంగతేంటి? అవన్నీ యేసుకు విలువైనవి. అవి దేవదూతలకు విలువైనవి, అవి మనకు విలువైనవిగా ఉండాలి. మనం వాటిని వెతుకుతున్నామా?

Adapted from Daniel Curtis

**తప్పిపోయిన కుమారుడు (లూకా 15:11-32)**

**అతని తిరుగుబాటు (15:11-12)**

ఈ "గొప్పఉపమానము"లో ఇద్దరు కుమారులు ఉన్న తండ్రి గురించి యేసు ఒక కథ చెప్పెను. చిన్న కొడుకు తన తండ్రి నుండి తన వారసత్వ ఆస్థిని కోరుకున్నాడు. పురాతన కాలంలో, తండ్రి మరణించిన తర్వాత తన పిల్లలకు ఇవ్వడానికి తన ఆస్తిలోని వివిధ భాగాలను కేటాయించేవారు. కానీ చిన్న కొడుకు ఇప్పుడే తనభాగాన్ని కోరుకున్నాడు, ఇది దురాశ మరియు తన తండ్రిని అవమానించే చర్య. అతను తండ్రితో, "నేను నిన్ను ప్రేమించను. నాకు నీ ఆస్తి మాత్రమే కావాలి!" ఈ కొడుకు తన తండ్రి ప్రేమను పూర్తిగా తిరస్కరించెను. తండ్రి తనను అవమానపరచిన చిన్న కొడుకు అడిగినంత ఇచ్చెను, అతడు ఇంటి నుండి వెళ్ళిపోయెను.

**దూరదేశంలో అతని జీవితము (15:13-16)**

అతడు తన తండ్రి అధికారం క్రింద నుండి తనను తాను పూర్తిగా తొలగించుకోవడానికి, చిన్న కొడుకు తన ఆస్థిని తీసుకొని దూరదేశానికి వెళ్ళెను. అక్కడ, అతను తన సంపదను ఇష్టమొచ్చినట్లు జీవించి వృధా చేసెను. అప్పుడు ఆస్థి గల రోజులు పోయి దుర్దినములు వచ్చెను. తీవ్రమైన కరువు ఏర్పడుతుంది. మరియు అతను ప్రాణాలతో ఉండడానికి పందులను మేపవలసి వచ్చేంత నిరాశకు గురవును. అతడు దుష్టుడు మరియు అపవిత్రుడయ్యెను. ఈ కొడుకు క్షణిక సంపద నుండి పూర్తి పేదరికానికి చేరుకున్నాడు. అతను తన అదృష్టాన్ని వృధా చేసాడు మరియు అతను బ్రతుకుటకు ఆస్థిలేదు, స్నేహితులు కూడా లేరు.

**అతని పశ్చాత్తాపం (15:17-20)**

యేసు చెప్పెను యువకుడి పరిస్థితులు అతని బుద్ధి కలుగజేసెను (15:17). తండ్రిపై తిరుగుబాటు అతని జీవితాన్ని నాశనం చేసింది. తన తండ్రి ఇంట్లోని కూలి పనివాళ్ళు తనకంటే మెరుగ్గా ఉన్నారని గ్రహించాడు. అతను ఇంటికి వెళ్లాలనుకుంటున్నాడు, కానీ అతను ఇకపై కొడుకు హోదాను పొందలేడని తెలుసుకున్నాడు (15:19). అతను ఎటువంటి సాకులు చెప్పడు. అతను తన తండ్రి వద్దకు తిరిగి వచ్చి, "తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను. నన్ను నీ కూలివారిలో ఒకనిగా పెట్టుకొనుము" (15:18-19). అని చెప్పడానికి నిశ్చయించుకొనెను. తను స్వీకరించబడుటకు సంబంధించి అనేక సందేహాలు మరియు భయాలతో, అతను తన తండ్రి వద్దకు తిరిగి ప్రయాణం ప్రారంభించెను.

**అతని తండ్రి ప్రతిస్పందన (15:20-24)**

ఇప్పుడు యేసు మన దృష్టిని తండ్రి వైపుకు త్రిప్పుచున్నాడు. స్పష్టంగా, తండ్రి తన కొడుకు తిరిగి వస్తాడని ఎదురు చూస్తున్నాడు. తప్పిపోయిన కొడుకు చాలా దూరంలో ఉండగానే తండ్రి చూస్తాడని మనకు చెప్పబడింది. అన్ని దుఃఖాలు మరియు నిరాశలు అదృశ్యమైపోయాయి. తన కొడుకు ఇంటిని విడిచిపెట్టాడని, తన వారసత్వాన్ని వృధా చేసాడని అతనికి కోపం లేదు.

అతన్ని ఇబ్బంది పెట్టలేదు. అతను జాలిని మాత్రమే పొందుకున్నాడు. అతను తన కొడుకు వద్దకు పరిగెత్తుకొనివచ్చి, అతని చుట్టూ చేతులు వేసి ముద్దు పెట్టుకున్నాడు.

చిన్న కొడుకు తాను సిద్ధం చేసి కొనిన మాటలు చెప్పుటకు ప్రయత్నించెను. అతను తన తండ్రికి పరలోకానికి వ్యతిరేకంగా పాపం చేసానని మరియు కొడుకు అని పిలవడానికి అర్హుడు కాదని చెప్పెను. కొడుకు తన తప్పుఒప్పుకొనెను. కానీ తండ్రి స్పందన గమనించండి. తండ్రి తన తప్పిపోయిన కొడుకును కూలి పనివాడిలా చూడలేదు. అతను అతని తన కొడుకుగా స్వీకరించెను. అయితే తండ్రి తన దాసులను చూచి ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొడిగించుడి; క్రొవ్విన పశువును తెచ్చి వధించుడి, మనము తిని సంతోషపడుదము; ఈ నా కుమారుడు చనిపోయి మరల బ్రదికెను, తప్పిపోయి దొరకెనని చెప్పెను; అంతట వారు సంతోషపడసాగిరి" (లూకా 15:22-24).

Adapted from Brent Kercheville

**II. ఉపమానం యొక్క అన్వయింపు**

**విలువైనది పోయింది**

ఉపమానం యొక్క ఈ మూడు భాగాలలో సారూప్యతలు సూచించబడ్డాయి మరియు అవి ఉద్దేశపూర్వకంగా ఉన్నాయి. గొర్రెల కాపరి, స్త్రీ మరియు తండ్రి వరుసగా విలువైన స్వాస్థ్యమును కోల్పోయిరి.

- గొర్రెల కాపరికి, తప్పిపోయిన గొర్రె భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని అలాగే జంతువు కోసం గతంలో గడిపిన సమయం మరియు శ్రమ నష్టాన్ని సూచిస్తుంది.
- స్త్రీకి, కోల్పోయిన నాణెం ఆదాయ నష్టాన్ని మరియు భవిష్యత్తు భద్రతను సూచిస్తుంది.
- తండ్రికి, కొడుకును కోల్పోవడం అనేది గాఢంగా ప్రేమించే మరియు ప్రేమించే వ్యక్తిని కోల్పోవడాన్ని సూచిస్తుంది. అదేవిధముగా వృద్ధాప్యంలో అతని వారసత్వం మరియు భద్రతలో కొంత భాగాన్ని కూడా కోల్పోతున్నాడు. యూదుల సమాజంలో, ఒక వ్యక్తి యొక్క సంపద మరియు విలువ తరచుగా అతనికి ఉన్న కొడుకుల సంఖ్యను బట్టి కొలుస్తారు.

**విలువైనది దొరికినది**

ఈ ప్రతి ఉపమానములో, నష్టపోయిన వ్యక్తి కోల్పోయిన దాని కోసం శ్రద్ధగా వెదకెను.

- గొర్రెల కాపరి ఇంట్లో భద్రంగా ఉన్న తొంభై తొమ్మిది గొర్రెలను విడిచిపెట్టి, తప్పిపోయిన తన గొర్రెను కనుగొనడానికి అడవిలోనికి వెళతాడు. ప్రయత్నం మరియు ప్రమాదం చాలా గొప్పవి, కానీ సురక్షితంగా దొరికిన అతని గొర్రె అతని కష్టానికి తగిన ప్రతిఫలం.
- పోగొట్టుకున్న నాణెం కోసం తన ఇంట్లో వెతుకుతున్నప్పుడు ఆ మహిళ ఎలాంటి చోటును వదిలిపెట్టలేదు. తప్పిపోయిన వెండి ముక్క దొరికినప్పుడు ఆమె ఆనందం గొప్పది.

తండ్రి తన కొడుకు యొక్క నిజమైన ప్రేమను కోరుకుంటాడు మరియు అతన్ని దూర దేశానికి వెళ్ళడానికి అనుమతించడం ద్వారా అతన్ని శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉంది. కొడుకు తిరిగి వచ్చినప్పుడు, తండ్రి ఆశించినట్లుగా, అతను తనతో సంతోషించమని తన కుటుంబాన్ని మరియు సేవకులను ఆహ్వానించెను.

**కోల్పోయిన వాటిని వెదకుట**

పోగొట్టుకున్న దాని గురించి ఆందోళన మరియు దాని తిరిగి పొందుకోవడంలోని ఆనందం ఉపమానంలోని ప్రతి భాగం యొక్క ప్రముఖ లక్షణం. గొర్రె, నాణెం మరియు కొడుకు అన్నీ పోగొట్టుకున్నవి మరియు అన్నింటినీ కాపాడం విలువైనవి. గొర్రెను పోగొట్టుకోవడం చాలా తీవ్రమైనది, డబ్బును పోగొట్టుకోవడం దారుణం, కొడుకును పోగొట్టుకోవడం అన్నింటికంటే దారుణం. Hillyer Straton (1959) ఈ అధ్యాయంలోని మూడు కథలకు మనం పేరు పెట్టవచ్చని చెప్పారు "నాలుగు క్రియల ఉపమానములు – "కోల్పోవుట, వెదకుట, దొరకుట, ఆనందించుట" ఈ పదాలు నిరాశ నుండి సంతోషకరమైన కృతజ్ఞత వరకు మానవ భావోద్వేగాల పరిధిని సూచిస్తాయి. కోల్పోయిన వారి కోసం బాధలు అనుభవించి, పాపం యొక్క పట్టు నుండి వారిని విమోచించడానికి ఉన్నతమైన మహిమలో క్రీస్తు సువార్త సందేశం యొక్క విజ్ఞప్తిలో కూడా అవి ప్రతిబింబిస్తాయి, పరలోకంలోని దేవదూతలను సంతోషించేలా ప్రేరేపిస్తాయి.

**సువార్తలో సువార్త**

కోల్పోయిన ఆస్తుల యొక్క ఈ ముగ్గురు యొక్క అనేక పద్ధతులలో, కోల్పోయిన పాపుల యొక్క మూడు రకాలకు ప్రాతినిధ్యం వహించడం కంటే కొన్ని చాలా సముచితమైనవి మరియు అర్థవంతమైనవి. వాస్తవానికి దేవుని నుండి శాశ్వతంగా విడిపోయే ప్రమాదంలో ఉన్న మరియు కోల్పోయిన ప్రతి వ్యక్తి యేసు వివరించిన వాటిలో ఒకదానిలో తప్పక కనిపిస్తాడు.

గొర్రె తప్పిపోయింది మరియు అది తప్పిపోయిందని తెలుసు. ఉత్సుకత కారణంగా అది దారి తప్పుతుంది మరియు చివరికి ఇతర గొర్రెలు మరియు కాపరి నుండి అది వేరు చేయ బడును. అటువంటి గొర్రెలు దేవుని నుండి దూరంగా తిరిగే మూర్ఖమైన, ఆలోచించలేని రకమైన శిష్యుడిని సూచిస్తాయి – మొదట మంద వెలుపల ఒక అడుగు లేదా రెండు అడుగులు, ఆపై క్షణిక స్వేచ్ఛ శాశ్వతంగా విడిపోయే వరకు సుదీర్ఘ విహార యాత్రలు. అప్పుడు భయం మరియు నిస్సహాయత యొక్క నిర్లక్ష్య భావన వస్తుంది. సంతోషంగా, గొర్రె ప్రేమగల గొర్రెల కాపరి ద్వారా కనుగొనబడెను మరియు తెలుసుకొనబడెను మరియు తిరిగి దొడ్డిదారికి తీసుకురాబడెను.

నాణెం పోతుంది, కానీ ప్రాణం లేకుండా ఉండటం వల్ల, పోయిన స్పృహ లేదా అనుభూతి ఉండదు. దాని కోల్పోయిన పరిస్థితి అసౌకర్యం లేదా ఆందోళనను ప్రేరేపిస్తుంది. నాణెం పోతుంది, నాసిరకం తయారి లేదా ముద్రణ లోపం వల్ల కాదు. ఇది చెడుగా నిర్వహించ బడినందున లేదా తెలియకుండానే పడిపోయినందున అది పోతుంది. ఇక్కడ కోల్పోయిన పాపులను ఇది సూచిస్తున్నాము. వారు తమ గురించి ఎక్కువగా తెలియని వారు మరియు వారు సహవాసం చేసే వారి చేతుల్లో ఏమి తెలియనివారిగా ఉంటారు. ఇటువంటి వాటిని బలమైన వ్యక్తిత్వాలు సులభంగా నిర్వహించబడతాయి. నాణెం ఎక్కడ పడవేయబడిందో మరియు దాని సరైన స్థానానికి తిరిగి వచ్చే వరకు అది స్థిరంగా ఉంటుంది.

కొడుకు, ఉద్దేశపూర్వకంగా మరియు మన:పూర్వకంగా వెళ్ళిపోయాడు మరియు మానవుడిని కోల్పోవడం అన్నింటికంటే గొప్ప విషాదం. తప్పిపోయిన వ్యక్తి క్షమించరాని అవిధేయతకు దోషి. తన తండ్రి మరియు ఇంటి నుండి అతని నిష్క్రమణ – నిర్ణయంతో మరియు ధైర్యంగా ఉంటుంది. కానీ తండ్రి మరియు తప్పిపోయిన వ్యక్తి ఒకరి వైపు ఒకరు ప్రయాణిస్తారు మరియు ఒకరినొకరు మళ్లీ కనుగొంటారు. కోల్పోయిన కొడుకు యొక్క ఈ ఉపమానం ప్రతి సున్నితమైన హృదయాన్ని తాకుతుంది మరియు మూడు సాధారణ పాఠములుగా అర్థం చేసుకోవచ్చు: ఇంటికి దూరంగా పోయెను, ఇల్లు గుర్తుకు వచ్చెను, ఇంటికి తిరిగి వెళ్ళెను. గణాంకాల ప్రకారం, ఈ మూడు ఆస్తులను కోల్పోవడం విపత్తు కాదు.

- తప్పిపోయిన గొర్రె వందలో 1% నష్టాన్ని సూచిస్తుంది.
- కోల్పోయిన నాణెం అంటే పదిలో ఒకటి 10% నష్టం
- కోల్పోయిన కొడుకు 50% నష్టపోయాడు–ఇద్దరిలో ఒకరు.

కానీ గొర్రెల కాపరి తన తప్పిపోయిన గొర్రెలను వెతుకుతాడు, అది తనకు ఉన్న ఏకైక గొర్రె అని. ఆ స్త్రీ తన నాణెం పోగొట్టుకున్నట్లు తన వద్ద వేరే వెండి నాణెములు లేనట్లుగా భావిస్తుంది. చిన్న కొడుకును పోగొట్టుకున్న తండ్రి గుండె పగిలింది. ఇల్లు వదిలి వెళ్లాలనే కోరిక తనకు ఇంకా మరొక కొడుకు ఉన్నాడని చెప్పడానికి సరిపోదు. అతడు ఇష్ట ప్రకారం మరియు దుర్మార్గం ఉన్నప్పటికీ, అతని తండ్రి హృదయం తప్పిపోయిన వ్యక్తి కోసం వెళు తుంది.

Adapted from Herbert Lockyer (281-282)

**III. పెద్ద కుమారుడు**

యేసు తన ఉపమానాన్ని ప్రధానంగా తన శ్రోతలలో ఉన్న శాస్త్రులు మరియు పరిసయ్యులను ఉద్దేశించి చెప్పెనని మనం గుర్తుంచుకోవాలి. పోగొట్టుకున్న వారికి దేవుడు రెండవ అవకాశాలు ఇస్తాడు అని వివరించడానికి ఆయన కోల్పోయిన మూడు ఆస్తులను వివరించెను. అజాగ్రత్తగా దేవుని నుండి దూరంగా తిరుగుతున్న వ్యక్తుల గురించి మరియు ఇతరులు నిర్లక్ష్యం చేయబడిన లేదా దారితప్పిన వారిచే ప్రభావితమైన వారి గురించి యేసు విచారించును. వారి పరిస్థితులు శ్రద్ధగా వెదకుట ద్వారా మరియు పునరుద్ధరణ ద్వారా పరిష్కరించబడతాయి మరియు పరిష్కరించబడతాయి. తప్పిపోయిన కొడుకు విషయంలో, ఉద్దేశపూర్వకంగా తండ్రికి వెన్నుపోటు పొడిచాడు, కొడుకు పశ్చాత్తాపం మరియు ఇంటికి తిరిగి రావాలనే తీర్మానం ద్వారా పునరుద్ధరణ సాధించబడుతుంది.

తద్వారా ఉపమానం యొక్క ప్రాముఖ్యత తప్పిపోయిన కొడుకుపై ఉంచబడింది. అతను చెడ్డవాడు, తిరుగుబాటుదారుడు, అతని కుటుంబాన్ని అవమానించే నేరస్థుడు. అతను తన కీర్తిని, ఆరోగ్యాన్ని మరియు భవిష్యత్తును నాశనం చేసిన తర్వాత, అతను బుద్ధి తెచ్చుకొంటాడు, తన వైఫల్యాలను ఎదుర్కొన్నాడు మరియు తలదించుకొని మరియు పశ్చాత్తాప హృదయంతో ఇంటికి తిరిగి వస్తాడు. మనం చదవడానికి ఇష్టపడే సంతోషకరమైన ముగింపు ఇది. కానీ ఉపమానం 24వ వచనంతో ముగియదు. యేసు తన కథను విందును దాటి కొనసాగిస్తున్నాడు. ఉపమానంలో మరొక పాత్ర ఉంది, మరియు అతని అరుదుగా చెప్పే కథ చాలా సాధారణ పాఠకులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. పెద్ద కొడుకు కథ.

పెద్ద కుమారునికి  ఖచ్చితంగా ప్రశంసించదగిన సద్గుణాలు ఉన్నాయి:

1. తమ్ముడు తన తండ్రి నుండి వెళ్ళిపోయినప్పుడు అతడు తండ్రితో నమ్మదగిన వానిగా వున్నాడు.
2. అతడు శ్రమజీవుడు; నిజానికి, అతను సోదరుడు లేనప్పుడు అతను పొలంలో పని చేస్తున్నాడు.
3. అతను నమ్మకమైనవాడు, తన సహోదరుడు లేనప్పుడు నమ్మకంగా సేవ చేస్తున్నాడు.
4. అతను తన తండ్రి ఆజ్ఞలను ఉల్లంఘించనంత వరకు నీతిమంతుడు.

మనం లోతుగా ఆలోచించినప్పుడు, పెద్దకొడుకు పాత్రలో కంటికి కనిపించని దానికంటే ఎక్కువ ఉందని మనము కనుగొంటాము. లూకా 18లో యేసు వర్ణించిన పరిసయ్యుల వలె, పెద్ద కొడుకు తన సొంత నీతిని నమ్ముతాడు, ఇది స్వనీతి యొక్క నిర్వచనం. వాస్తవానికి, అతను పరిశీలించడానికి బోధనాత్మకమైన అనేక లోపాలను కలిగి ఉన్నాడు. అందువలన, అతను యేసు యొక్క సుదీర్ఘమైన ఉపమానం యొక్క చివరి భాగానికి ఒక పాత్రగా మారాడు.

**అతను నీతి నియమావళితో తికమక పెట్టబడతారు**

పెద్ద కుమారుని పాత్ర మొదట్లో మనల్ని ఆకట్టుకుంటుంది, ఎందుకంటే అతను "విధేయత" కొడుకు కాబట్టి, తన సోదరుడు కుటుంబ ఆస్తిలో ఎక్కువ భాగాన్ని స్వాహా చేస్తున్నప్పుడు ఇంట్లోనే ఉండి తన విధిని నిర్వహిస్తున్నాడు. యేసు చెప్పిన కథ వింటూ పెద్ద కుమారునివలె ఆలోచించే చాలా మంది పరిసయ్యులు. యేసు తన ఉపమానాన్ని వారిపై గురిపెట్టాడు. పరిసయ్యులు తప్పిపోయిన కుమారునికి వ్యతిరేకం. ఉపమానంలో వారు పెద్ద కుమారునికి ప్రతిరూపంగా  నున్నారు.

**అతను నీతిని నైతిక, మంచి తనంతో సమానం చేసెను**

ఉపమానంలోని పెద్దకొడుకు తన నైతికతను ఎవ్వరు ప్రశ్నించరానిదిగా వున్నదని భావించెను. అయినప్పటికీ అతను తన తమ్ముడి పట్ల కనికరించు లేదు. అతను అద్దంలో చూడనందున అతను తన స్వార్థం, అహంకారం మరియు కృతజ్ఞత చూపకపోవుటను చూడలేదు.

**అతని మంచి పనులకు ప్రశంసలు కావాలి.**

పెద్దకుమారుడు కుటుంబానికి నమ్మకంగా చేసిన సేవకు ప్రశంసలు అందుకోవాలను కొన్నాడు. తన తమ్ముడు తనను తాను కోరుకునే దానిని పొందడం చూసినప్పుడు అతను ఎంత చిన్నగా మరియు కోపంగా ఉంటాడో మనం ఊహించవచ్చు. ఇది గొప్ప అసూయ. పెద్ద కుమారుని ఉదాహరణ ద్వారా, యేసు వారి స్వంత ప్రత్యేక సహవాసం ఉన్న పరిసయ్యులవైపు మన దృష్టిని మళ్ళించెను. మన గురించి మనం తక్కువ శ్రద్ధ వహించాలని మరియు ఇతరులను ఖండించడం మానేయాలని అతను సూచించుచున్నాడు.

**అతడు కలిగి యున్న ఆశీర్వాదములకు**

స్వనీతిలో తన పెద్దకుమారుడు కుటుంబంలో తన స్థానాన్ని ఆనందం లేని దాస్యత్వం కంటే మరేమీ కాదు: "ఇదిగోయిన్ని యెండ్ల నుండి నిన్ను సేవించుచున్నానే, నీ ఆజ్ఞను నేనెన్నడును మీరలేదు?" (లూకా 15:29) ఈ కొడుకు తన తండ్రితో కలిసి పనిచేయడంలో ఎలాంటి ఆనందాన్ని పొందలేదు. అతని పని ఒక భారంగా, కృతజ్ఞత లేని కర్తవ్యంగా భావించెను.

**అతను దయ చూపడానికి ఇష్టపడడం లేదు**

తన స్వనీతితో పెద్ద కుమారుడు తప్పిపోయిన తన సోదరుడిపై ప్రేమ లేదా దయ లేదు. అతను వారి తండ్రితో మాట్లాడేటప్పుడు అతన్ని "నా తమ్ముడు" అని పిలవలేదని గమనించండి. అతను అతనిని "ఈ నీ కొడుకు" అని పిలచెను (వ. 30). ఉపమానం అతని సోదరుడి కార్యకలాపాలకు సంబంధించిన కొన్ని వివరాలు అతనికి తెలుసునని సూచిస్తుంది. అయినప్పటికీ, అతన్ని రక్షించి ఇంటికి తీసుకురావడానికి దయ చూపే కార్యక్రమం లేదు. ఒకరికి ఒకడు తన పట్ల దయ చూపవలసిన అవసరం లేకపోతే, ఇతరుల పట్ల తన దయచూప దగినవాడు కాదు. అతని తమ్ముడు తిరిగి రావడం అన్నయ్య మనస్సులో సంతోషం లేదా కృతజ్ఞతా భావాన్ని కలిగించదు- కేవలం నిరాశ, తప్పుపట్టుట మరియు కోపం

ఉపమానంలో యేసు పరిసయ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్నాడని గుర్తుంచుకోండి. ఆయన మరొక సందర్భంలో వారితో ఇలా అన్నాడు : "అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు పుదీనాలోను సోపులోను జీలకఱ్ఱలోను పదియవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును కనికరమును విశ్వాసమును విడిచిపెట్టితిరి; వాటిని మానక వీటిని చేయవలసి యుండెను" (మత్తయి 23:23).

ఈ ఉపమానం విన్న తర్వాత చాలా మంది పరిసయ్యులు తమ స్వనీతిని గురించి పశ్చాత్తాపం చెందడం అసంభవం, అయినప్పటికీ, యేసు కూడా మనతో మాట్లాడుతున్నాడని మరియు మనం ఆయన నుండి దూరంగా తిరుగుతున్నప్పుడు మనల్ని వెతుకుతూనే ఉంటాడని మనం హృదయపూర్వకంగా గ్రహించవచ్చు.

**ముగింపు**

చాలా మంది క్రైస్తవులు, వారు నిజాయితీగా సందర్భానుసారంగా నైతిక ఔన్నత్యాన్ని ప్రదర్శించే తమ వైఖరిని అంగీకరిస్తారు. చాలా తరచుగా, మనము ఆత్మీయంగా కొందరిని తక్కువగాను, వెలివేసిన వారిగాను చూస్తాము. అలాంటి క్షణాల్లో మనం స్వార్థపరులమైన పెద్ద కుమారులము అవుతాము.

యేసు చెప్పిన ఈ ఉపమానం నిజంగా గమనిస్తే ముగ్గురు కుమారుల ఉపమానము. "గొప్పఉపమానం"లో మన స్వంత స్థానాన్ని చూసుకోవడానికి ఇది మనకు సహాయ పడుతుంది. తప్పిపోయిన కొడుకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంట్లో తప్పిపోయిన కొడుకు ఉన్నాడు. చివరగా, అసలు విషయం చెప్పిన కొడుకు ఉన్నాడు-కొడుకు కోల్పోయిన సోదరులను వెతకడానికి మరియు రక్షించడానికి ఇంటి నుండి బయలుదేరిన కొడుకు.

యేసు తన తండ్రి కోసం కోల్పోయిన వాటిని వెతకడానికి తన తండ్రి ఇంటిని విడిచిపెట్టాడు. అతను ఉపమానంలో పెద్ద కుమారునికి వ్యతిరేకం. దారితప్పిన కొడుకుని చూసి తండ్రి రోదించడం పెద్ద కుమారుడు చూశాడు. కానీ అతను తన తండ్రి కోసం అతని వెంట వెళ్ళలేదు. తన సోదరుడి నిధులు మురిగిపోయినప్పుడు అతను అక్కడ లేడు. “రా తమ్ముడు ఇంటికి వెళ్దాం” అని పందుల తొట్టి వద్ద అతను లేడు. అతను తన సోదరుడిని కోల్పోవడానికి సిద్ధంగా ఉన్నాడు. పాపం నుండి మనల్ని రక్షించడానికి యేసు “దూరదేశానికి వెళ్ళడానికి” పరలోకాన్ని విడిచిపెట్టాడు. యేసు చెప్పిన ఈ అమూల్యమైన మాటలను మనం మరచిపోకూడదు: “నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను” (లూకా 19:10).

*Adapted from John Sartelle*

# BIBLIOGRAPHY


**Publications:**

Bennett, Roy T. The Light in the Heart, Kindle Edition, 2016.

Black's Law Dictionary, 6th ed., s.v. "law."

Cooper, Nat. The Life of Christ (Lubbock: Sunset School of Preaching Extension Study Guide, 1983)18.

Earnhart, Paul, **Glimpses of Eternity**. Kindle Edition.

Ferguson, Everett. The Church of Christ (Grand Rapids: William B. Eerdmans Publishing, 1996)23.

Keller, Timothy. The Prodigal God. Penguin Group (USA) Inc., 375 Hudson Street New York New York 2008.

Lockyer, Herbert. All the Parables of the Bible. Zondervan Publishing House. Grand Rapids, Michigan. 1962.

Marshal, I.H. The Zondervan Pictorial Encyclopedia of the Bible Volume Three (Grand Rapids: Zondervan publishing House, 1977) 801.

Jim McGuiggan, The Reign of God (Lubbock: Montex Publishing Company, 1979) 67, 79.

Pulpit Commentary, Matthew, P. 495.Eerdmans. Grand Rapids, 1961.

Straton, Hillyer H. *A Guide to the Parables of Jesus*. Wm. B. Eerdmans, Grand Rapids, 1959.

Trench, R.C. *Notes on the Parables of Our Lord.* Baker Book House, Grand Rapids, Michigan, 1948.

**Internet Sources:**

Ahl, Dave.https://www.swapmeetdave.com/Bible/Parables/index.htm

Ashby, Brenden. https://churchofchristtucson.org/sermons /2021/04/11/good-and-faithful-servant

Badia, Tom. https://www.sermoncentral.com/sermons/introduction-to-the-parables-of-jesus-dr-tom-badia-sermon-on-parables-279072?page=7&wc=800Cope, James R. https://www.lavistachurchofchrist.org/cms/the-church-is-the-kingdom/

Curtis, Daniel. https://www.27schurchofchrist.com/resources/articles/2014/08/20/seeking-the-lost

Eskew, Victor M. https://oceansidechurchofchrist.net/Sermons/Series / 2013-02-03PM_The_Parables of Jesus The_Sower.html

Eskew, Victor M. https://oceansidechurchofchrist.net/Sermons/Series/ 2013-04-07PM_The_Pharisee_and_Publican.html

Eskew, Victor M. https://www.oceansidechurchofchrist.net/ Sermons/ SermonsHTML/2013/2013-01-20PM_The_Parables_ of_Jesus__ Introduction.html

Graham, Ron. https://www.simplybible.com/f666-parables-in-sermon-on-mount.htm

Hamilton, Darrel. https://www.lavistachurchofchrist.org/cms/what-is-hades/

Jackson, Wayne. https://christiancourier.com/articles/was-peter-the-rock

Jackson, Wayne. https://christiancourier.com/articles/matthew-13-8-seed-sown-in-good-ground

Kercheville, Brent. https://westpalmbeachchurchofchrist.com/new-testament/luke/lost.html

Kercheville, Brent. https://westpalmbeachchurchofchrist.com/new-testament/mark/parable-about-soil.html

Mazzalongo, Mike. https://bibletalk.tv/no-fool-like-a-rich-fool

Mazzalongo, Mike. https://bibletalk.tv/the-kingdom-parables-part-2

Olson, Doug. https://myredeemer.org/parables/wheat_tares.shtml

Perkins, Alan. www.sermoncentral.com/sermons/the-good-samaritan-alan-perkins-sermon-on-parable-good-samaritan-46022.

Rushmore, Louis.https://www.gospelgazette.com/gazette/ 2001/jul/ page2.htm. Gospel Gazette Volume 3, No. 7, Page 2 July 2001.Sharp, Keith. http://www.christistheway.com/after-death-the-rich-man-and-lazarus/

Rye, Kyle. https://www.bufordcoc.com/the-wise-foundation/

Schmidt, Dave. https://southsidechurchofchrist.com/sermons/the-parable-of-the-talents.html

https://www.waterburychurch.org/topical-papers3/the-kingdom-of-god/

Zehnder, Zach. https://redletterchallenge.com/the-305-questions-jesus-asked-with-one-shocking-discovery/?srsltid=AfmBOor5aLvq FH4LLJntJTyjcXlomRgaXRd_r96gfkcAjptlEdAx8tWg

# NOTES

## NOTES